ఆంధ్ర సచిత్ర వార

పత్రిక

29-4-66
35 పైసలు

ఉత్తరాలు

కథలు

"పిచ్చికగూడు" కథ చాల రసవత్తరంగా వుంది. అవర, రాజగోపాల్ పాత్రలు నేటియువతీ యువకులకు ప్రతిబింబాలుగ వున్నాయి. నేటి ప్రేమ, వివాహవిషయాలలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న అతిక్లిష్టమైన మానసిక సంఘర్షణను అతిసహజంగాను, హృదయానికి హత్తుకునేలా అభివర్ణించారు. ఇలాంటి కథలమూలంగా నైనా విద్యా, విజ్ఞానాలు కలిగిన యువకులు స్త్రీ విషయంలో చూపుతున్న సంకుచితత్వాన్ని విడనాడి ఆత్మవిమర్శ చేసుకున్నట్లయితే రచయిత కృషి ఫలించినట్లే.

ఎస్. జి. కృష్ణారావ్, (వాల్తేరు.)

* * *

జ్వాలగారు వ్రాసిన "పిచ్చికగూడు" కథ అతి సహజంగా ఉంది. అపర్ణపాత్రను చక్కగా చిత్రీకరించారు. కథను చదువుతూ వుంటే—ముఖ్యంగా అపర్ణ, రాజగోపాల్ తో తన అభిరుచులను చెప్పుతూ ఉన్నప్పుడు ఏందుకో ఒకవిధంగా 'ఫీల్' అవాల్సొచ్చింది. రాజగోపాల్ లాంటివారు ఇప్పుడు కూటికి కొందరైనా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. కథలో, అపర్ణపాత్ర, ఆమె సంభాషణ, కథను ముగించిన తీరు—ఇవిరాకా చక్కగా ఉన్నాయి.

జి. రామశేషన్, తిరుపతి.

* * *

ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించిన 'మిథ్య' చాలా బాగుంది. జోగయ్య పైపై పరీక్ష కట్టి సినిమాలు పైపైన్నుగా చేరాడు. రామారావు టీచరుగా కుదురుకున్నాడు అనివుంది. తర్వాత కథలో జోగయ్యను గూడా టీచరుగానే చెప్పారు. ఈ సందేహము నకు సమాధానమేమిటి?

ఎస్. నాగయ్య, (హుజూర్ నగర్.)

* * *

శ్రీ కవల జగన్నాధరావు వ్రాసిన 'మిథ్య' చాలా బాగుంది. కాని, రచయిత ఒకవిషయం గమనించలేదు. ఎవరికైనా తాను చనిపోయినట్లుగా 'కల' రాదు. తాను చనిపోతున్నంత వరకే కలవస్తుంది..తరువాత కలగా తెలివొస్తుంది. కాని,'మిథ్య'లో రామారావు చనిపోయినట్టు, రామారావు శరీరము 'అగ్ని'లో కాలుతున్నట్టు, రామారావుకు కలవచ్చింది, అని వ్రాశారు. ఇది అసంభవ్యము. మనస్తత్వ శాస్త్ర ప్రకారము ఎవరికీ అటువంటి, అనగా చావనచనిపోయినట్టు కలలురావని గ్రహించ కోరుతాను. ఇది కలలో విచిత్రము.

మూర్తి సత్యనారాయణ, (వర్లపల్లి.)

* * *

కె. వి. ఎస్. శర్మగారు వ్రాసిన "భాషా అన్యాయం" చదివి సంతోషించాను. నరసింహారావు 'శాస్త్రి' అంటానికి వీలు లేదు. ఆతడు సజ్జనుడనే చెప్పాలి. ఆవ పిల్లలు నరసింహారావు చేస్తున్న పనులు 'శాస్త్రి' అని తెలుసుకున్న ప్పటికీ తరువాత అతని మంచిగుణాలు తెలుసుకొని పశ్చాత్తాప పడలారు.

బి. వి రమణరావు, (విజయవాడ.)

సీరియల్

25—3—66 పత్రికలో కొండముది శ్రీరామచంద్రమూర్తిగారు వ్రాసిన కరుణ సీరియల్ లో 17వ పేజీ మొదటి కాలములో సిరశ్ఛేదం సింహాద్రి, అప్పలస్వామితో "మీ అన్ ప్రక్కనవున్న ఖిరలమ్మాయి" అని చెప్పాడు. కాని అక్కడ ఉండాల్సింది అన్ కాదు అవర్ అనుకుంటాను. ఈ విషయంలో రచయిత పొరపాటు గ్రహింతు ప్రార్థన.

ఎస్. శివాజావర్మన్, (గిద్దలూరు)

* * *

పారం (8—4—66) "కరుణ" సీరియల్ కథలో వచ్చిన "టాక్సి చేసుకొని యూనివర్ సిటీకి బయలుదేరుతారు" బాగానే ఉందిగాని, అతనితోటు సరిసమయంలోనే యూనివర్ సిటీ విద్యార్థులు తోటు రాజ సేమిటో వచ్చిన టాక్సీలోకరుణ, సుశ్రుతల విషయం విచిత్రమేమిటో ఇది జరగని విషయం. ఏది ఏమైనా కరుణ సీరియల్ బాగా ఉంది.

వి. సత్యనారాయణ (కొత్వాలు నగర్.)

కార్టూన్లు

"చాలాకాలం తర్వాత చదువులరావుగారు ఈ సంచికలో ఒకసారి కనిపిస్తారు....." అనేవార్త 8—4—66 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా తెలుసుకున్న వెంటనే 48వ పేజీలో ఆయన కనిపించడమూ, ఒక్కసారి జరిగింది. అయినప్పటికీ చదువులరావుగారు ఆ ప్రిన్సిపాల్ పై పోజ్ లోకి వేయడం అసంభవ్యముగా యుంది. వింత అయినప్పటికీ కాలేజీ కొలిపోవడమునేది ఒక వింతవార్త అయ్యుంది వచ్చు ......కాకపోవచ్చు.

ఈ (ఫై) కార్టూను చిన్న విమానంటి ప్రిన్సిపాల్ అయిన ఏ సందర్భములో.....? ఎప్పటి......!? అనే సందర్భాన్ని గ్రహించవి వాడు ఒక కాలేజి ప్రిన్సిపాల్ అర్హతా పాత్రుడై యుండి యుంటే చదువులరావు

సౌందర్య నేటిగా ప్రకారం, సాగరమున సూర్యుడస్త మించు చుండగా ఇసుక తిన్నెల జలకమాడించుచూ ఆకాశమును అరుణ కాంతి పడ-మగువ మేనిపై నిలిచి యుండును. ఆ వ్యక్తిత్వ సొంపుగల ఆమె సౌందర్యానికి కారణం సౌందర్య పోషణ కోసం ఆమె రోజూ వాడే గోద్రెజ్ సాండల్, యూరోపు, అమెరికాలకు ఎగుమతి నిమిత్తం ప్రత్యేకంగా నిర్మింపబడిన సౌఖ్యానందకరమైన సబ్బు. ఇప్పుడు ఎన్నికగా భారత దేశంలో లభించుచున్నది.

ఇది నాటిలో చాలా కాలం నిలవుండే, చాలా పెద్ద సౌఖ్యానందకరమైన సబ్బు. సాగర కెరటముల వలె నురగ నిచ్చును కూడా, ప్రశస్తమైన చందన పూవె మొక్క పదా నిలిచియుండే పరిమళంతో మిమ్ము అదు చల్లగా, హాయిగా, సువాసనగా వుంచుతుంది.



ప్రకాశమానంగా మీదే...



Godrej గోద్రెజ్ — సబ్బులలో ఉత్తమమైనవి

ఉత్తరాలు

ంచినారు కోత్ చేయవచ్చుగాని మా వోటి వారిమాత్రము కోత్ చేయకంది. "స్ప్రెల్ కోత్" చేయడం అంటే తను కోత్ కాకుండ ఇతరులను కోత్ చేయడం అనేది ఒక గొప్ప ట్రిక్ అని నా యుద్దేశ్యము.

జి గోపాలకృష్ణగోఖలే. (ఖర్గపూర్)

పి వి మా

"ఉగాది" సంచికకు శ్రీరామారావుగారి వ్యాసం నిండుకళను తెచ్చింది. ఇటువంటి మహోన్నతాభిప్రాయాలు గలిగిన ఈ మహా నటుశేఖరుని ధ్యేయం నిర్విఘ్నంగా నెరవేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

జి జయరాంచౌదరి (బళ్ళారి)

*   *   *

మీరు 8—4—66 సంచికలో ప్రచురించిన "పాపాత్ముని స్వగతం" అను వ్యాసము ఎంతమాత్రమూ నచ్చలేదు. ఆ రచయిత అవార్డుల విలువల గొప్పతనాన్ని గురించి లేనిపోని అపోహలు వడవద్దని చెబుతూ, ప్రజలలో చాలా దురభిప్రాయములు కలుగునటుల వ్రాసినారు. అవార్డులు సంపాదించని చిత్రాల నిర్మాతలు, దర్శకులు, చాలా మోసపోయినట్లు, వారు లేని పోని ఆశలు కల్పించుకొన్నట్లున్నూ, అవార్డులు రానందుకు కృంగిపోయిన ట్లున్నూ చిత్రించి, వారికి అర్థంలేని సానుభూతి తెలియజేసినారు.

ఇది ప్రజలలో దురభిప్రాయములు కలుగజేయునటువంటిదిగావున్నది. పోటీకి వెళ్ళిన ప్రతి చిత్రమునకు బహుమతి రాదు. ఆ విషయము పోటీకి పంపే ప్రతి చిత్రముయొక్క నిర్మాత, దర్శకులకు తెలిసియేయుండును మనకు తయారయిన 24 చిత్రాలకుగాను 9 మాత్రమే పోటీకి పంపబడినవి. పైన పేర్కొన్న దురభిప్రాయములు కలుగజేసిన, వచ్చే సంవత్సరము చాలామంది నిర్మాతలు దర్శకులు పోటీకి పంపుటకు వెనుకాడవచ్చును. అట్లా కాకుండా వచ్చే సంవత్సరము యింతకు రెట్టింపు చిత్రాలు పోటీకి రావాలని ఆశిస్తున్నాను చివర్న "న్యాయమైన న్యాయ నిర్ణేతలయిన ప్రజల ఆదరాభిమానాలు వీటికి ఎప్పుడు ఉంటాయి" అన్నారు. నిజంగా ఆలోచిస్తే శత దినోత్సవాలు జరుపు కొన్న చిత్రాలలో ఎన్ని మంచివి ఉన్నవి? ఎన్ని మంచి చిత్రాలు రెండు మూడువారాలలో తిరిగి వెళ్ళినవిలేవు? ఇవి అన్నియూ తెలియక వ్రాసిన వ్యాసము మా అభిమానపత్రికలో ప్రచురించుట ఎంత మాత్రమూ నచ్చలేదు.

సి. కృష్ణమూర్తి (వాల్తేరు)

*   *   *

మీరు 15—4—66 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన "పాత చిత్ర సీమకు నవ నాయికలూ, నవ నాయకులూ" అన్న వాశిరాజు ప్రకాశంగారి వ్యాసం చాల ఆశ్చర్యం కల్గించింది. అందు ముఖ్యముగా 'క్రొత్తవారు రావడం వాలమంది పాతవారికి బాధ కల్గిస్తూంది. అంటూ 'తేనె మనసులు' ప్రయత్నాన్ని అభినందించిన వారిలో ప్రథములు అక్కినేని నాగేశ్వరరావు అని వ్రాశారు. కాని, 'కన్నె మనసులు, 'రంగులరాట్నం' చిత్రాల తారలను శ్రీ రామారావు, వాటి వాటి ప్రారంభోత్సవాలల్లో ఆశీర్వదించారు. ఈ విషయాన్ని రచయిత విస్మరించినట్లుంది. ఏది ఎట్లున్నా, మీ సచిత్ర వార పత్రికకు కూడ నటీ నటులమీద పక్షపాతముండుట శోచనీయమైన విషయం.

జి. వెంకట శివరావు (తిరుపతి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

సంస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 29—4—'66

పరాభవనామ సం|| వైశాఖమాసం శుద్ధ|| నవమి

సంపుటము : 53 సంచిక : 35

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	24.50
అర్ధసంవత్సర చందా	12.25



ఆ అమ్మాయి
మీ విలేఖరికి చెప్పిన
తన కన్నీటి గాథ
వచ్చేవారమే!

మనలో మాట

'ఇండియా'లో పండే మొత్తం పంటలో దాదాపు సగం వృధా అయి పోతున్నదని, యీ నష్టంలో సగభాగం కేవలం ఎలుకల మూలంగా జరుగు తున్నదని కేంద్ర ప్రభుత్వాధికారి ఒకరు యిటీవలనే అన్నారు. దీన్నిబట్టి మన 'ఆహార పరిస్థితి'ని కొంతవరకు అర్థం చేసికోవచ్చును.

ఈ వారం మా మ్యాడిస్లి ప్రతినిధి శ్రీ శ్రీకృష్ణ తమ 'లేఖ'లో యిదే విషయాన్ని చర్చించారు. దేశంలో ఆహారాభివృద్ధికి పథకాలు బ్రిటిష్వారి కాలంనుంచే ప్రారంభం అయ్యాయి. ఆ వివరాలు 'మ్యాడిస్లిలేఖ'లో చదువ వచ్చును.

* * *

వ్యాసకర్తగా శ్రీ చింతలపాటి వెంకటసుబ్బయ్య మా పాఠకులకు పరిచితులే. 'టూరిస్టు' ప్రదేశాలని గురించి వీరు లోగడ కొన్ని వ్యాసాలు వ్రాశారు. ఈ వారం 'సింహళంలో హైందవత'ను గురించి వ్రాస్తున్నారు.

* * *

తెలుగులో కొత్త తారలతోపాటు కొత్త దర్శకులు కూడా వెలుగులోకి వస్తున్నారు. ఈ వారంలో విడుదలవుతున్న 'నవరాత్రి' చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ తాతినేని రామారావుతో మా విలేఖరి జరిపిన గోష్ఠిని 52 వ పేజీలో చదువవచ్చును.

* * *

లోగడ శ్రీ మహీధర నళినీమోహన్ వ్రాసిన 'ఎంత తెలుసు' అనే వ్యాసం మా పాఠకులకు బాగా నచ్చినట్లున్నది...ఇదే అంశంపై పాఠకు లొకరు వ్రాసిన చిన్న వ్యాసాన్ని 43 వ పేజీలో వేస్తున్నాం...

* * *


తరచుగా 'క్రీడారంగం' గురించి కూడా వ్యాసాలను అందిస్తూనే వున్నాము. ఈవారం మేము ప్రచురించిన 'వృత్తి క్రీడాకారులు' వ్యాసం మా పాఠకులకు నచ్చుతుందనే ఆశిస్తున్నాము.


విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి వాణిశ్రీ ఫోటో: సంగాన్



త్వరలో శ్రీ కామరాజ్ విదేశయానం।


ఏమిటో ఘోరం


ఇండోనేషియాలో ఇబ్బందిగానే వుంది!
చైనా


ఆఫ్రికాలో కూడా బాధగానే వుంది!


క్యూబాలో కూడా అంతే।


ఇండియాలో నాకు మంచి పలుకుబడే వుంది
ఇండియాలో అతివాద కమ్యూనిస్టుల
విడుదల

న్యూ ఢిల్లీ లేఖ

ఫలితంలేని పథకాలు

బైబిల్‌లో పేరుపొందిన సాలమన్‌రాజు గారి గుడికి రెండు స్తంభాలు ఉండేవిట. ఎడంవైపుదాన్ని 'బోవాజ్' అనీ, కుడివైపు దాన్ని 'జాచిన్' అని పిలిచేవారుట. నేడు మన ప్రధానమంత్రి 'కాబినెట్' రెండు స్తంభాలమీద నిలుస్తోంది. ఈ స్తంభాల పేర్లు శ్రీ సుబ్రమణ్యం, శ్రీ అశోకమెహతా. ఎడంవైపు శ్రీ సుబ్రహ్మణ్యం, కుడివైపు శ్రీ మెహతా ఉన్నారనవచ్చు. బోవాజ్, జాచిన్‌లు మంచి బలంగా ఉండేవి. కాని ఈ స్తంభాల బలం ఎంత? ఇదే ఒక ముఖ్యమయిన ప్రశ్న.

కీర్తికోసం ప్రాకులాట!

వీరిద్దరికీ చాలా పోలికలు ఉన్నాయి. ఇద్దరికీ కీర్తి కండూతి హెచ్చు. ఇద్దరూ పురోగమన వాదులమని చెప్పుకుంటారు. ఇద్దరూ ఎప్పటికప్పుడు ప్రణాళికలు తయారు చేస్తూ ఉంటారు—ఒకాయన ఆకలిని నిర్మూలించటానికి, మరొకాయన దారిద్ర్యాన్నే తొలగించటానికి.

శ్రీ సుబ్రమణ్యం 97 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి 1966—67కి అయ్యే పథకం తయారుచేశారు.

శ్రీ మెహతా ఒక ప్రణాళికను సిద్ధం చేశారు.

ఇద్దరిలోనూ శ్రీ సుబ్రహ్మణ్యం పథకమే కష్టసాధ్యం అయినది. శ్రీ నందా అవినీతి నిర్మూలన చేస్తామని శపథం చేసినట్లే ఉంది ఈయన పథకం.

అయినా ఇద్దరూ ఎన్నికలు వచ్చే సమయానికి సన్నగా వెనక్కితగ్గినా, ఆ హడావుడిలో ఎవరూ వీరిని పట్టించుకోరు. అదీ ఒకందుకు (వీరికి) మంచిదే

అసంతృప్తి రేకెత్తించిన ఆహారమంత్రి పథకం

శ్రీ సుబ్రహ్మణ్యం పథకం రాష్ట్ర ముఖ్యమంత్రులకి తృప్తి కలిగించలేదు. వారి 'లక్ష్యాలు' ఇంకా ఎక్కువగా ఉండేవేమో! అయినా వారూ, ఆహారమంత్రి కలిసి "ఆహారోత్పత్తి పెరుగుదల పథకం విషయంలో నిజా నిజాలని తెలుసుకున్నా"మని ఒక ప్రకటన చేశారు. గ్రామాలదాకా పథకాలన్నిటినీ సిద్ధంచేసి ఉంచామన్నారు. ఒక్క రైతులని అవసరాలు పట్టటమే వన్నారు. ఒక్కొక్క రైతుకీ అతనిపేరూ, ఫోటోవున్న 'కార్డు' ఇస్తారా? ఒక్కొక్క రైతుకీ అంటే కొందరిని ఎన్నుకుని వారికి మాత్రం ఇటువంటివి ఇచ్చి ప్రచారం చేసుకుంటారా?

ఇంతమంది ప్రజలని ఇందరు నాయకులు మోసం చెయ్యటం చరిత్రలో ఇంకెప్పుడూ లేదు.

1952లో మన కాంగ్రెసు ప్రభువులు శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి,

"రెండవదశ—1946 సెప్టెంబర్‌లో మరొక నిర్ణయానికి వచ్చారు 1947—48 నుంచి ఆహారాభివృద్ధి ఉద్యమాన్ని స్పష్టంగా రూపొందించాలన్నారు. 5 సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని 40 లక్షల టన్నులు ఎక్కువ చెయ్యాలన్నారు. ఇందులో 10 లక్షలు బ్రిటిషు పరిపాలన కిందలేని రాజ్యాలకి చెందినవి. అదనం ఉత్పత్తిని అందరిమధ్యా న్యాయంగా పంచాలి అన్నారు. రాజులు పాలించే రాష్ట్రాల విషయంలో అంత శ్రద్ధ తీసికోలేదు.

ప్రత్యేకసంఘం సిఫారసులు

"ఆహార ధాన్యాల విధానం కమిటీ వారి సిఫార్సులో: ఇంతలో, 1947 సెప్టెంబర్‌లో భారత ప్రభుత్వం శ్రీ పురు

అంచనాలకు అందని ఉత్పత్తులు
ఆహారసమస్యకు పరిష్కారం...?

టి. ఎన్ సింగ్, వి. కె. ఆర్. వి. రావు, పండిత టి. భార్గవ మొదలయినవారితో ఒక సంఘం నిర్మించింది.

ఆహారాభివృద్ధికి పునాదులు

ఈ సంఘం ఇలా సూచించింది—

మొదటిదశ—జపాన్‌తో యుద్ధం జరుగుతున్నప్పుడు బర్మా బియ్యం సప్లయి ఆగిపోయింది అప్పటి భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రదేశాల ప్రతినిధులని (6—4—1942న) సమావేశ పరచగా సమావేశంలో కొన్ని సిఫార్సులు చెయ్యటం జరిగింది. వీటినే 'గ్రోమోర్ ఫుడ్ కేంపెన్' (ఆహారాభివృద్ధి ఉద్యమం) అన్నారు స్థూలంగా ఇది: 1.ఆహారం పంటలనే ప్రోత్సహించటం, 2. సాంద్ర వ్యవసాయాన్ని ప్రోత్సహించటం,3. పంట భూముల వైశాల్యాన్ని పెంపొందించటం. రాష్ట్ర ప్రభుత్వాలని పథకాల తయారు చెయ్యమని అడిగారు. కాని ఉత్పత్తి సంఖ్యలు ఇంతఉండాలని నిర్ధారించలేదు.

షోత్తమదాస్ ఠాకూర్‌దాస్ అధ్యక్షత క్రింద పై సంఘాన్ని నియమించింది. మన ఆహారధాన్యాల ఉత్పత్తిని ఎలా పెంచాలో ఈ సంఘం చెప్పాలన్నారు సంఘం చేసిన సిఫార్సులు:

1. చిన్న నీటి పారుదల స్కీముల విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించాలి ఎరువు (కృత్రిమ మైనవికావు)ల వాడకం విషయంలో అభివృద్ధి కావాలి.

2. ఎరువుల ఉత్పత్తికి కావలసిన స్కీములు తయారు చెయ్యాలి.

3 పూటవితు వాడకం పథకాలని తయారు చెయ్యాలి

4. పంట లేక వృధాగా పడి ఉన్న భూముల వాడకం విషయంలో శ్రద్ధ తీసుకుని కేంద్రం దీనికోసం ఒక సంఘాన్ని నియమించాలి.

పంటలకు పోటీ

అంతేకాక, గ్రామ పంచాయతి, సహకార సంఘాల సహాయంతో ఉత్పత్తి అభివృద్ధి

కుటుంబ నియంత్రణ మనుషులకేనా?

ఉద్యమాన్ని మరింత ఎక్కువ చేయాలని ఈ సంఘం సూచించింది. ఆహారధాన్యం ఉత్పత్తిని ఒక కోటి టన్నులకి పెంచాలన్నారు సంఘంవారు. ఇందులో 30లక్షలు అదనంగా పంటకిందకి వచ్చే భూములలో పండాలన్నారు. ఇది సంఘం వెలువరించిన రిపోర్టు. కాని కొందరు మనుష్యులుమాత్రం ఇంత పెద్ద పథకం సాధ్యంకాదేమో అని సందేహించారు. పంట విషయంతో పోటీ ఏర్పరచాలని వీరు సూచించారు.

స్వయం కృషి పథకం: 1948 చివరి భాగంలో భారత ప్రభుత్వం, ఆహార విధానంలో పూర్తి మార్పు అవసరం అని నిర్ణయించింది. పరిస్థితి ప్రమాదకరంగా ఉందనేభావం అధికార వర్గాలకి కలగా ఉన్నది. ఉద్యమాన్ని విజయవంతంగా చేసేదుకు లార్డ్ బాయిడ్ ఆర్ సహాయాన్ని అర్థించారు. ఆయన కొన్ని సూచనలు చేశారు. ఈ ఉద్యమం అత్యవసర పరిస్థితి కింద జరిగినట్లు భావించాలన్నారు. కేంద్రంలో తగిన ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఆహారోత్పత్తికి కమిషనర్‌ను నియమించింది. ఇంకా ఇతర ఏర్పాట్లు చేసింది. 1952 మార్చికి ఆహారం విషయంలో మరొకరి సహాయం లేకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఊహించింది.

ఆహారం ముఖ్యం...!

ఇంతలో పత్తి, జనుము ఉత్పత్తి పడిపోయి వాటిని అధికంగా పండించే పథకాలని తయారు చేశారు. ఆహార ధాన్యాల భూములనుండి 15 లక్షల ఎకరాల దాకా 1950—51 కి 22 లక్షల ఎకరాలదాకా 1951—52 కి వీటిని మార్చారు!

ఇతర పథకాలు ఎన్నో వేసినా చివరికి తేలిన సంఖ్యలు ఇవి—

సం.	అంచనా (లక్షల టన్నులు)	ఉత్పత్తి (లక్షల టన్నులు)
1946—47	—	—
1947—48	9 09	6 97
1948—49	8 86	7 95
1949—50	9 85	8 11
1950—51	17.00	11 00
మొత్తం	44.80	34.03

విధానంలో మార్పు. 1950—51లో ఆహారోత్పత్తి, అభివృద్ధి ఉద్యమాన్ని సమీక్షించారు వాన బాగా పడేచోట్లలోనే విత్తనాలనీ, ఎరువులనీ బాగా సరఫరా చెయ్యాలన్నారు నీటి పారుదల పథకాలని చిన్న ప్రదేశాలకే పరిమితం చేసినట్లైతే అభివృద్ధి ఎక్కువగా ఉంటుందన్నారు. 'ట్యూబ్' బావులు దింపేందుకు కేంద్ర ప్రభుత్వం బాగా ఆర్థిక సహాయం చెయ్యాలన్నారు. వీలయినంతదాకా పప్పుదినుసులు ఇంకా ఎన్నో సూచనలు చెయ్యటం జరిగింది. కాని 1949కి వస్తుందన్న పరిస్థితి 1951—52 కి కూడా రాదనే సంగతి స్పష్టం అయిపోయింది అంతేకాక 1951—52 నుంచి 1955—56దాకా సంవత్సరానికి 30 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి చెయ్యాలని కూడా అంచనాలు వెయ్యటం జరిగింది.

ఇది 1952 జూన్‌నాటిమాట. ఏప్రిల్ '66న మన నాయకులు తయారు చేసిన పథకాలు వాటిని పోలి ఉన్నవే (రైతులందరినీ గుర్తు పెట్టవచ్చుననే విషయాన్ని వినహాయించి.) 1943 లో లార్డ్ లిన్‌లిత్‌గో చెప్పిన మాటనే మన నాయకులూ చెప్తున్నారు. అప్పటినుంచి ఇప్పటిదాకా కొన్నివేల కోట్ల రూపాయలు దండగచేస్తూ వచ్చారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో ముందు ఉత్పత్తి, ప్రస్తుతం ఉత్పత్తి (88 లక్షల టన్నులు) కన్నా 10 లక్షల టన్నులు అధికంగా ఉండాలని నిశ్చయం చేసుకున్నారు. ఇంకా ఎన్నో పథకాలు చెప్పారు.

ఆరోగ్యశాఖామంత్రి కుటుంబ నియంత్రణ ఉండాలన్నారు.

కుటుంబ నియంత్రణ మనుష్యులకే కాదు, కోతులకీ ఆవులకీ, చిలుకలకీ, పిచ్చుకలకీ, ఎలుకలకీ కూడా కావాలి. ఇవన్నీ మన ధాన్య సంపదని తగ్గించేస్తున్నాయి.

అసలు ఈ చర్చలూ యీ సమావేశాలు ప్రపంచ బ్యాంక్ వారిని శ్రీ అశోక్ మెహతా కలిసే సమయంలో జరగటం గమనించదగ్గ విషయం.

—శ్రీకృష్ణ



ఆ అమ్మాయి!

ఏది పన్నీరో? ఏది కన్నీరో?

వచ్చేవారమే! సచిత్ర వ్యాసశీర్షిక

పన్నీటివీధుల్లో కన్నీటిజల్లులు

వృత్తి క్రీడాకారులు

పి. వి. నరసింహారావు
ఏ. కె. విశ్వేశ్వరరావు

"క్రీడాపాత్రతో నటించినందుకు లిజ్ టేలర్‌కి పది మిలియన్ల రూపాయలు ఇచ్చారట తెలుసా, లాభాల్లో భాగం కాకుండా !"

"ఇండియాలో అందరికన్నా దిలీప్ కుమార్‌కి ఎక్కువ యిస్తారట. పిక్చర్‌కి పన్నెండు లక్షలు !"

—ఇలా వింటూంటాం తరచూ. వీటిలో నిజానిజాలు ఎలా ఉన్నా ఎక్కువ మొత్తాలు సంపాదిస్తున్నవాళ్ళు క్రీడారంగంలో కూడా ఉన్నారు. వీళ్ళలో కొందరు క్రీడా పోటీల లోనూ, కొందరు తెరమీద, రంగస్థలం మీద ప్రదర్శనలిచ్చి డబ్బు సంపాదించు కుంటూ ఉంటారు.

అసలు క్రీడాకారులను రెండు రకా లుగా విభజిస్తారు—అమెచూర్స్ ప్రొఫెషనల్స్ అని.

క్రీడలు వ్యాయామంగానూ, ఆరోగ్య ప్రదమైన ప్రక్రియగానూ అందరూ అంగీకరిస్తారు. అమెచ్యూర్ క్రీడాకారులు వీటిని హాబీగా, దినచర్యలో ఒక మార్పుగా తీసుకొంటారు. ఈ మార్పు ద్వారా వీరు కేవలం ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని మాత్రమే పొందుతారు. కాని ప్రొఫెషనల్ క్రీడా కారులు వీటిని వృత్తిగా చేసుకుంటారు. వీళ్ళని తెలుగులో 'వృత్తి క్రీడాకారులు'గా చెప్పుకోవచ్చు.

వృత్తి క్రీడాకారులలో పెద్ద మొత్తాలు సంపాదించేవాళ్ళు బాక్సర్లు (ముష్టియుద్ధ ప్రవీణులు). వీరి తర్వాత టెన్నిస్ క్రీడా కారులను చెప్పుకోవచ్చు. గుర్రపు పందా లలో కూడా పెద్ద మొత్తం సంపాదన ఉన్నా అది గుర్రాల యజమానులకు చెందుతుంది. రౌతుల కిచ్చే డబ్బు చాలా తక్కువ.

ముష్టియుద్ధం పోటీ ప్రదర్శనలకి పశ్చిమ దేశాలలో అర్హతతోబాటు ఆదరణ కూడా ఎక్కువే. ఇది ప్రాణాపాయకర మైన క్రీడ అయినా దీనివల్ల ప్రజలు చూపే అభిమానం అంతా యింతా కాదు. ధనంతో చూస్తే ప్రాణం ఏపాటి గనుక ? [illegible] మే నెలలో అమెరికాలో జరిగిన ప్రపంచ ముష్టియుద్ధం పోటీలో కాసియస్ మహమ్మదాలి క్లే దాదాపు 35 లక్షల రూపాయలు సంపాదించుకున్నాడు. పోటీచేసి ఓడిపోయినప్పటికి కూడా సోనీ లిస్టన్ దాదాపు 25 లక్షల రూపాయలు సంపాదించుకున్నాడు. వీ రిద్దరిమధ్యా జరిగిన యీ పోటీ ఒకేఒక నిమిషంలో సమాప్తమై పోయింది. అంటే సెకనుకి లక్ష చొప్పున యిద్దరూ కలిసి ఒక్క నిమి షంలో వెరసి 60 లక్షల రూపాయలు సంపాదించుకున్నారన్నమాట !

గత నవంబరులో క్లే—పేటర్సన్‌ల మధ్య జరిగిన పోటీలో కూడా యిలాగే పెద్ద పెద్ద మొత్తాలు సంపాదించు కున్నారు.

ముష్టియుద్ధం పోటీలలో కోటి రూపాయలకు పైగా ఆర్జించినవారుకూడా ఉన్నారు. జో లూయిస్, జీన్ టన్నీ, జాక్ డెమ్ప్సే, ఫ్లాయిడ్ పేటర్సన్‌లు యీ జాబితా క్రిందికి వస్తారు. 'క్లే' ముష్టి యుద్ధం క్రీడ నుండి విరమించుకోకపోతే త్వరలో వీళ్ళ సరసకి చేరుకుంటాడు.

ఈ పోటీలను రింగు ప్రక్కనే కూర్చుని చూడడానికి టిక్కెట్టు వేల ఖరీదులో ఉంటుంది, అయినా టిక్కెట్టు దొరకడం చాలా కష్టం.

ఈ క్రీడాకారులకి ఖర్చూ ఎక్కువే. సంపాదించుకున్న డబ్బులో సగం వరకూ తమ మేనేజర్లకి యివ్వాల్సి ఉంటుంది. వీళ్ళ వెంట మేనేజరే కాక, కోచ్, సెకండ్స్, ఎడ్వయిజర్స్ (సలహాదారులు) మొదలైన పరివారం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. అందుచేత గడించేదంతా వెంటనే ఖర్చయి పోతూ ఉంటుంది. పైగా వయస్సుమీది ఏమాత్రం దిగజారినా వీళ్ళ వృత్తి, క్రీడా జీవితమూ ఒకేసారి ముగిసిపోతాయి. ఎందు కంటే ఒకసారి క్రీడని వృత్తిగా చేసు కుంటే, వారికి ఒక అమెచ్యూర్ క్రీడా పోటీలలో అర్హత ఉండదు. ఇక గతిలేక వీరిలో చాలామంది రౌడీ ముఠాలలో చేరడంలాంటి పనులు చేసి ఆర్థికంగానే కాక నైతికంగా కూడా దిగజారిపోతూ

ఉంటారు. కొంతమంది మాత్రం అవి వీటికి భయపడి పొట్టకోసం యమయాతన పడుతూ ఏపనైనా చెయ్యడానికి సిద్ధపడతారు. ఒకప్పుడు లక్షల డబ్బు గడించుకున్న బ్యాజాక్ యిప్పుడు కాలిఫోర్నియాలోని 'మైనీ' హొటల్లో బోళ్లు తుడుస్తూ బ్రతుకుతున్నాడని వింటే కళ్ళు చెమరుస్తాయి.

ఇక, బిల్లీవాకర్ (హెవీ వెయిట్ ముష్టి యుద్ధం క్రీడాకారుడు) పాటలు పాడి కూడా అమితంగా డబ్బు గడిస్తూ ఉంటాడు. రింగులోనే యితడు లక్షలు ఆర్జించాడు ఇలాగే పాటలు పాడుతూ, సినిమాలలో నటిస్తూ డబ్బు చేసుకొంటున్న మరొక ముష్టియుద్ధం క్రీడాకారుడు రాబిన్‌సన్ మాజీ ప్రపంచ హెవీ వెయిట్ చాంపియన్ ఫ్రెడ్డీ మిల్స్ కొన్నాళ్లు 'టెలివిజన్ షో'లలో పాల్గొనేవాడు. ఇప్పుడు స్వంతంగా ఒక నైట్ క్లబ్బు నడుపుకొంటున్నాడు.

ఫుట్‌బాల్ క్రీడాకారులు కూడా ఎక్కువగానే డబ్బు సంపాదిస్తూ ఉంటారు ముష్టియుద్ధాలలాగే అమెరికా యూరప్ దేశాలలో ఫుట్‌బాలుక్కూడా మంచి ఆదరణ ఉంది పెద్ద పెద్ద పోటీలను లక్షల కొలది ప్రేక్షకులు చూస్తూ ఉంటారు ఈ క్రీడలో (సాకర్) అందరికన్నా ఎక్కువ సంపాదించే వ్యక్తి బ్రిటిష్ దేశానికి చెందిన ఇన్‌సైడ్ ఫార్వర్డ్—రోబర్ట్ పెల్లే ఇతడు ఇదే వృత్తిగా లక్ష లార్జించాడు. అమెరికాలో బాస్కెట్‌బాల్, బేస్‌బాల్ క్రీడాకారులకు లక్షలకొద్దీ చెల్లిస్తారు.

టెన్నిస్ క్రీడను కూడా అక్కడివాళ్లు ఎక్కువగా అభిమానిస్తారు. ప్రపంచంలో బాగా ఆడే క్రీడాకారులను ఒక ట్రూపుగా తయారుచేసి అనేకచోట్ల ప్రదర్శనలిస్తూ ఉంటారు. (మన డ్రామా ట్రూపులాగ అనుకోవచ్చు). ఆ ట్రూపులో వ్యక్తులే చివరికి వారు వారి పోటీ ఆట ఆడుతారు. గెలిచినవారికి పెద్ద పెద్ద మొత్తాలు బహుమానంగా యిస్తారు—అందరికీ మామూలుగా యిచ్చే కాంట్రాక్టు సొమ్ము కాక. ఇలా యివ్వడంవల్ల క్రీడాకారు లందరూ తమ సామర్థ్యంకొద్దీ ఆడతారు. (నిర్వాహకులకీ, క్రీడాకారులకీ మధ్య సంవత్సరానికి కాంట్రాక్టులు ఉంటాయి. ఒక్కొక్క కాంట్రాక్టు లక్షలు దాటుతుంది).

ఈ ట్రూపులను నిర్వహించేవాళ్లలో జాక్ క్రామర్ చెప్పుకోదగ్గవాడు. ఇతడు కూడా గొప్ప టెన్నిస్ క్రీడాకారుడే (1947 లో వింబుల్డన్ విజేత). పైగా క్రీడా రచయిత కూడాను.



జ్యావలిన్ ఆటకాడుగా అంతర్జాతీయ ఖ్యాతి గడించిన పశ్చిమజర్మనీ యువకుడు లోల్ఫ్ హెర్రింగ్. (యు. పి. ఎస్.)

1963 డేవిస్‌కప్ ఛాలెంజి రవుండులో మెక్సికో మీద ఆస్ట్రేలియా గెలుపు సాధించగానే రాడ్ లేవర్ ఐదున్నర లక్షల కాంట్రాక్టుమీద వృత్తి క్రీడాకారుడిగా క్రామర్ ట్రూపులో చేరిపోయాడు. ఒక ఏడాదిపాటు తన ట్రూపులో చేరి ఆడితే ఐదు లక్షల వరకూ యిస్తానని రాయ్ ఎమర్సన్‌ని కోరాడు క్రామర్. గత రెండేళ్లుగా వింబుల్డన్ గెలుచుకున్న ఎమర్సన్ యిందుకు అంగీకరించలేదు. ఏడేళ్ల క్రితం క్రామరే భారతీయ క్రీడాకారుడు రామనాథ కృష్ణన్‌ని తన ట్రూపులో చేరమని ఆహ్వానించాడు. కాని, కృష్ణన్ కూడా ఆ ఆహ్వానాన్ని త్రోసిపుచ్చాడు. దీనికి కారణం పైన ముష్టియుద్ధం క్రీడాకారుల విషయంలో చెప్పినట్లు ఒకసారి క్రీడని వృత్తిగా చేసుకుంటే, అధికారయుతంగా నిర్వహించే పోటీలలో పాల్గొనే అర్హతను కోల్పోయినవా రవుతారు.

అమెచ్యూర్, ప్రొఫెషనల్ అనే తరగతులను తీసేసి అందరూ అన్ని పోటీలకు (ఓపెన్ టెన్నిస్) అర్హులు కావాలని కొందరు వాదిస్తున్నారు. వారి వాదన కార్యరూపం దాల్చడానికి యింక ఎంతోకాలం పట్టదు.

కామన్వెల్త్ దేశాలలోనే ఎక్కువగా ఆడబడుతోన్న క్రికెట్ క్రీడలో ఈ వృత్తి క్రీడాకారులు ఎక్కువగా వున్నారు. వీరిని ఎక్కువగా ఇంగ్లాండు కవుంటీక్లబ్బులు నియమించుకుంటాయి. నాలుగేళ్ల క్రితం భారత దేశం వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్లని కోచ్‌గా నియమించడం అందరికీ గుర్తుండే వుంటుంది.

మిగతా క్రీడలలోలాగ కాకుండా క్రికెట్‌లో అమెచ్యూర్ ప్రొఫెషనల్ క్రీడాకారులు కలిసి ఆడవచ్చు. అయితే అమెచ్యూర్ క్రీడాకారులు ప్రొఫెషనల్ క్రీడాకారులను తక్కువగా చూస్తారు!

ఒలింపిక్ క్రీడలో యీ వృత్తి క్రీడాకారులకు ఏమాత్రం స్థానం లేదు. అందుకే ప్రపంచంలోని అన్ని పోటీలకన్నా పెద్దదయినా, గొప్పదయినా ఒలింపిక్ విజేత లందరూ అజేయులు కారు.

వృత్తి క్రీడాకారులు దాదాపు అన్ని క్రీడలలోనూ వున్నారు క్రీడలే వీరికి జీవితాధారం. స్థాయిలో వున్నంతకాలం యీ ఆధారం నిలబడుతుంది. కాని తర్వాత? అందుకే వారు మరో జీవితావలంబనాన్ని ముందుగానే వెతుక్కోవాలి.

చెల్లాయికి ప్రేమతో... 6

'పి. ఎస్.'


చెల్లీ,

నువ్వు వ్రాసిన పెద్ద ఉత్తరం అందింది. నీ ఉత్తరం చదివి, నీకు ఉత్తరాలు వ్రాయడంలో వున్న నేర్పు నాకు లేదని అంగీకరించక తప్పలేదు. సంతోషంగా అంగీకరించాను. అలంకరణ విషయంలో నీకూ మీ ప్రక్కింటావిడకీ వచ్చిన అభిప్రాయభేదాలను గూర్చి చదివాను. ఈ విషయంలో నేను నీ తరఫునే మాట్లాడతానని ముందే ఊహించావన్నావు. నిజమే. నేను నీతోనే ఏకీభవించాను. మీ ప్రక్కింటావిడ స్లీవ్‌లెస్ జాకెట్లు వేసుకుంటుందనీ, 'కాపీ' అంత బొట్టు పెట్టుకుంటుందనీ, జుట్టును రకరకాల ముళ్ళు వేస్తుందనీ ఆవిడని నువ్వు హేళన చెయ్యడం నాకు నచ్చలేదు. ఆవిడ ఇష్టం అది. నీకు ఆవిడను చూస్తే 'అసహ్యం' అన్నావు. అదే పొరపాటు. 'అసహ్యం' అనే కన్నా "నవ్వొస్తుంది" అని వ్రాస్తే సంతోషించేదాన్నేమో. అలంకరణ "కంటికింపు"గా వుండాలిగానీ, కంటగింపుగా వుండకూడదన్నది అందరూ ఒప్పుకున్న విషయమే. అయితే ఆవిడ నల్లని శరీరపు రంగుకి స్లీవ్‌లెస్ జాకెట్లు నప్పని విషయము అంగీకరించవలసిందే. అయితే మనం చేయగలిగిందేం లేదు. చూసి జాలిపడి నీతో నువ్వు నవ్వుకుని వూరుకోడం ఉత్తమం. ఆవిడ నీకు సన్నిహితురాలైతే ఆవిషయం ఆవిడకి చెప్పి చూడవచ్చు. అదీ ఆవిడకి అర్థం చేసుకునే శక్తి వున్నప్పుడే సుమా! అర్థం చేసుకునే శక్తి లేనప్పుడు ఎవరికీ ఏవిషయమూ చెప్పడం అనవసరం. ఏమంటావ్. ఆధునికంగా అలంకరించుకోడంలో తప్పు లేదనీ, అమ్మమ్మలకు మల్లె తయారయి "మేం సింపుల్‌గా వున్నాం" అనుకోడం ఆత్మవంచన అనీ ఆవిడ వాదించిందని వ్రాశావు. ఆధునికంగా సినిమాలో హీరోయిన్‌లా మేకప్ చేసుకుని అది మనకి నప్పలేదని తెలిసీ, 'మేం అందంగా వున్నాం' అని మురిసిపోవడం కూడా ఆత్మవంచనే సుమా! తెల్లగా బొద్దుగా వున్న యువతులకి స్లీవ్ లెస్ జాకెట్లు బావుంటాయి. పల్చగా పుల్లలాగా వున్న వాళ్ళకి బావుండవు. విశాలమైన ఫాలం కలవారికి పెద్దబొట్టు అందం. ఫలానా సరోజిని కట్టుకుంది కదా అని మన కిష్టం లేకపోయినా ఎర్రని చీర కట్టుకోడం, ఫలానా శైలజ పెట్టుకుందని పెద్ద బొట్టు పెట్టుకోడమ్మా ఇంకో మనిషిని వేసుకున్నదనీ మనమూ 'హేర్ స్టైల్' వేసుకోడం గ్రుడ్డి అనుకరణ కాక మరేమిటి? మన అభిరుచులకి తగ్గట్టు మన గృహాన్ని అలంకరించుకుంటాం. అలాగే మన అభిరుచులకు తగ్గట్టే మనం అలంకరించుకుంటాం. ఒకరు చేశారని కాదుగా. మన అలంకరణలో, మన ప్రవర్తనలో, మాట తీరులో మన విశిష్టతా, వ్యక్తిత్వం ప్రతిఫలించాలిగానీ గ్రుడ్డి అనుకరణకాదు. అందరూ కట్టుకున్నారనీ మనమూ టెరిలిన్ కట్టడం, అందరూ వెళ్ళారనీ మనమూ అదే సినిమాకి వెళ్ళడం, నాకు నచ్చదు సుమీ. 'అవుట్ ఆఫ్ ఫ్యాషన్' అంటూ కొంతమంది కొన్ని చీరెలని వాడరు. దాచేస్తారు. ఎంతో ఖరీదుపెట్టి, ఇష్టపడి కొనుక్కున్న ఆచీర కట్టుకోవాలని ఎంత ఆత్రంగా వున్నా, అది "అవుట్ ఆఫ్ ఫ్యాషన్"అని భయపడ్తారు. ఇంతకన్నా పిచ్చితనం వుంటుందా? మన వంటికి నప్పే రంగును, మన కిష్టమైన చీరను ఇంకొకరికి భయపడి ఎందుకు దాచాలో తెలీదు. కొంతమందికి సందర్భోచితంగా దుస్తులు ధరించడం తెలీదు. ఏదో రెడీగా వున్నవి ధరిస్తూంటారు. పాశ్చాత్యులు ఈ విషయంలో చాలా శ్రద్ధగా వుంటారు. డిన్నర్‌లకి, టీ పార్టీలకి, డాన్స్‌లకి ఏఏ బట్టలు ధరించాలో అవే ధరిస్తారు. మనకీ చాలా రకాల దుస్తులు వుంటాయి. రకరకాల బట్టలు కొంటూ వుంటాము. అయితే వాటిని ధరించే సందర్భాలను గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకోము. సినిమాకి ఖరీదైన పట్టుచీర కట్టుకు వెళ్ళడం. పేరంటానికి వాయిల్ చీర ధరించడం, మిట్ట మధ్యాహ్నం ఎండ మండుతూన్నా షాపింగ్‌కి వెల్వెట్, ట్వింకిల్ కాటన్ జాకెట్లు ధరించి వెళ్ళడం, ఇలాంటివి ఇలాకాక కాలానుగుణంగా, సందర్భానుసారంగా, ఆయా సమయాలకు నప్పే దుస్తులు ధరిస్తే కంటికీ, వంటికీ ఇంపుగా ప్రాణానికీ, సుఖంగా వుంటుంది. పిల్లల విషయంలో కూడా మనం దుస్తుల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో పల్చని దుస్తులు శీతాకాలంలో వెచ్చని దుస్తులు వేయాలి. ఏ బట్టలు కుట్టించినా విప్పడానికీ, తొడగడానికీ వీలుగా అంటే సునాయాసంగా విప్పి తొడగడానికి అనుగుణంగా కుట్టించాలి. బిగుతుగా వంటికి అతుక్కుపోయేలా కుట్టించుకోకూడదు. అలాంటి దుస్తుల్లో పిల్లలకి సుఖం వుండదు. చక్కని రంగుల్లో, పూలు డిజైన్లు పిల్లలకెక్కువ ఇష్టం. మన "ఫ్యాషన్లు" పిల్లలకి కంటకప్రాయం కాకూడదు. వాళ్ళు ఆడుకోడానికీ, పరిగెత్తడానికీ వీలుగా, సుఖంగా వుండాలి పిల్లల దుస్తులు. మనం రోజూ ధరించే చీరలు ఉతుక్కోడానికి అనువుగా, మాసినా, మరకలు పడినా ఇస్త్రీకి వేసేందుకు వీలుగా, కళ్ళు చెదరగొట్టకుండా వుండాలి. జరీ చీరలు ముడుచుకుపోతాయని రోజూ 'పెట్టె' కుద్ది కట్టుకోడం కష్టం. అలాగే ఉతికి ఆరవేసి కట్టుకోడానికి వీలుగా వుండే బట్టలు నిత్యం వాడడానికి బావుంటాయి. రోజూ ధరించడానికి సిల్కు చీరల కన్నా కాటన్ చీరలే సుఖంగా వుంటాయని నా అభిప్రాయం. చెప్పానుగా, వస్త్రధారణ మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలని. ఎదుటి వారికి కంటగింపుగా వుండకూడదు. ముఖ్యంగా ఇంట్లో సభ్యులకి, అందంగా వుండాలనీ అలంకరించుకోవాలనీ స్త్రీలు కోరుకోడం అత్యంత సహజమైన విషయం. అందులో తప్పేంలేదు. ఎటొచ్చీ, అలంకరణలో, 'ఎబ్బెట్టు' వుండకూడదు. 'అందం' వుండాలి. సరే నంటావని తెలుసు. ఈ ఉత్తరం మీ ప్రక్కింటి యిల్లాలికి చూపినా నాకేం అభ్యంతరంలేదు. వుంటాను. నీ అక్క.

పెప్సోడెంట్ యొక్క ఇరియమ్ ప్లస్

మీ పళ్లను శుభ్రపరచి
మెరిసేలా తెల్లగా చేస్తుంది

ఇలాగో చూడండి : పెప్సోడెంట్‌లో మాత్రమే అద్భుతమైన నురుగును యిచ్చే శాస్త్రపద్ధతిలో తయారైన ఇరియమ్ ప్లస్ చేర్చబడినది. ఈ అద్భుతమైన నురుగు సమృద్ధిగా కలిగి మీ నోటిలో అన్ని మూలలకు చేరి పళ్లను శుభ్రముగా, చల్లగా, పెప్పర్‌మింట్ రుచితో ఉంచుతుంది. అంతేకాదు, మీ పళ్లను మెరిసేలా తెల్లగా చేయుటకు ఇరియమ్ ప్లస్‌కు తెల్లదనమునిచ్చే ప్రత్యేకమైన శక్తికూడ ఉంది.



హిందూస్తాన్ లీవర్
లిమిటెడ్ వారి
ఒక విశిష్టమైన తయారు



"నా పెళ్ళి నిశ్చయమైంది. అతను డాక్టర్. అందంగా ఉంటారు. పలుగు రాడ పిల్లల మధ్య ఒక్క కొడుకు. మంచి ఆస్తి పరులు .... ముహూర్తాలు లేవని ఎండలకి వాయిదా వేశారు పెళ్ళి ...... ఇవ్వాళ సాయంత్రం వారితో పిక్చర్ ప్రోగ్రాం ఉంది......"

సుమతి స్నేహితురాలికి బోలెడన్ని కబుర్లతో ఉత్తరం వ్రాసింది. కవరు అంటించకముందొకసారి అంతా చదువుకుంది. తనలో తాను నవ్వుకుంటూ అడ్రస్ వ్రాసి పోస్ట్‌కు పంపింది. పరధ్యానంగా కూచుంది. ఏవో తీయటి కలలు, మధుర తలంపు లామెకు అశాంతినే ప్రసాదించినై. వారితో ఏం మాట్లాడాలి—ఎలా సంబోధించాలి—పొరవతిసుకుని ముట్టుకుంటే తను ఏం చెయ్యాలి—అసమ్మతి తెలియచేయాలా—వద్దా—ఏమనుకుంటారో — ఎలా ముస్తాబు కావాలి — జుట్టు ముడివేసుకోవాలా ? జడ వేసుకోవాలా ? .... ఒకటేమిటి వెయ్యి ప్రశ్నలు సముద్రతరంగాల్లా తరుముకొస్తున్నాయి. సుమతి మతి చెడిపోయింది. గంటలు గడిచేకొంది ఏదో భయం !

"అతను ఐదుగంటలకంతా వస్తానన్నాడూ ఇంకా ఆ పుస్తకాన్ని వదలవేమే" తల్లి హెచ్చరించింది. ఆమెకేం తెలుసు పుస్తకం అనే తెరమాటున హృదయం దాచుకుంది—కూతురని ! ప్రొద్దుటినుంచి పట్టుమని పది పేజీలైనా తిరగవేయలేదని !

పుస్తకంగిరాటేసి లేచి ఒళ్ళువిరుచుకుంది.

ముఖం కడుక్కొచ్చి అద్దం ముందు నుంచుంది. బొట్టు ఎంతకు కుదిరింది కాదు! కాటుకరేఖ సున్నితంగా రాలేదు! చీర అమరికగా కట్టుకోలేక పోయింది. వాలుజడ—చిన్నపిల్లలా—ఏమిటది ? అనుకుంటూ జడ విప్పుకుంది. ఆ నీలి కుంతలాలు వీపు నిండా పరుచుకున్నాయి. రెండు పాయలుగా చేసి మెలిపెట్టి మెడకు బాగా పైగా జుట్టు ముడివేసింది. కొంగు ఎలా కప్పుకోవాలి ? ఒక ఫోజు పెట్టి అద్దంలో చూచుకుంది.

సన్నజాజి మాలను పట్టుకొచ్చింది తల్లి. కూతురి ముడివైపు చూచి ముఖం చిట్లించింది—

"బావులేదామ్మా" అంది పిన్నులు సరి చేసుకుంటూ.

"వాలు జడేసుకుని...."

సుమతి నవ్వింది. "ఇంకా చిన్నపిల్లనా ఏమ్మా."

"కాదనుకో, పెద్దరకంగా అగుపిస్తావే."

"అలా అగుపించాలనే — ఆయనేమో పెద్ద డాక్టరు మరి. చిన్నపిల్లగా కనిపిస్తావేమో అని యీ ఆరాటం."

తల్లి ముడి చుట్టూ చుట్టబోయింది మాల. "అలా వద్దమ్మా" అని చిన్న ముక్కమాత్రం కత్తిరించుకుని ఓ ప్రక్కగా తురుముకుంది.

"అదిగో కారు" అంటూ తల్లి కూతురి జుత్తును అనవసరంగానే సవరించింది.

సుమతి కొద్దిసేపు కళ్ళు మూసుకుని కూచుంది. ఆమె చైతన్యరహితంగా కూచోటము చూచి తల్లి తనలో తాను నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

డాక్టరు వచ్చి కూచున్నారు. తండ్రి ఏదో మాట్లాడుతున్నారు. పని కుర్రాడు ట్రేలో కాఫీ ఫలహారం పట్టుకొచ్చాడు. అతని వెనకాతలే సుమతి వచ్చింది. ఆమె రాక గమనించి అతను ప్రక్కకు జరిగారు. సోఫాలో ప్రక్కగా కూచోకబోతే ఏమనుకుంటారో. ఏమీ పట్టనట్లు ఒక విశ్వయాని కొచ్చింది. వెళ్ళి తాపీగా కూచుంది.

కాఫీ కలుపుతూ "మీకు పంచదార?" తలెత్తకుండానే ప్రశ్నించింది.

"ఒకటిన్నర స్పూన్" అన్నాడు.

ఇద్దరికీ ఇచ్చి తా నొకటి కలుపుకుంది. మాటలు బంద్. ఏం మాట్లాడరేం! తానేం మాట్లాడాలి.

"ఏ సినిమా కెళ్ళాలని" తండ్రి ప్రశ్నకు సుమతి ఆనందించిందనే చెప్పాలి.

"ఇవ్వాళంతా ఆపరేషన్స్‌తో చాల బిజీగా ఉన్నాను. పిక్చర్‌కి వెళ్ళాలని కోరికగా లేదు .... మీకు నిరాశ ...." అర్ధవంతంగా సుమతికేసి చూశాడు. ఆమె చిరుగా నవ్వింది. కళ్లెత్తటానికి సిగ్గు ... కాఫీ త్రాగుతూ మధ్యలో ఆపి నెమ్మదిగ తలాడించింది.... "లేదు .... నాకు పిక్చర్ చూడటం అంతగా అలవాటులేదు. ఎప్పుడైనా డైవర్షన్ కోసం వెళ్తుంటాను.... మీరేం బాధపడ నవసరంలేదు." ఆమె తెగించి అతని కళ్లలోకి చూచింది.

అతను ఎంతో తృప్తిగా ఆరాధనాపూర్వకంగా చూస్తున్నాడు.

"నే వస్తా మరి...." 'అమ్మాయి భద్రం' అన్నలా ఒక్కసారి కాబోయే అల్లుడికేసి చూచి ఆయన వెళ్ళిపోయారు.

"మీ నాన్నగారు చాల మంచివారు సుమతీ" అని నవ్వాడతను.

సుమతి నవ్వకుండా ఉండలేకపోయింది. ఆ క్షణంనించీ ఆమెకు ఆ "భయం" పటాపంచలైంది. ఎంతో ఫ్రీగా ఫీల్ అయింది.

"మరి ఎక్కడికెళ్దాం ?"

"మీ యిష్టం."

"ఊహు .... నా యిష్టం అన్నావో— అయిందన్నమాటే— ఈ క్షణంలో నిన్ను తీసుకొని మా ఇంటి కెళ్ళిపోతాను. అందుకే నీ యిష్టమంటున్నది."

చిరపరిచితుడిలా మాట్లాడుతుంటే ఆమె ముఖం సిగ్గుతో అరుణిమ దాల్చింది. అతి కష్టంతో అతని దృష్టి బంధాన్ని త్రెంపుకుని తలొంచుకుంది.

"అలా అయితే ఇంటివెనుక ద్రాక్షతోట ఉంది. అక్కడి కెళ్దాము. లేదా చెరువుగట్టుకేసి వెళ్దాం."

ఇద్దరు లేచారు. సుమతి ఒక్క క్షణం లోపలికెళ్ళి వచ్చింది. చేతిలో చిన్న టిఫిన్ బాస్కెట్.

ఆమె సమీపానికి రాగానే ఆమె చేతిలోంచి బుట్ట నందుకున్నాడు ఇద్దరూ కార్లో కూచున్నారు.

వూరు పొలిమేరలు దాటింది కార్.

"సుమతీ."

"వూ"

"ఏ మాలోచిస్తున్నావు ?"

"మీరే మాలోచిస్తున్నారో—దానికి డిటో."

అతని ముఖం ప్రఫుల్లమైంది. రోడ్‌మీద జనసంచారం లేదు. ఒక్క క్షణం ఆమె పైకి దృష్టి మరల్చాడు. ఆమె సిగ్గుతో అతనివేపు చూచింది. "నువ్వు చాల అందంగా ఉన్నావీ సమయంలో." అతను తల త్రిప్పి రోడ్‌మీద చూచాడు.

"అంటే నిన్న బాగోలేననే కదా" ఆమె నవ్వింది.

"డిప్లొమాటిక్ సర్వీస్‌లో ఉండవలసిన దానివి" కనుబొమ లెగురవేశాడు.

కార్ చెరువు సమీపించింది. అతను ముందుగా దిగి వెనుకవైపు పెట్టిన టిఫిన్ బాస్కెట్ అందుకున్నాడు.

ఇద్దరు ప్రక్క ప్రక్కగా నడుస్తూ చెరువుగట్టు సమీపించారు. మెట్లు లేవు. చాల ఏటవాలుగా ఉంది గట్టు.

అతను కుడిచెయ్యి చాపాడు. ఆమె మామూలుగానే తన ఎడమచెయ్యి అందించింది. కుడిచేత్తో జోళ్ళు, కుచ్చిళ్ళు కలిపి పట్టుకుంది. ఇద్దరు ఎలాగో పైకి జేరారు. చెరువులో నీళ్లంతగా లేవు.

పైకి చేరగానే ఆమె జోళ్ళు తొడుక్కుంది. చేతిని వదిలించుకోవాలని మెల్లగా లాక్కుంది. కాని అతను గట్టిగా పట్టుకున్నాడు. గోముగా అతడివైపు చటుక్కున చూచింది.

"ఇలా పట్టుకుంటే అభ్యంతరమా."

సుమతి మాట్లాడలేదు. కొంతదూరం మౌనంగా ఇద్దరు నడిచారు.

"ఇక్కడ కూచుందామా" అడిగాడు. ఆమె తలూపింది.

చెరొక తువాలు పరచుకుని కూచున్నారు.

"సుమతీ--నీ చెయ్యి పట్టుకున్నప్పుడు తెలిసింది నాకు. ఇంకా నెర్వస్‌గా ఫీలౌతున్నావు- అవునా."

"అవును. కొన్నాళ్ళకుగాని పోదు." ....

ఆ మూడు నెలలు వా రిద్దరు ఎడబాటు సహించలేని ప్రేమికులై పోయారు. రెండు మూడు సార్లు కాబోయే అత్తారింటి కెళ్లింది కూడ. తల్లి, చెల్లెండ్రు అక్క ఆమె నెంతో ఆదరాభిమానాలతో పలుకరించేవారు. తనెంత పుణ్యం చేసుకుందో— ఇంతటి పెద్దింటి కోడలు కాబోతోంది! ఆమె కనని కలలేదు, వూహించని వూహ

ఆమె చేసిన నేరం

[illegible] [illegible] [illegible] కోరి కోరి [illegible] [illegible] [illegible] [illegible] ఎన్నో [illegible] కలలతో, ఆశలతో, [illegible] [illegible] [illegible] అత్యంత సుందరమైన [illegible] నిర్మించుకుంటోంది.

ఆ కలలు [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విధి అత్యంత క్రూర దుర్ఘటన [illegible] [illegible] [illegible] పెకలించివేసింది.

డాక్టర్ కార్ యాక్సిడెంట్‌లో మరణించారు.

ఆ సమయాన [illegible] [illegible] [illegible] [illegible] సుమతికి. [illegible] గాయాలు తగిలినట్లు ఆసుపత్రిలో ఉన్నాన్నా.

సుమతికి మతి చలించిపోయింది. [illegible] [illegible] [illegible] [illegible] పిచ్చిదానిలా మారిపోయింది. తర్వాత ఆమె గట్టిగా అరుస్తూ ఏడ్వ మొదలెట్టింది. ఆమెను ఎవ్వరూ ఓదార్చలేకపోయారు. అత్త, మామ [illegible] ఇద్దరు హాస్పిటల్‌కు వెళ్ళిపోయారు. "నన్ను తీసుకొని వెళ్ళండి—నేనూ వస్తాను" వాళ్ళను [illegible] ఆమె [illegible] [illegible] పట్టుకోలేకపోయింది.

తలంటి పోసుకుంది [illegible] వెంట్రుకలు విరబోసుకునే ఉంది.. పనిమనిషి మారెమ్మ వెంట్రుకలు ముడివేయబోయింది—[illegible] [illegible] తోసింది సుమతి.

"అతను పోయారు—నన్ను విడిచి వెళ్ళిపోయారు. నా డాక్టర్ నన్ను ఒంటరి దాన్ని చేసి వెళ్ళిపోయారు...."

"ఎక్కడికి పోలేదు తల్లీ ...." మారెమ్మ అర్థం చెప్పబోయింది.

"మొయ్ వోరు .... నన్ను అడిస్తున్నారు" సుమతి ఏకధారగా కన్నీరు కారుస్తోంది. అక్కడ ప్రోగైన నలుగురైదుగురు స్నేహితులు ఇరుగు పొరుగువారు ఎన్నో విధాలుగ ఓదార్చుతున్నారు.

సుమతికి మతి లేదు. ఆమె దుఃఖం అలాంటిది.

నగలన్నీ తీసి ప్రోగు పెట్టింది. వేలి కున్న ఉంగరాన్ని తీస్తూ ఘొల్లున ఏడ్చింది. అది స్వయంగా అతను తొడిగిన

ఉంగరం. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అది గమనించలేదు.

ఆమె [illegible] ముఖ్యంగా [illegible] ఉన్నారే గాని ఆమె బాధను, ప్రేమను ఎవ్వరూ అర్థంచేసుకోలేదు.

"మారమ్మా—ఒక్కసారి వారివి వాళ్ళు చూస్తూ—నీ పిచ్చి [illegible]" అని దీనంగా ప్రశ్నిస్తోంది సుమతి.

"అలాగే తల్లీ—అలాగే—ఒక పిల్లని కలిగించే దాకా ..." అని ఉద్వేగంగా అంటోంది మారెమ్మ.

"అదృష్టవంతురాలు—అంతా అయ్యాక ఇంత అశుభం జరిగింది పిల్లగనం కాదు ? అలాగా భయంతోటి పిల్లని చూస్తూ— మొదట్లో సుమతీగార్నే ఆ పెళ్లి చేయకపోవటం వినంగా మంచిదే అయింది... ...ఆ ... ఆ పిల్లను చూసి అంత పిచ్చిం విడిగా తిరగనివ్వటం మంచిదికాదమ్మా..... ఏం తప్పు—అటు—కాదు భార్యాభర్తలు—కొన్ని వేలల్లో పెళ్లి కాలేకం చేసుకున్నారే గాని ఇంత అనర్థం జరుగుతుం దనుకున్నారా ఏం.... ఆ పిల్ల [illegible] చూడరాదు. స్వయాన మొగుడు పోయిన పిల్లా కోకాలు [illegible]—ఆ [illegible] చూడండి. ఏదేనా ఆది అర్థంకాదమ్మా—సుమతిని లోపలికి తీసుకెళ్ళ మంచిదమ్మా, ఇలా పట్టింట్లో విడవడం మంచిదికాదు....." అమ్మలక్కలు వివిధ రకాలుగా, వారి వారి మనస్తత్వాలనుబట్టి వ్యాఖ్యానిస్తున్నారు. సుమతి కివేం పట్టలేదు.

బాగా చీకటి పడ్డాక తల్లి దండ్రి రావటంతో సుమతి దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

ఆ రాత్రి ఎవ్వరికీ నిద్ర లేదు!

దినాలు దొర్లిపోతున్నాయి. హృదయ భారం ఆవేదన తగ్గుతున్నాయి. సుమతికి "సత్యం" గోచరిస్తోంది. వినంగా తను చాలా అదృష్టవంతురాలు. లేకపోతే తన జీవితం ఆ సంఘటనతో నాశనమయ్యేది. ఆతడ్ని ప్రియ బంధువుగా, స్నేహితునిగా మాత్రం గుర్తుంచుకుని బాధపడ్తోంది. అంతేగాని జీవిత సహభాగిగా, తన భర్తగా, మనసు_ అన్ని కోణాలా [illegible] ఆ గొప్పతనం. ఆ పరిస్థితిని తెరవకుండా అనుభవిస్తూ చేసుకునే గొప్ప ఆ అదృష్టాన్ని గ్రహించ గల్గింది.

కాలం ఆమె బాధను మరపింపజేస్తోంది.

తల్లిదండ్రులు ఊరుకున్నారు. ఒక్కటే మనోవ్యథలేదు. పిల్లను అలా చేసే అపవాదు—ఏ. పి. అన్నా—తప్పు అన్న తప్పు అన్ని దురాచారాలతో అల్లకల్లోలం [illegible]. లోకం నోరు మూయగలమా!

"పెళ్ళికాకముందే తాను అనుభవిస్తుంటే [illegible] ఉంటారు. పిల్లను చూడగా వాళ్ళను ఒకే. ఎప్పుడూ గాని [illegible] అనుకుంటూనే ఉంటారు. అలా ఉంటే పెళ్లి కొన్నేళ్ళకే వచ్చేది. (కొన్ని సంఘాల్ని అవిధంగా మార్చింది లోకం)—ఏం కాలమో! పెళ్ళిచేసుకున్న మర్నాడే పిల్లాడు పోయాడు. ఏ కన్నాచి పుట్టిందో!—ఆపిల్లను పరీక్షగా చూస్తే ఏదో అశుభం జరక్కమానదు అనిపించదూ! ...తప్పు—ఆ పిల్లాడు రాతే అంతలా వ్రాసిందో తెలుసా! .... భార్యా—భర్తల్లా తిరిగారనుకో. ఎంత సంబంధం లేకపోతే అంతగా బాధ వస్తుంది—అది ...."

తప్పని సంబంధాలు వాళ్ళల్లో ఈ మాటలు మార్మ్రోగేవి. ఉత్తరాలు రాసి—మనిషి—గడప దాటిందే చాలు గసిబిసిగా పూరుకునేవారు.

సుమతి పెళ్లి పెద్ద సమస్య అయి కూర్చుంది.

ఎవరైనా తెగించి పిల్లను చూడటానికి వచ్చారా—వారిలా ఏకాంతంగా వెళ్ళిపోతు వారు. లోకం ఏమంటుందోనని భయం—"మా పిల్లగా చేసుకున్నా" అనటానికి [illegible] భయం.

అమ్మాయితల్లి లోపల ఏడ్చేది. తెగించి వివాహం చేసుకోరు. వింటనం "[illegible] ప్రేమించటమా—వారి స్నేహం— [illegible] పించటమా పోయింది ? అతగాడివి మరణ వారసుని ? అయ్యాకో అతడిలో గొప్ప [illegible] చూస్తుందేమో—ఆమె దృష్టిలో [illegible] ఆ [illegible] మనిషిని గురించి ఆలోచనగా అట్టే [illegible] గళ్ళపోయిన..."

కొందరు పెళ్ళిలు పడితీరాల్సిన [illegible] లేకపోయారు. ఈ సంతోషంలో సమస్య కావాలి!

"వాళ్లలా తిరగటం తప్పులేదు. వివాహ పూర్వ ప్రేమ ఏ నాట్యలో ఉన్నంత వరకు తప్పులేదు. ఇద్దరు చదువుకున్న వారు. సంఘపు కట్టుబాట్లు ఎదిరించ దల్చినవాళ్లైతే ఎప్పుడో—ముహూర్తం పొలికి పోకుండా పెళ్లి చేసుకునేవారు.... ఆ భయం ఆక్కర్లేదు... హాయిగా పెళ్లి చేసుకోవచ్చు...."

సంఘ సంస్కర్తలు వచ్చి [illegible] లాడించారు. కులగోత్రాలు మూడువేసి కట్టుకుని గానే అన్నారు "అమ్మాయి కాస్త అబ్బాయితో తిరిగిందని ఇప్పి ఆలోచనలు, ఇప్పి సంతానాలు—ఇలాంటివాళ్ళు విధవా వివాహం, కులాంతర వివాహం, చేసుకోవచ్చు.

చిన్నపిల్లలు చూడకూడని సినిమా వుందట – వెళ్దాం వస్తావా?

ఆమె చేసిన నేరం

ఉంది. అంత చిన్న విషయానికింత హంగామా చేసే వీరి దగ్గర ఈ సంస్కారాలను తంతం పూర్తి చెప్పినా వినిపించుకోరు. దేశం బాగు పడ్డట్టే. అయినా వేపకాయంత ప్రేమ పిచ్చి లేనివాడు—ఎవరైనా ఉన్నారా—ఈ యుగంలో కూడ ఇంత అణగారిపోయిన మనస్తత్వమా!"

తండ్రిచాటు తల్లిచాటు వరుళ్ళు వేరొకవిధంగా జవాబులిచ్చి తప్పుకున్నారు. "మాదేం లేదు. పెద్ద లొప్పుకుంటే మాకే మభ్యంతరంలేదు. ఈ పెద్దవాళ్ళు అందరిలోనూ ఆడాళ్ళ పిన్నే వంకలు పెడ్తారు. ఆపిల్లను చేసుకుంటే కొడుకులకే ఆపద వాటిల్లుతుందో—అని జాగ్రత్త పడటంలో తప్పేముంది?"

సుమతి హృదయం మోడువారిన వృక్షంలా ఉంది.

ఓ సుముహూర్తాన అది చిగిరించింది.

డాక్టరు సంబంధానికి మించిన సంబంధము వచ్చింది. అతను లక్షాధికారి బిడ్డడు. తలిదండ్రులకు—ఇద్దరక్కలకు, ఇద్దరన్నయ్యలకు ముద్దుబిడ్డడు. ఢిల్లీలో యు. కె. ఎంబసీలో పెద్ద పని. పదిహేను వందల జీతం—నిమిషాలమీద పెళ్లి నిశ్చయమైంది.

అక్కలంతా కూడా సంతోషించారు. వరుని చూచి సుమతి సంతృప్తి చెందింది. ఇంటిల్లిపాది ఆనందించిన క్షణం అది.

పెళ్లి అత్యంత వైభవంగా జరిగింది.

చెదిరిగిపోయిన సంబంధాల తాలూకు వరుళ్ళు మాత్రం విచారించకుండా ఉండలేకపోయారు. ధైర్యం చాలనందుకు తమ్ము తాము నిందించుకున్నారు.

"అంత పెద్ద కుటుంబం ఎలా చేసుకున్నారు—అంత ధైర్యం ఎక్కడినించి వచ్చింది?... ఆ బోల్డు కట్నం ఇచ్చుంటారు....లోగుట్టు పెరుమాళ్ళ కెరుక...."

పె. సం. తాలూకు స్త్రీలు లోలోపలే ఈర్ష్యతో కుమిలిపోయారు.

సుమతికి సంబంధాలు కుదరకండా ఉండి ఉంటే వా రానందించేవారేమో—

సుమతికి తాను చేసిన నేరమేమో ఇప్పటికి అర్థంకాలేదు. ●

సింహళంలో హైందవత

యాత్ర విజ్ఞానదాయకమని, పవిత్ర స్థల సందర్శనము ముక్తిహేతువని విజ్ఞులు చెప్పిన ప్రకారము హిందూ దేవాలయ సందర్శనాపై నాకొక ప్రత్యేకాసక్తి. భరతవర్షంలోని అన్ని ప్రసిద్ధ దేవాయతనాలను చూచిన తరువాత నిన్నటి మొన్నటివరకు మనదేశంలో అంతర్భాగంగా ఉండి, విడిపోయిన స్వతంత్ర దేశమగు సింహళంలోని 'కాతరగాం' గ్రామంలోమున్న సుబ్రహ్మణ్యేశ్వరాలయం చూడాలనే కోరికతో ఆదేశ యాత్రకు బయలుదేరాము.

మా దంపతు లిద్దరికీ గవర్నమెంటువారు అనుమతి, కొంచెం మారకంతోసహా, ఇచ్చారు. మద్రాసునుంచి సాయంత్రం విమానంలో బయలుదేరి 2 గంటలలో కొలంబో చేరాము అక్కడనుంచి 'కాతరగాం' వెళ్ళే దారిలో 'మట్రా' అనేచోట 40 అడుగుల ఎత్తుగల బుద్ధవిగ్రహాన్ని సందర్శించి 180 మైళ్ళలోఉన్న 'కాతరగాం' చేరుకున్నాము.

ఇక్కడేవున్న సుబ్రహ్మణ్యేశ్వరాలయం సింహళంలోవున్న అన్ని పవిత్ర క్షేత్రాలకంటే మిక్కిలి ప్రసిద్ధిచెంది ఉండటానికి కల కారణాలని విచారించాము. స్థలమాహాత్మ్యమును గురించి ఇలా చెప్పారు—పూర్వం ఒకప్పుడు దేవాసురయుద్ధాలలో పద్మాసురుడనే రాక్షసుడు దేవతలని జయించాడు. ఇంద్రాగ్ని వాయు వరుణదేవులు సింహళంలో బందీకృతులయ్యారు. దేవతలు శివునితో మొరపెట్టుకున్నారు. శివుడు పద్మాసురుని వధించటానికి తనంతవాడు అనవసరమని తన కుమారుడగు కార్తికేయుని అవనికి పంపాడు. యుద్ధంలో పద్మాసురుడుపరాజితుడయ్యాడు. పరాజితుడై కార్తికేయుని శరణుజొచ్చాడు. కార్తికేయుడు కనికరించి, రాక్షసుని నెమలిగా మార్చివేసి తన వాహనముగా నియమించాడు. ఒకసారి కార్తికేయుడు అడవిలో సంచరిస్తూ ఉండగా మన్మధుడు పుష్పబాణాలని అతని మీదకివేశాడు. కార్తికేయుడు ఆ అడవి పెద్ద అయిన ఒక చెంచుదొర కుమార్తె వల్లిని చూసి మోహించి అక్కడే నిలిచిపోయాడు.

కార్తికేయుని జాడ తెలియక ఉత్తర హిందూస్థాన నివాసి అయిన స్వామి కళ్యాణనాధుడు సింహళానికి వెతుక్కుంటూ వచ్చి, 'కాతరగాం' లో 12 సంవత్సరాల ఘోర తపస్సు చేశాడు. తపస్సు



'కాతరగాం' ఆలయం.

జరిగిన కాలంలో ఒక చిన్న అబ్బాయి, అమ్మాయి వచ్చి అతనికి ఉపచారాలుచేశారు. తపస్సు పూర్తిచేసి నిద్రపోతూఉండగా అబ్బాయి తన ఉపచారాన్ని కొనసాగించటంలో స్వామికి మెలుకువవచ్చి, నిద్రాభంగం అయినదని అతన్ని దండించబోయాడు. ఆ పిల్లవాడు పారిపోయి, 'మాణిక్య గంగ' అనే నది దగ్గర తన నిజ స్వరూపాన్ని చూపాడు. నిజ స్వరూపం చూపిన కార్తికేయుడిని స్వామి కల్యాణనాధుడు భారతదేశానికి తిరిగి రావలసినదిగా కోరాడు. వల్లి, ఇది ఎంత మాత్రమూ వీలులేదని శాసించినది. అందువల్ల ముగ్గురూ అక్కడే ఉండిపోయారు. స్వామి సింహళంలో ఎన్నో దేవాలయాలు కట్టించి చివరకి అక్కడే సమాధి చెందాడు—ఇదీ అక్కడి కథ. కాతరగాం గుడి చాలా చిన్నది. గర్భాలయం ఎవరికీ చూపించరు. ఒక తెరవేసి ఉంచుతారు. పూజలన్నీ తెరకి ఇవతలే జరగాలి. రోజుకి మూడుసార్లు, ఉదయం 4—30, 10—30, సాయంత్రం 6—30 కి పూజలు జరుగుతాయి. ఇక్కడ ధ్వజస్తంభం ఉండదు. ఒకటిన్నర గజం చదరం, 2 అడుగుల ఎత్తుకల ఒక చువ్వల ఖానాలో కొబ్బరికాయలు కొడ్తారు. పూజ తర్వాత ప్రసాదంలో సగం భాగం పూజారికి ఇవ్వాలి. జ్యోతులలో పోసే నెయ్యి భక్తులు కానుకగా ఇస్తారు. కుందులలో మిగిలిన చమురు మందుగా వాడుతారు. ఆలయ ప్రాకారంలో గణపతి, పళని సుబ్రహ్మణ్యేశ్వరుడు, దేవయాని ఆలయాలు ఉంటాయి. పూజారులు మద్రాసునుంచి వచ్చిన బ్రాహ్మణులు. ఇక్కడ బౌద్ధాలయం, మసీదులు కూడకలవు. ఉత్సవాలు ఏప్రిల్, జూలై నెలలలో జరుగుతాయి. నిప్పులమీద నడవటం, శరీరమును గుచ్చుకుని ప్రదక్షిణాలు చెయ్యటం జరుగుతాయి. ఈ ప్రదేశంలో ఉన్న రామకృష్ణమఠంలో వసతి చేసుకొనవచ్చు.

నేరాల్యా దగ్గిరే ఉన్న ఒక పర్వత విశ్రాంతి ప్రదేశం. దీని ఎత్తు 6000 అడుగులు. నేరాల్యా గ్రామంవద్దనే సీతమ్మవారిని నిర్బంధించిన అశోకవృక్షం ఉంది. అక్కడే ఆమె విడుదల అయిన తర్వాత స్నానం చేసిన జాగా కూడా వుంది. శ్రీపాదం (ఆడంస్ పీక్) ఇక్కడికి దగ్గిరే.

నేరాల్యానుంచి 'కాండీ'కి వెళ్ళాము. బుద్ధుని పవిత్రదంతం పెట్టి ఉంచిన దేవాలయాన్ని, ఉద్యానవనాన్ని చూశాము. 'పొలన్నరువా' బౌద్ధక్షేత్రం కూడా చూశాము. ఇక్కడ గాల్ విహార్, చెక్కించి ఉన్న బుద్ధ అనంద్‌ల విగ్రహాలు చాలా బాగున్నాయి. కాని నిపోళ, లంకా, తిలకా పద్మైకాలు చూడతగినవి.

తేయాకు, కాఫీ, కొబ్బరి, పొకతోటలూ ఇవన్నీ సింహళం కేరళదేశాన్ని ఎంతోపోలేట్లు చేస్తాయి. రోడ్లన్నీ తారువేసి ఉంటాయి. రబ్బరు, కంకర, తారు వేసినరోడ్లు సిమెంటు రోడ్లకన్నా ఆకర్షణీయంగా ఉంటాయి.

సింహళద్వీపంలో కిరసనాయిలు, కొబ్బరి నూనెమాత్రమే చౌక. తక్కినవన్నీ మనదేశంలోకన్నా ఖరీదు అధికం.

(4గాలన్ల కిరసనాయిలు 3 రూ ;4గాలన్ల డబ్బా 16 రూ.)

కొలంబోలో మన ఆంధ్రదేశంలోకన్నా పరిశుభ్రం చాలా ఎక్కువ. ఇళ్ల కసువు రోడ్డు మీదవెయ్యరు. నియమితకాలంలో మున్సిపల్ లారీవచ్చి ఇండ్లవాళ్ళు పెట్టి ఉంచిన చెత్తబుక్కెట్లను ఖాళీచేస్తుంది. మన రూపాయికి విదేశాలన్నిటిలోకంటే ఇక్కడ విలువ ఎక్కువ. మాకు 'మారకం' తక్కువ అవటం చేత నేలమీద పడుకోవటం, స్నేహితుల ఇళ్లలో వారాలు చెయ్యటం అలవాటయింది! కాని దేశం చవ్వగా ఉండటంచేత, పంచదార, కిరసనాయిల్‌లకు, బియ్యాలకు క్యూలు లేకపోవటం మాకు ఆనందం కలిగించాయి

—చింతలపాటి వెంకటసుబ్బయ్య



జ రి గి న క థ

జీవితంమీద విరక్తితో ఆత్మహత్య చేసుకోబోతున్న రాధను, రక్షిస్తాడు ఆ ఊరి డాక్టరు వేణు. వేణుకు తన దయనీయ జీవితగాథనంతా వినిపిస్తుంది. రాధ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతుంది. స్కూలు ఫైనలు ప్యాసయిన రాధను ఒక మంచి సంబంధమే అనుకుని, భాస్కరానికిచ్చి పెళ్ళి చేస్తాడు అన్న ప్రకాశరావు కాని భాస్కరాన్ని గురించి వారూహించినదంతా పొరపాటని తెలుస్తుంది పైగా డబ్బుకోసం రాధ పుట్టింటివారిని తరచూ పీడిస్తుంటాడు భాస్కరం. అనుకోని విధంగా ఒక ప్రమాదంలో భాస్కరం మరణిస్తాడు. రాధకు అన్నగారింట్లో కూడా ఆదరణ కరువవుతుంది. కూతురిని గురించిన బెంగతోనే తల్లి శాంతమ్మ ప్రాణాలు విడుస్తుంది. ఆంజనేయులు రాధపై అభాండాలను సృష్టిస్తాడు. రాధను తనవెంట తీసికెళ్ళి ఉద్యోగం ఇప్పిస్తానని ఊరడిస్తుంది పార్వతి.

6

"ఏమిటండీ అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" అంటూ రాధ పలకరించేసరికి పరధ్యానంగా ఎటో చూస్తూ కూర్చున్న వేణు ఉలిక్కిపడి, సర్దుకుని,

"ఓ. మీరా. రండి" అన్నాడు.

"మా పార్వతికి కూతురు పుట్టిందండీ!" అంది రాధ అతనికి కొద్ది దూరంలో కూర్చుంటూ.

"ఓహో. అందుకా ఈ వారం రోజులలోనూ ఒక్కసారైనా ఇటు రాలేదు. ఏదో మాటవరసకి సరే అన్నారే కాని నిజంగా వస్తారా అనుకున్నాను. నామాట మీద ఆమాత్రం గౌరవం ఉంచి వచ్చినందుకు. చాల సంతోషం."

"మొన్న జరిగిందంతా ఆవిడకి చెప్పారా? ఏమన్నారు" అన్నాడు కుతూహలంగా రాధ ముఖంలోకి చూస్తూ.

"చెప్పానండి. అంతా విని తనెంతో బాధపడింది. సమయానికి అడ్డు వచ్చారని మిమ్మల్నెంతో మెచ్చుకుంది. ముఖ్యమైన శుభవార్త ఏమిటంటే హైదరాబాదులో పార్వతి గారింటి దగ్గరలోనే వాళ్ళ రిటైర్డు ప్రిన్సిపాల్ ఒక నర్సరీ స్కూలు పెట్టిందిట. అందులో నో పోస్టు నాకు తప్పకుండా ఇప్పిస్తానని వాగ్దానం చేసింది. తను హైదరాబాదు వెళ్ళగానే నాకు ఉత్తరం వాస్తుంది. అదందుకోగానే నేను రైలెక్కేస్తాను. మహా అయితే మూడు నెలలే నా కీ బందిఖానా." అంది రాధ ఉత్సాహంగా.

"చాల సంతోషం. మరి హైదరాబాదు వెళ్తే మమ్మల్నందర్నీ మర్చిపోతారేమో."

"అదేమిటండీ. అంత అన్యాయంగా మాట్లాడతారు. ఎంతయినా స్వంత అన్నయ్యనీ, వదిననీ నే నెలా మర్చిపోతానను కున్నారు. ఇంక మీ సంగతంటారా — మీరు అతిశయోక్తి అనుకున్నా ఫరవా లేదు. కాని, ప్రతి క్షణం మీరు నా కళ్ళ ముందు నిలబడినట్లే ఉంటుంది. ఆనాడు నాకు పునర్జన్మ ప్రసాదించడమే కాకుండా నేను సరిఅయిన పద్ధతిలో ఆలోచించి నా కర్తవ్యం నిర్ణయించుకునేలా చేశారు. అది నా జీవితంలో ఒక ముఖ్యమయిన మలుపు. మరువలేని ఘట్టం. నేను ఎక్కడ వున్నా, ఎలావున్నా మిమ్మల్ని మరిచిపోవడం జరగదు." అంది రాధ వేణువంక కృతజ్ఞతా పూర్వకంగా చూస్తూ.

"అయితే ఒక విధంగా మీ జీవిత పథం నిర్ణయం అయిపోయినట్లే. తరవాత ఏం చేద్దామనుకుంటున్నారు?"

"ఇంక చెయ్యడానికేముంది? అనుకూలంగావుంటే పైకి చదువుకోడానికి ప్రయత్నిస్తాను. లేకపోతే వున్నదానితోటే తృప్తిపడతాను. అదృష్టం బాగుంటే ఆ ఉద్యోగంలోనే కాస్త ప్రమోషను వస్తుంది. లేకపోయినా ఎవరైనా రూపాయలతోటి నా కొక్కదానికీ హాయిగా జరిగిపోతుంది. ఏమంటారు.

"ఎన్నాళ్ళని ఒంటరిగా గడుపుతారు. అన్ని విధాల మీ కనుకూలమైనవాడు మిమ్మల్ని వివాహం చేసుకోడానికి అంగీకరిస్తే, ఆవిధంగా జీవితంలో స్థిరపడిపోవడం ఉత్తమమేమో ఆలోచించండి."

రాధ ఎటో చూస్తూ, "ఇంక అదొక్కటే తక్కువ" అంది విషాదంగా నవ్వుతూ.

"ఏం అలా అనేస్తున్నారు?"

"నా కింక అలాంటి కోరిక లేదండి. మూడు సంవత్సరాల వైవాహిక జీవితంతోటే, ఇంక అలాంటి జీవితం అంటే విరక్తి పుట్టింది!!" అంది రాధ తలొంచుకుని, నిర్లిప్తంగా.

"జీవితం అన్నాక మంచీ, చెడూ, కష్టం, సుఖం అన్నీ ఉంటాయి. దురదృష్టవశాత్తు ఎక్కువ అనుభవించి ఉండవచ్చు. అంత మాత్రంచేత అన్ని సంసారాలు, అందరి దాంపత్యాలు అలాగే ఉంటాయనుకోవడం పొరబాటు. ఇప్పుడు కాకపోయినా, ఇంకా కొద్దిరోజులు ఇంకొంచెం ప్రశాంతంగా ఆలోచించండి."

"నాకింతవరకు అలాంటి ఆలోచనే రాలేదనుకోండి. అయినా మా లంజి చెప్పినట్లు చూస్తూ చూస్తూ ఇలాంటి దౌర్భాగ్యాన్ని ఎవరు నెత్తిమీద పెట్టుకుంటారు. అనుకూలంగావుంటే, అతనిలాగే నాకు దగ్గరగా రావడానికి ప్రయత్నిస్తారేకాని, నాతో జీవితం ముడి వేసుకోడానికి ఎవరు సిద్ధపడతారు? వెనకాల తల్లీ తండ్రీ వుండి ప్రయత్నిస్తే అలాంటివివాహాలు కూడ జరుగుతున్నాయి. లేదనను. కాని నాలాంటి అభాగ్యురాలికి ఆ అవకాశంలేదు. అసలు నేనెప్పుడూ ఆ విధంగా ఆలోచించలేదు. అలాంటి ఆశ

పెట్టుకోలేదు. ఏదో పార్వతి ధర్మమా అని ప్రశాంతంగా నా జీవితం గడిచి పోతేచాలు. అంతకన్న పెద్ద కోర్కెలేం లేవు నాకు'' అంది తలెత్తి వేణువంక చూస్తూ.

"అందరూ మా ఆంజనేయులులాంటి వాళ్లే ఉంటారనుకోవడం పొరబాటు. ఒక్క మనిషి ప్రవర్తనతో పురుషజాతినంతటినీ ద్వేషించడం న్యాయంకాదు.

పైగా వితంతువుని వివాహం చేసుకోవడమే ఒక దౌర్భాగ్యం అనుకోడం అంతకన్న సబబుకాదు. అనేక పరిస్థితులమీద, వ్యక్తిగత అభిప్రాయాలమీద ఆధారపడి అలాంటి వివాహాలు జరుగుతాయి. అందరి గొడవా మనకెందుకుగాని, మీ కభ్యంతరం లేకపోతే నేనే మీతో జీవితం పంచుకోవాలని కోరుకుంటున్నాను. మీ కంగీకారం అయితే నేనే వెళ్లి మీ అన్నయ్యని అడుగుతాను'' అన్నాడు వేణు ప్రేమగా రాధ కళ్లల్లోకి చూస్తూ.

ఆచూపులలోని కాంతిని భరించలేక రాధతల వంచుకుంది "మీక్కూడ నేనింత లోకువైపోతాననుకోలేదు మీరు అన్నంత మాత్రాన అలాంటి ప్రలోభంలో పడే అవివేకినికాదు. క్షమించండి."

అయినా నేనేదో పురుషజాతిమీదే ఒక దురభిప్రాయం ఏర్పరుచుకున్నానని, అది నిజంకాదని నిరూపించుకోడానికి ఆవేశంలో అనాలోచితంగా మీరిలామాట్లాడు తున్నారు. నేనేదో మాట వరసకి అన్నానే కాని, అందరూ అలాంటి వాళ్లనని నా ఉద్దేశ్యంకాదు మీరంటే నాకెంతో గౌరవమూ అభిమానమూ వున్నాయి అవి అలాగే నిలుపుకోడానికి ప్రయత్నిద్దాం మరింక వెళ్తాను'' అంటూ లేచి నిల బడింది.

"ఒక్కక్షణం వుండండి'' అంటూ వేణుకూడా లేచి నిలబడి, "నేనేమీ అనా లోచితంగానూ, ఆవేశంతోనూ అన్న మాటలు కావు. హృదయపూర్వకంగా చెప్తున్నాను. మీరు నాకోరిక మన్నించగలి గితే, నేనెంతో అదృష్టవంతుడిని. మీరు బాగా ఆలోచించుకుని నాకు సమాధానం చెప్పండి; రేపు మీకోసం ఎదురుచూస్తుం టాను. తప్పకుండా వస్తారుకదూ.'' అన్నాడు.

రాధ సమాధానం ఏమీచెప్పకుండా [illegible] మీద రాస్తూ నిల్చొంది.

"ప్లీజ్! అపార్థం చేసుకోకండి. నా మీద ఏమాత్రం గౌరవమున్నా ఇంటికెళ్ళి



ప్రశాంతంగా ఈవిషయం ఆలోచించుకోండి. ఒకవేళ నా ప్రతిపాదన మీకంగీకారంకాకపోయినా, కనీసం ఆసంగతి చెప్పడానికయినా రేపొకసారి రండి. తరువాతైనా మీరెక్కడున్నన్నాళ్ళూ మనం స్నేహితులుగా కలుసుకోడానికి మీకెలాంటి అభ్యంతరం వుండదనుకుంటాను. చెప్పండి, రేపు తప్పకుండా వస్తారుకదూ." ఆకంఠంలోని మార్దవానికి కట్టుబడిపోయిన రాధ ఒక్కసారి తలెత్తి చూసింది. క్షణం వారి చూపులు కలుసుకున్నాయి. ప్రశాంతమైన అతనిమొఖంలో, కళ్ళల్లో, చిరునవ్వులో ఎలాంటి మాలిన్యమూ లేని పవిత్రతే గోచరించింది. ఆక్షణంలో ఆమెలోని ప్రతి అణువు ఒక్కసారిగా మేల్కొని "ఒప్పుకో, ఒప్పుకో." అని ఉద్బోధించినట్లయింది. అప్రయత్నంగానే ఆభావం కళ్ళల్లో వ్యక్తం చేస్తూ తలూపింది.

* * *

మర్నాడు సాయంత్రం రాధని చూస్తూనే చిరునవ్వుతో పలకరించి, "ఏం నిశ్చయించుకున్నారు?" అంటూ సంభాషణ మొదలుపెట్టాడు వేణు.

"నా ఆలోచన ఎటూ తెగకుండా వుందండీ ఇలాంటి జీవితసమస్యల్ని ఒక్కరోజులో తేల్చుకోలేమేమో ననిపిస్తోంది. అయినా చూడండి, మీకిలాంటి ఊహ కలగడం నాకు చాల ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నావిషాదగాథంతా విన్నందువల్ల మీరు జాలిచేత నన్నుద్ధరించాలనే అభిమానంతోటి మీకలాంటి ఉద్దేశ్యం కలిగిందేమో.........."రాధ చెప్పేది పూర్తిచెయ్యనివ్వకుండానే వేణు అందుకున్నాడు.

"మీరు పొరపాటు పడుతున్నారు. మిమ్మల్ని ఉద్ధరించాలని–కాని, ఏదో ఆదర్శంకోసం కాని నేనీ నిశ్చయానికి రాలేదు. మిమ్మల్ని చూసిన క్షణంలోనే మీరంటే సద్భావం, అభిమానం నాలో కలిగాయి. మీపరిచయంకోసం నామనసూ తహతహలాడింది. ఆమొదటి రోజునే మనం విడిపోయేముందు నాలో ఎలాంటిభావాలు కలిగాయో చెప్తే మీరు నమ్మరు. మళ్లీ కలుసుకుంటాం కదా అని నిగ్రహించుకున్నాను.

నిరీక్షణ

మర్నాడు మీకథంతా విని, మీరు వితంతువని తెలుసుకున్న తరువాత కూడ, మీ సహచర్యంకోసం తహతహలాడేనే కాని, నా నిశ్చయం మారలేదు. మీ కన్నీటిగాథ నాలో మీపట్ల జాలీ సానుభూతి యినుమడింప జేసిన మాట యదార్థమేకాని, అదేనాప్రేమకి అంకురార్పణ చేసిందనేది మాత్రం నిజంకాదు. చెప్పండి మీకింకేమయినా అనుమానాలుంటే నన్నడిగి నివృత్తి చేసుకోండి కాని, నాపవిత్రమైన కోరికని మాత్రం శంకించకండి."

"మీకు నామీద అలాంటి అభిప్రాయం కలగడం నిజంగానా అదృష్టం. కాని వివాహవిషయంలో మీరే సర్వస్వతంత్రులు కారుగా. మిమ్మల్ని కనిపెంచిన తల్లి వున్నారు మీబాగోగులు చూస్తున్న అన్నయ్య వున్నారు. వారి అనుమతి లేకుండా మనం ఎలాంటి నిర్ణయానికి రావడం మంచిదికాదు అందరికీ అంగీకారమైతే, మా అన్నయ్యకేమంత అభ్యంతరం వుండదనుకుంటాను. తను అభ్యంతరపెట్టినా ఒప్పించగలననే ధైర్యం నాకుంది."

"అయితే మీ కంగీకారమేకదూ." అన్నాడు వేణు సంతృప్తి నిండిన కళ్లతో రాధవంక చూస్తూ.

"ఇంకమీరు ఆ 'మీరు' వదిలేయాలి." అంది రాధ సిగ్గుతో బరువెక్కిన కళ్లను వాల్చేస్తూ.

"అంగీకరించాం" అంటూ నిండుగా నవ్వాడు వేణు రాధకూడ ఆనవ్వులో శ్రుతి కలిపింది.

ఆక్షణంలోనే వారి పరిచయం ఎంతో వృద్ధిపొందినట్లు, అసలు ఆ అనుబంధం ఏనాటిదోఅన్న భావన కలిగాయి ఆయిద్దరిలో.

అంతలోనే రాధకళ్ళు చెమ్మగిల్లాయి కనుకొలుకుల నుండి అశ్రుకణాలు జాలువారి చెక్కిళ్లను తడిపేస్తూంటే చటుక్కున తల వంచుకుంది.

వేణు మృదువుగా ఆమె గడ్డం పట్టితల పైకెత్తి ఆకన్నీరొత్తుతూ, "ఎందుకు రాధా ఈ కన్నీరు?" అన్నాడు అంతకన్నా మృదువుగా, ఆప్యాయంగా ఆస్పర్శలో తనువూ మనస్సూ పులకరించి పోగా,

"కన్నీరుకాదు ఆనందాశ్రువులు." అంది అతిమెల్లిగా, "కారుచీకటి అలుముకున్న నాజీవితాన్ని, ఓ కాంతికిరణం తన వెలుగుతో నింపేస్తుందని నేను కలలో కూడ అనుకోలేదు."

"కలకాదు రాధా. ఇది నిజం. ఈనాడు కలిసిన ఈ చేతులు జీవితాంతం యిలా కలిసే వుంటాయి. సుఖాల్లో, కష్టాల్లో ఎప్పుడూ కూడ నీచేయి విడిచి పెట్టనని ప్రమాణం చేస్తున్నాను." అన్నాడు రాధ చేతిని తనచేతిలోకి తీసుకుంటూ.

"మీరు చాల సాహసం చేస్తున్నారేమో ననిపిస్తోంది. ముందు మీ అమ్మగారి అనుమతి, ఆశీర్వాదం మనకి ముఖ్యం వారి నెదిరించి నన్ను వివాహం చేసుకుని ఈ వృద్ధాప్యంలో వారికి మనశ్శాంతిలేకుండా చేయడం నా అభిమతంకాదు" అంది నెమ్మదిగా తన చేతిని వేణు చేతిలోంచి విడిపించుకుంటూ.

"మాఅమ్మ సంగతి నీకు తెలియదు రాధా. చిన్నప్పటినుండీ కూడ ఆవిడనే కోరిందేదీ కాదనలేదు పూర్వాచారపరాయణురాలైనా ప్రస్తుత పరిస్థితుల్ని, ముఖ్యంగా నామనస్సుని అర్థంచేసుకుని నాకోరిక మన్నిస్తుంది. అయినా నాది మాత్రం ఏమంత అనుచితమైన కోరిక? నీకాభయం ఏమీ అక్కర్లేదు ఆమె తప్పకుండా అనుమతిస్తుంది. ఇవాళే అమ్మకొక వుత్తరం వ్రాసేస్తాను." అన్నాడు వుత్సాహంగా.

"ఒద్దు. ఉత్తరంవల్ల పరిస్థితులన్నీ అవగాహన అయే అవకాశం వుండదు. మీరే స్వయంగా వెళ్లి చెప్తే బాగుంటుందేమో. చొరవ తీసుకుని మీకు సలహా యిస్తున్నందుకు మరేమీ అనుకోకండి"

"సలహా ఏమిటి? ఇవాళనుండి నన్నాజ్ఞాపించే హక్కు నీకిచ్చేస్తున్నాను. నువ్వు చెప్పిందే బాగుంది. కాని మరి, ఒక

ఒకటి రెండు నెలలదాకా శెలవు దొరకదేమో. ఏదో వంకతో ఆలస్యం చేస్తున్నానని మువ్వనన్న అపార్థం చేసుకోకుండా వుంటే చాలు."

"మీ మంచితనాన్ని, అభిమానాన్ని అనుమానించే మూర్ఖురాల్ని కాను."

"మరింక వెళ్ళొస్తా. చీకటిపడుతోంది."

"మరి నువ్వు రోజూ వస్తూండాలి. ఏవో వంకలు పెడితే నేనొప్పుకోను. అసలు నావ ఆలశ్యం అయిందంటే నిన్ను వెతుక్కుంటూ మీ యింటికే వచ్చేస్తాను." అన్నాడు చిలిపిగా రాధ కళ్ళల్లోకి చూస్తూ.

"సరే అంతపనిమాత్రం చేయకండి. కథ అడ్డం తిరగ్గలదు. ఈమాత్రం స్వేచ్ఛను కూడ అరికట్టేస్తుంది మా వదిన." అంది నవ్వుతూ. అంతలోనే గంభీరంగా మారి, "నేనిలా అన్నందుకు ఏమీ అనుకోకండి పరిస్థితులు మనకనుకూలంగా వుంటే అన్నయ్యని ఒప్పించడం ఏమంత కష్టం కాదు. అంతా సిద్ధం అయినాక వదిన ఒప్పుకోకపోయినా, నేనూ అన్నయ్యా లక్ష్యపెట్టం కాని మొదటే అందరి దృష్టిలో పడ్డం, వదినుండి పదిరకాలుగా మనల్ని విమర్శించడం ఎందుకని అమ్మగారు అంగీకరించిన నాడు నేనే స్వయంగా తీసుకెళ్ళి మిమ్మల్ని అన్నయ్యకి పరిచయం చేస్తాను." అంది లేస్తూ.

"నాకంతమాత్రం తెలియదా రాధా! అయినా నేను రేపటినుండే శెలవుకోసం ప్రయత్నిస్తాలే." అంటూ రాధ చెయ్యి ఆసరాగా తీసుకు లేచి నిలబడ్డాడు బయలుదేరడానికి.

* * *

"నాలుగు రోజులకోసారి వస్తానని చెప్పివెళ్ళావు. పది రోజులకిదాక గుర్తు వచ్చానా నేను?" — అంటూ నిష్ఠూర మాడింది పార్వతి రాధనిచూస్తూనే.

"ఏమిటో అశ్రద్ధ అయిపోయింది అన్నయ్యగారున్నారా? మీ అత్తగారువాళ్ళు ఎవరైనా వచ్చారా?" అంటూ పరుమంచం మీదే ఓ చివరగా కూర్చుంది రాధ.

"సరేలే. ఆయన కిన్నాళ్ళుండే తీరుబడికూడానా? నేననుకున్నట్లే పెళ్ళిగాం అందగానే బయలుదేరారు. రెండురోజులుండి వెళ్ళిపోయారు. నీ సంగతంతా చెప్పాను. తప్పకుండా సహాయం చేస్తానన్నారు. ఆ టీచరు ఉద్యోగం కాకపోయినా, ఇంకెక్కడయినా ప్రయత్నించి పెడతానన్నారు. అసలు ఆ రెండు రోజుల్లోను చూస్తావేమో పరిచయం చేద్దామనుకున్నాను."

"నీలాంటి స్నేహితురాలున్నందుకు నాకెంతో గర్వంగావుంది పార్వతి. నీ ఆయనది కూడ నీలాంటి హృదయమే కావడం మరీ అదృష్టం....."

"సరేకాని, కూతుర్ని చూసుకుని ఏమన్నారు?"

"ఏమంటారు. అచ్చంగా ఆయన పోలికేనట. అమ్మావాళ్ళు కాదన్నా ఆయన ఒప్పుకోవడంలేదు." అంది పార్వతి నిండుగా నవ్వుతూ.

అలవాటుగా ఏదో మాట్లాడుతోందే కాని, రాధ ఏదో ఆలోచిస్తూనేవుంది. వేణుగోపాలరావు సంగతి ఇప్పుడే చెప్పడమా, మానడమా అన్నది ఎంతకీ నిశ్చయించుకోలేకపోతోంది.


"ఏమిటా పరధ్యానం. అంతతీవ్రంగా ఆలోచించాల్సిన సమస్యేమొచ్చిందిప్పుడు? నీ క్కాబోయే ఉద్యోగాన్ని గురించా, [illegible] వాడుని గురించా లేక నీ అన్నయ్యా వదినలని గురించా. చెప్పు" అంది పార్వతి.

"ఈవారం రోజులనుండీ నీకు చెప్దామా వద్దా అని తెగ ఆలోచిస్తున్నాను. అసలు నీకు చెప్పి నీ సలహా తీసుకోవడం నాకు తోచలేదు. కాని నీలా చెప్పించేదే [illegible]. అంతా విని నిష్కపటంగా సలహాలివ్వాలి" అంది రాధ తలొంచుకుని.

"నీ మొహం చూస్తుంటే ఏదో తీవ్రమైన సమస్య అనిపిస్తోంది. అదేలాంటిదైనా సరే స్నేహితురాలిగా సలహా యిస్తాను కాని నిష్కపటంగా చెప్తావా? అసలు నీకా అనుమానం ఎందుకొచ్చింది? పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోక చెప్పు ఏమిటో త్వరగా." అంటూ తొందర పెట్టింది పార్వతి.

"ఏంలేదు. ఆనాడు చెప్పలేదా, డాక్టర్ వేణుగోపాలరావని — ఆయన్ని మొన్న కలుసుకుని చెప్పాను నాకు హైదరాబాదులో టీచరు ఉద్యోగం దొరకబోతోందని, [illegible] వెళ్ళగానే నాకు ఉత్తరం వ్రాస్తానని, కొన్ని రోజుల్లోనే [illegible] విడిచి వెళ్ళిపోతానని ......" తరువాతేం చెప్పాలో తోచక ఆలోచనలో పడింది, అప్పటికే జరిగింది ఊహించుకోగలిగిన పార్వతి.

"అంటే, నువ్వు రోజూ అతన్ని కలుసుకుంటున్నావన్నమాట" అంది. [illegible] మాదిరిగా ఉందనుకున్నా ఆమెకళ్ళు మాత్రం నవ్వుని దాచుకోలేకపోతున్నాయి



ఈ జవాబిస్తూ [illegible] చూస్తుంటూ, అయినా, ఆ అన్న ప్రశ్నకే [illegible] చెప్పు [illegible]" అంది [illegible]

ఒక నిముషం—రెండు నిముషాలు గడి చాయి. "ఇంతవరకూ చెప్పలేకపోయాను ఒకటి నేనే చెప్తాను. అతను నన్ను ప్రేమిం చాడు అప్పుడు?" అంది పార్వతి నిశ్శ బ్దాన్ని భంగంచేస్తూ.

రాధ కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. ప్రేమతో కూడిన మధురభావాలు వెనకతో ప్రతిబింబించకుండా దాచుకో డానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ, "ఆ ప్రేమించడంకాదు నా కష్టంతరం లేకపోతే నన్ను వివాహం చేసుకుంటానన్నారు" అంది.

"మరి ఆ రెండింటికీ తేడా ఏమిటి?"

"ఆలోచిస్తే వుంది మా అంతరంగం తెలిస్తే అందరూ కనిపించిన [illegible] [illegible] ప్రేమించాను. ఆ అమ్మాయిని కావాలి అనుకుంటే ఆ ప్రేమ వివాహం [illegible] భయంతో వణుకుతుంది."

"ఎలా కాదా. నువ్వు చెప్పదలచుకున్నది నా కర్థమైంది. [illegible] [illegible] [illegible]. [illegible]. [illegible] ఉద్యోగంలో వున్నారు. [illegible] [illegible] నువ్వు [illegible] [illegible] [illegible]. నీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. నీ [illegible] [illegible] [illegible] [illegible] వివాహం [illegible] [illegible] [illegible], నువ్వు —నా అదృష్ట [illegible] [illegible]. కాని...."

"నీ భయం నా కర్థమయింది. ఆయనే స్వయంగా [illegible] [illegible] [illegible] [illegible], కాని వాళ్ళ అమ్మగారి అంగీకారం [illegible] [illegible]. నేను [illegible] [illegible] ఒప్పించి అలా [illegible] నేను [illegible] ఆవిడగారు అనుమతించకపోవి, [illegible] వివాహానికి [illegible]

నిరీక్షణ

జరిగితే వయుగుంతో తాను [illegible]! [illegible] [illegible] ఉన్నాయి ప్రశ్నిస్తారు వాళ్ళమ్మగారికి. కాని ఎలాంటి నిశ్చయాలు ఉత్తరాలతో కంటే, వెళ్ళి నిజ లంగా చెపితేనే బాగుంటుందని చెప్పాను. నేను మాటకుని సెలవు దొరకగానే వెళ్ళి వస్తానన్నారు. ఆవిడ యిష్టపడతారో లేదోనని నాకు భయంగావుంది. అయినా ఏమిటో నా జీవితపు భవిష్యత్తుని గురించిన బెంగ లేదు నువ్వు నీ మాటయినా నా జీవి తానికి ఉంటాయి అనే ధైర్యమే నాకు లేదు"

"[illegible]"

"ఆయనమాత్రం వాళ్ళమ్మగారు అంగీక రిస్తారనే నమ్మకంగా చెప్తున్నారు. చిన్నప్పటి నుంచీ ఎంతో గారంగా పెంచింది తల్లి. తన మాట ఏదీ ఆవిడ కాదనదని ఆయన విశ్వాసం. ఎందుకో నాకూ ఆయన మాటల్లోనే విశ్వాసం కలుగు తుంటుంది."

"[illegible] సంతోషం బాధా అనుభవిస్తు న్నారాయనన్న స్త్రీ హృదయం నన్ను వెన్నెముక ప్రయత్నించి నువ్వు జీవితంలో బాధ స్త్రీ [illegible] [illegible] అనుకున్నాం నేను [illegible] అమ్మమ్మగారూ. అయితే ఎవరి ప్రయత్నం అక్కర్లేకుండానే ఇలాంటి [illegible] [illegible] [illegible] [illegible] అదృష్టం. ఈ వివాహం జరిగి మీరు [illegible] [illegible] ఉండాలని నేను [illegible] ప్రార్థిస్తా" అని కొంచెం ఆగి, "అంతే నే [illegible] [illegible] నీ సంగతి తెలుస్తుం టుంటారా?" అంది.

"అలా చెప్పగలను పార్వతి. ఆయనకు [illegible] [illegible], [illegible], రావాలి. సెలవు [illegible] కొంత [illegible] [illegible] పడుతుందిగా! అయినా నేను వ్రాయనా ఏమిటి నేను! మనస్ఫూర్తిగా [illegible] నిశ్చయం [illegible] [illegible], ఆ [illegible] చెప్పడం [illegible] చేయను. [illegible] [illegible] ఒకవేళ [illegible] [illegible] సందిగ్ధంగా ఉన్నానలే, నేను వచ్చి జాయిన్ అయిపోతాను. అంతగా అయితే అప్పుడే ఉద్యోగం మానేయవచ్చు.

నే [illegible] [illegible] [illegible] [illegible]!

[illegible] [illegible] [illegible]"

"[illegible] [illegible] మధ్య [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాటలే నా కోరిక. మాదు నిండ [illegible] ఉంటారా మన ఆలోచనలు. కోరికలూను. [illegible] నీ [illegible] ఆ చిన్న ఉద్యోగం అయినా దొరికితే చాలునని, అది [illegible] [illegible] ప్రయత్నం చేయా లి ఉండేది. ఇప్పుడేమో, [illegible] [illegible] వాళ్ళ అమ్మగారిని ఒప్పించగలగాలి, నువ్వు [illegible] [illegible] కోరిక. [illegible] [illegible] [illegible] [illegible] తోలేక."

"[illegible] పార్వతీ, నా అదృష్టంతోనే నాకు [illegible] [illegible]. [illegible] నేను అదృష్టవంతురాలినే అయితే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?"

"[illegible]. [illegible], [illegible] [illegible] [illegible] [illegible] ఏమిటి? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]......

అది [illegible], నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎలా [illegible] [illegible]. [illegible] అంటావా, ఎలా ఉంటాను [illegible] [illegible] అందగాడే అనుకుంటాలే!" అంది [illegible] రాధ కళ్ళల్లోకి చూస్తూ.

రాధ కళ్ళలు నీళ్ళతో [illegible] [illegible]. ఆ [illegible] [illegible] [illegible] లేని ఆనందం [illegible] [illegible] [illegible] క్షణం. [illegible] [illegible] భయం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"[illegible] [illegible] [illegible] భయా [illegible] పార్వతీ. [illegible] అదృష్టవంతురాలివి [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]?"

"[illegible] [illegible] జరుగుతుంది [illegible] [illegible] [illegible] [illegible] భయాలో [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]

[illegible]

(సశేషం)



నా
చర్మసౌందర్యం
కోసం లక్స్
నాకు ప్రీతి
అన్నది జమున
LUX
TOILET SOAP
లక్స్ టాయిలెట్ సబ్బు
సినిమా తారలకు సౌందర్యమునిచ్చే

వైజ్ఞానిక గాథావళి-58.
—డాల్టన్—

పరమాణు భారము

(1) 2 పరిమాణాల హైడ్రోజను + 1 పరిమాణం ఆక్సిజను = 2 పరిమాణాల నీటి ఆవిరి

(2) 2 పరిమాణాల హైడ్రోజను + 1 పరిమాణం ఆక్సిజను = 2 పరిమాణాల నీటి ఆవిరి

పరమాణువులు కంటికి అగపడవు. అయినా వాటిని తూకము వేశారు వైజ్ఞానికులు. ఈ కథ వైజ్ఞానికుల అసాధారణ మేధస్సుకీ నిష్కామ కర్మకీ అకుంఠిత దీక్షకీ చక్కని ఉదాహరణము.

పాదరసాన్ని చిన్న చిన్న రవ్వలుగా విడదీస్తూ పోతే మనకు తెలిసిన సాధనాలతో విడదీయలేనంత చిన్న రవ్వ ఏర్పడుతుంది. ఈ చిన్న రవ్వ కూడా ఎన్నో పాదరసపు అణువులవల్ల ఏర్పడుతుంది అన్నారు. అణువు అంటే, ఒక పదార్థపు గుణములన్నిటినీ నిలుపుకో గలిగిన కనీసపు రవ్వ అన్నారు. నీరూ, సున్నము, రససింధూరమూ వంటి సంయోగముల (Compounds) అణువులు మళ్లీ వేర్వేరు మూల (Elementary) పదార్థాల పరమాణువులు చేరి ఏర్పడుతున్నాయి అన్నారు. కనుక సృష్టిలో కొన్ని రకాల పరమాణువు లున్నాయనీ, మూలకముల ఈ పరమాణువులు చేరడముతో సంయోగముల అణువులు ఏర్పడతాయని అన్నారు. ఇది పునాది.

డాల్టను పరమాణువాద మంటూ ఒక వాదము లేవదీసి, 'రాసాయనిక సంయోగము నిండుగా ఉన్న పరమాణువులకే జరుగుతుంది గాని పరమాణు వన్నది మరి ముక్క అవదు' అన్నాడు. 1808 లో గేలుసాక్కు "రెండు వాయువులు సంయోగించి మూడో వాయువు ఏర్పడడముతో సంయోగించే వాయువుల పరిమాణాలు సరళ నిష్పత్తులలో ఉంటాయ'ని స్థిరీకరించాడు. ఒక పరిమాణము హైడ్రోజనూ ఒక పరిమాణము క్లోరీనూ చేరి రెండు పరిమాణాల హైడ్రోజన్ క్లోరైడు వాయువు ఏర్పడుతుంది. ఒక పరిమాణము ఆక్సిజనుతో రెండు పరిమాణాల హైడ్రోజను చేరి రెండు పరిమాణాల నీటి ఆవిరి ఏర్పడుతోంది. ఇలా ఒకటీ—ఒకటీ, ఒకటీ—మూడూ, రెండూ—ఒకటీ, పరిమాణాల వాయువులు చేరి సంయోగాలు ఏర్పడుతున్నాయి. దీనిని గమనించి బెర్జీలియను అన్నాడు: "సమాన పరిమాణము (పీడనమూ ఉష్ణతా కూడా సమానములుగానే) గల వాయువులలో పరమాణువుల సంఖ్య సమానమే" అని. కనపడే వాయు పరిమాణాలలో కనపడని పరమాణు సంఖ్యలు సమానముగానే ఉంటాయి అన్న ఊహ అద్భుతము కాదా? ఈ ఊహ పరమాణువుల తారతమ్య భారాలు తెలుసుకోడానికి దారి చేస్తోంది. కొంత పరిమాణముగల ఆక్సిజనూ, అంతే పరిమాణముగల హైడ్రోజనూ తూచామనుకోండి. అదిదీనికి పదహారు రెట్లు ఎక్కువ బరువనుకోండి. దీనిలోనూ దానిలోనూ పరమాణువులు సమాన సంఖ్యలో ఉంటే, ఆ పరిమాణాల బరువుల నిష్పత్తి (Ratio) ఆ పరమాణువుల బరువుల నిష్పత్తే కదా? హైడ్రోజను పరమాణువు బరువు ఒకటనుకుంటే ఆక్సిజను పరమాణువు బరువు 16 అవుతుంది. సమాన పరిమాణాల వాయువుల్ని తూచేస్తే ఆ వాయువు పరమాణువుల బరువులు హైడ్రోజనుకి ఎన్నిరెట్లో తెలిసిపోతోంది.


అయితే ఇక్కడ ఒక చిక్కు దాపురించింది. ఒక పరిమాణము ఆక్సిజనూ, రెండు రెట్లు హైడ్రోజనూ చేరి రెండు పరిమాణాల నీటి ఆవిరే అవుతున్నది. అంటే మూడు పరమాణువుల ఆక్సిజనూ, రెండు మూళ్లు హైడ్రోజనూ చేరి రెండు మూళ్ల అణువుల నీటి ఆవిరి ఏర్పడుతోంది అనాలి. ఒక్కొక్క పరిమాణానికి మూడు నీటి ఆవిరి అణువులూ, ఒక్కొక్క నీటిఆవిరి అణువులో ఒక హైడ్రోజను పరమాణువూ, సగము ఆక్సిజను అణువూ ఉంటాయని అనవలసి వస్తోంది మూడుకి బదులు నాలుగు అనుకుంటే 1 వ పటములోలాగా ఉంటుంది. ఇది తప్పు పరమాణువు ముక్క అవదుగదా?

ఈ చిక్కు విప్పడానికి ఎవగేడ్రో బుర్ర చించుకున్నాడు. చివరికి బెర్జీలియను చెప్పిన దానిని కొంచెము మార్చాడు. దానితో ప్రౌస్టు, డాల్టను, గేలుసాక్కు, బెర్జీలియసుల తపస్సు ఎవగేడ్రో తపస్సుతో చేరి ఫలించింది. ఎవగేడ్రో అన్నదిదీ: "అణువులలో రెండుగానీ, మూడుగానీ ఎక్కువగానీ పరమాణువులుంటాయి. సమాన పరిమాణాల వాయువులలో సమాన సంఖ్యలలో ఉండేవి (పరమాణువులుకావు) అణువులు" ఎవగేడ్రో చెప్పినట్లుగా అయితే జరిగేది 2వ పటములోలాగా ఉంటుంది. పరిమాణాలూ సరిపోయినాయీ, పరమాణువులూ— అణువులూ సంఖ్యలూ సరిపోయినాయి.

"సమానపరిమాణాల వాయువులలో అణువుల సంఖ్య సమానము" అని తేల్చాడు ఎవగేడ్రో. కనక వాయువుల తారతమ్య గరిమ (Relative Dentity) వాటి అణువుల తారతమ్య గరిమ అవుతుంది అన్న మాట. ప్రతివాయువుకీ ఇది కనుకున్నారు. హైడ్రోజను పరమాణువు బరువు ఒకటి

అని, హైడ్రోజను అణువులో రెండు పరమాణువులున్నాయి కనక దాని అణుభారము (Molecular weight) రెండు అని అన్నారు. ఈ లెక్కని తక్కిన మూల పదార్థాల అణుభారాలు లెక్కవేశారు.

ఇంక పరమాణుభారాలు తేలాలి. ఒక మూలకము నాలుగైదు సంయోగాలలో ఉన్నదనుకోండి. ఆ నాలుగు సంయోగాల అణుభారాలలోనూ ఆ మూలకము ఎంతఎంతేసి బరువులది ఉన్నదో లెక్కగట్టేరు. వీటిలో అన్నిటి కంటె తక్కువ బరువున్నది 'పరమాణు భారము' అని వూహించారు. ఇలాగ లెక్కగట్టేరు తెలిసిన పరమాణువుల పరమాణు భారాన్ని. హైడ్రోజను పరమాణుభారము 1 అనుకుంటే, ఆక్సిజను 16, హీలియము 4, క్లోరీను 35 55, యురేనియము 238, ఇలాగ ప్రీస్టుగాని, డాల్టనుగాని గైలజాక్కుగాని పరమాణుభారాలు తేల్చుదామనే ఉద్దేశముతో చేయలేదు పరిశోధన. వారందరి పరిశోధనల సూచనా అనుసరించాడు బెర్జిలియసు. అతనికి అదృష్టవశాత్తు కలిసి రాలేదనలేము. వారి పరిశోధనలన్నిటి మెట్టుని సూచించాడు బెర్జిలియసు. దానిని నిర్దుష్టంగా వర్దేడు ఏవగ్రేడో. అతని పరిశోధనని ఉపయోగించి పరమాణుభారాన్ని లెక్కలువేశారు ఇతరులు. పరమాణుభారాన్ని విశిష్ట ఉష్ణము (Specific Heat) తో హెచ్చవేస్తే, 6.9 అన్న సంఖ్యవస్తుందని చూసుకోమన్నారు డ్యూలాంగ్ పెటిట్‌లు. "నరవర నీచే నాచే" అన్నట్టు అరుగురి శ్రమకు ఫలితంగా పరమాణుతూకము జరిగింది. ●





మౌల్వీ నసీరుద్దీన్ చిన్నతనంలో డబ్బుకి చాలా కటకట పడేవాడు. అటువంటి సమయంలో ఎవరో ఒక కొత్త వ్యక్తి అతని ఇంటికి వచ్చి, రహస్యంగా ఇల్లా అన్నాడు

"నువ్వు నాకో సాయం చెయ్యాలి. దాని వల్ల నీకూ లాభమే ...."

"ఏమిటో చెప్పు నాకు చేతనయితే .."

"చాలా సులభం—నువ్వు కాజీ దగ్గర నా పక్షాన సాక్ష్యం ఇవ్వాలి."

"అసలు నువ్వు ఎవరో తెలియందే సాక్ష్యం ఏమని ఇస్తాను ? అసలు సంగతి ఏమిటో ?..."

"చెప్తున్నాగా ఒక వ్యక్తి నా దగ్గర వంద బస్తాల గోధుమలు తీసుకుని తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదు చేయబోతున్నాను. అది నిజమేనని నువ్వు సాక్ష్యం చెప్పాలి. నీ కష్టం నేను ఉంచుకోను. పది దీనారాలిస్తాను"

నసీరుద్దీన్ ఆ వ్యక్తిని పరకాయించి చూచాడు.

"అబ్బే ! పది దీనారాలు మరీ తక్కువ. పాతిక యిస్తే వచ్చి సాక్ష్యం యిస్తాను." అన్నాడు.

ఇద్దరూ చాలాసేపు గుంజాటన పడ్డారు. పదిహేను కన్న ఎక్కువ ఇవ్వనన్నాడు అవతలి వ్యక్తి. విధిలేక ఒప్పుకున్నాడు నసీరుద్దీన్.

కాజీ ముందు ఫిర్యాదినీ, తరువాత ముద్దాయినీ కొన్ని ప్రశ్నలు వేశాడు. తరువాత నసీరుద్దీన్‌ని పిలిచాడు.

"ఏమయ్యా ! నువ్వేనా సాక్షివి ?"

"చిత్తం."

"నువ్వు నీ కళ్ళారా చూశావా ?"


"చిత్తం."

"ఏం చూశావో చెప్పు."

"వంద బస్తాల జొన్నలు తీసుకోవడం చూశాను."

"అతడు గోధుమలు అంటాడు. నువ్వు జొన్నలు అంటావేం ?"

"నువ్వు పదిహేను దీనారాలకు జొన్నలు అనక గోధుమలు అని నేను అనకేం?" అన్నాడు నసీరుద్దీన్. ●



ఒకనాడు ఒక వ్యక్తి మౌల్వీ నసీరుద్దీన్ దగ్గరకు ఆదుర్దాగా వచ్చాడు. ఆ వ్యక్తి ఉంటున్న వీధిలో ఒక పెద్ద జాగిలం తిరుగుతూ ఉంటుందిట. దానిని చూస్తే అతనికి మహా పెద్ద భయం. రాత్రి పడితే ఇక వీధిలో అడుగుపెట్టడానికి సాధ్యం కావడం లేదు.

"అయ్యా ! మౌల్వీగారూ ! అరబ్బీ భాషలో ఏదో మంత్రం ఉందని విన్నాను. అది చదివితే ఎల్లాంటి కుక్కలైనా నోరు మూసేసుకుని పారిపోతా యంటారు. అది కాస్త నాకు నేర్పండి. మీకు పుణ్యం ఉంటుంది." అని ప్రతిమాలేడు.

మౌల్వీ అతనికి ఇల్లా సలహా యిచ్చేడు

"మీ వీధి కుక్కకి అరబ్బీ భాష వచ్చునో రాదో. ఎందుకైనా మంచిది ఒక దుడ్డుకర్ర చేతబట్టుకుని తిరుగుతూ ఉండండి." ●

చివరకు మిగిలింది!

యామిని



ఏం! మారిగాడు బండెక్కిందంట్రా రమ్మనరా యెదవని! బండి కదలిపోతంది!"

"బటాణీలు! బటాణీలు! కాలక్షేపం బటాణీలు! రైలు దిగేదాకా టైంపాస్ బటాణీలు!" ....

"ఆ పెట్టెమీద పెట్టవోయ్ ఫరవా లేదూ!"......

"ఇక్కడొకాయన కూర్చున్నారండీ! కాఫీ త్రాగటానికని వెళ్లేరు..."

"దానిమీద కూర్చోకండి! అందులో గాజుసామానుంది."....

"ఏమిటయ్యా! కళ్లు కనబడటంలా? కాలు పచ్చడయేలా తొక్కేవ్!"....

'కెర్!' మని చంటిపిల్ల ఏడుపు. 'ఉష్!' అని వెంటనే వోదార్పు.

మరుక్షణంలో చెవులు చిల్లులు పడే టట్లు రాక్షసికూత. దానికి సమాధా నంగా తాళయుక్తంగా ఇంజను బయలు దేరిన చప్పుడు.

ఇన్ని శబ్దాల్లో కూడా పరధ్యాన్నంగా కూర్చున్న రావుగారు, సీటు క్రిందకు ఎవరో త్రోసిన కావిడిబద్ద చివరుండకు గుద్దుకొని "అమ్మా!" అని బాధగా మూలుగుతూ తలపటు తిప్పేరు త్రోసిన ఆసామీ ఆయన బాధను గుర్తించ కుండానే సీటు చివర కూర్చొని తలపాగా కొనతో ముఖం తుడుచుకుంటున్నాడు. తిరిగి రావుగారు తల బయటకు త్రిప్పేరు, కిటికీలోంచి. బండి గోదావరి బ్రిడ్జి మీదకు దొర్లింది.

సమాంతరంగా ఉన్న ఎలక్ట్రిక్ తీగెల మధ్య నుంచి పోలికలులేని వికృతమైన కద లికలతో విజృంభించిన ప్రకృతిశక్తిలా పర వళ్లు తొక్కుతూ పరుగెడుతూ కనబడు తూంది గోదావరి. ప్రళయసంగీతంలా ఘోషిస్తూంది ప్రవాహం బ్రిడ్జి అడ్డు వచ్చిందనే కోపావేశంతో. చుట్టుకుంటూన్న సుడుల మధ్య ఏర్పడిన ఎత్తు పల్లాల్లో వూగుతున్నాయి తెల్లని నురుగులు ఆశ లకూ అనుభవాలకూ మధ్య వూగుతున్న దైవోపహతుడి మనస్సులా. బ్రిడ్జిమీద రైలుబండి నెలలు నిండిన బాలింతలా నడవలేనట్లుగా నడుస్తూంది. వాకెం తొక్కితే అన్నట్టు వో తీగెమీద నుంచి మరో

తిరిగిమీది కెగిరి క్షణకాలంలో దూర మైంది చిన్న పిచ్చుక. తదేకంగా అలాగే చూస్తూంటే కళ్ళు తిరుగుతూన్నట్లని పించింది. తలెత్తి కళ్ళజోడు తీసి ముందుకు చూసేరు రావుగారు. కంట్లో బొగ్గు పడింది. ఖంగారుగా తల లోపలకు తీసుకో బోతుంటే కళ్ళజోడు జారి గోదావరిలో పడినంత పని అయింది. అతి కష్టంమీద దాన్ని పట్టుకొని తల లోపలకు తీసు కున్నారు రావుగారు.

కండువా కొసతో కంట్లో నలుసుతీసి, తిరిగి కళ్ళజోడు పెట్టుకొని సంచిలోంచి పేపరు తీశారు రావుగారు. సందడిగా ఉన్న రకరకాల శబ్దాలు ఆయన చెవిలో పడు తూనే ఉన్నాయి.

"అమ్మాయ్ ! నిన్నెక్కడో చూసిన ట్లుంది. మీది అమలాపురం కదూ !" ఒక ముసలి పురుషకంఠం.

"అవునండి !" ఒక సన్నని స్త్రీకంఠం ఎదురుగానే.

"నువ్వా......"

"వెంకట్రామశాస్త్రిగారమ్మాయినండి !"

"ఆఁ! అదే అనుకుంటున్నాను ఎక్కడో చూసినట్లుందేమిట్రా అని !"

"అమలాపురం ! వెంకట్రామశాస్త్రిగా రమ్మాయి !" రావుగారి మెదడులో ఒక్క మెరుపు మెరిసింది. "ఆమేనా ? సీతామహా లక్ష్మేనా ?" ఒక్కసారి పేపరు అడ్డు తీసి చూసేరు రావుగారు ఎదురుసీట్లో ఉన్న ఆ స్త్రీని.

"ప్రకాశం ! నా ఒళ్ళో కూర్చుందు గాని ఇటు రా ! తాతగా రక్కడ కూర్చుం టారు !" అంటోందామె. ప్రక్కనున్న పదేళ్ళ పిల్లవాడు లేచేడు.

"కూర్చోనీయ్యమ్మాయ్! ఇలా నుంచుం టాలే కొంచెంసేపు !" అన్నారు నిలబడిన ము లాయన.

"ఫరవాలేదు కూర్చోండి !" అందామె కొంచెం కిటికీవైపుకు సర్దుకొని. ముస లాయన కూర్చున్నారు.

రావుగారు ఆశ్చర్యంతో గుడ్లప్పగించి అలాగే చూస్తున్నారు మంత్రముగ్ధుడిలా. ఎంత మారిపోయింది సీతామహాలక్ష్మి ! అయినా రావుగారి ఆలోచనల పొరల వెనుక మాసిపోయిన పాతికేళ్ళ ముందునాటి ఆమె రూపం ఇంకా తొంగిచూస్తూంది అమెలో. ఎంత సౌందర్యవతి సీతామహా లక్ష్మి ! ఎంత ఆశ్చర్యంగా ఉంది! పాతి కేళ్ళ తరువాత ఎంత వింత కలయిక !

* * *

ముదురు ఆకుపచ్చ సిల్కు పరికిణీ, అదే రంగు వోణీ, గులాబిరంగు రవికెలో ముస్తా బయి, తల్లి పాదిని పట్టుకొని తీసుకొస్తూంటే గోముగా నడుస్తూ వచ్చి, కొత్త తాటాకు చాపమీద పెద్దల మధ్య కూర్చుంటూనే రామమోహనరావు హృదయంలో కూర్చుండి పోయింది సీతామహాలక్ష్మి. చాప గోరిం టాకు వ్రేళ్ళతో సన్నగా చీరుతూంటే "నీపే రేమిటమ్మా !" అన్నారు రాఘవయ్య గారు.

"సీతామహాలక్ష్మి" అని ఒకసారి ఓర కంటితో పైకి చూసి తల దించేసింది.

అందరూ అందంగా ఉంటుందని చెప్పినా ఇంత అందంగా ఉంటుందని ఊహించ లేకపోయినందుకు - మనసు చిన్నబోతుంటే కంగ్రాచ్యులేట్ చేసుకున్నాడు రామమోహన రావు తనను తనే. అతని కళ్ళు తప్ప మిగి లిన ఇంద్రియాలు పనిచేయడం మాని వేశాయి ఆమె కళ్ళముందు కూర్చున్నంత సేపూ ఆమె ముఖంలోని సిగ్గు దొంతరలు నేరుగా అతని గుండెల్లోకి దొర్లిపోతూంటే సన్నగా కాటుక దిద్దిన అత్యంత సుందర మైన ఆమె నేత్రాలు బెదురు చూపులతో మిలమిల లాడుతూంటే, నలుగురూ మాట్లాడే మాటలకు చిరునవ్వుతో సాగు తూన్న ఎర్రని పెదవులను ఆమె ముని పళ్ళతో నొక్కిపడుతూంటే, రామ మోహనరావు పరిసరాలు పూర్తిగా మరచి పోయాడు ఆమె తిరిగి లేచి వెడుతూంటే మెరుపుతీగెలా కదులుతూన్న ఆమె సన్నని నడుము, పిరుదులమీద నాట్యం చేస్తున్న పొడవైన జడ చివరి కుచ్చులు, మీ ఆయన్ని చూసేనా అని ఎవరో అంటే సిగ్గుతో కూడిన కోపంతో పెట్టిన బుంగమూతి అతని హృదయఫలకంపై మాయని చిత్రాలై నిలచేయి. తండ్రి భుజంమీద చేయి వేసేవరకూ రామమోహనరావు ఈ ప్రపంచంలోకి రాలేదు.

ఆరోజు ఇంటికివచ్చి రాత్రి తొందరగా భోజనంచేసి వీధిలో నులకమంచం వేసు కొని పడుక్కున్నాడు రామమోహనరావు.

చంద్రుడు చెట్లమీదుగా పైకి లేచాడు. మేలిముసుగుల్లా తెల్లని, తెల్లని మబ్బులు చంద్రుడు మీదుగా పోతున్నాయి గోదారిమీంచివీస్తున్న చల్లని గాలి వంటికి గంధాన్ని పూస్తూన్నట్లుగా ఉంది. నిశ్శబ్దమైన రాత్రి ప్రకృతికన్య ప్రశాంతమైన సుషుప్తిలా ఉంది.

రామమోహనరావు మనస్సు స్వేచ్ఛగా భావి జీవితపు ఊహాపథాల్లో విహరించ సాగింది.

సీతామహాలక్ష్మితో అతని నిత్యకృత్యా లన్నీ చిత్రాల్లా మనస్సుముందు మెదిలేయి. ఆమె భంగిమలు అసాధారణ సుందర చిత్రాలు. ఆమె భార్య, తాను భర్త. ఆమె సోయగాలన్నీ తనవే. వెన్నెల రాత్రులు. ఏక మయ్యే మనసులు. వెచ్చని కౌగిళ్ళు. పేసు కునే మమతలు. విడలేని కలయికలు. ఎంత మధురం ! ఎంత హాయి ! దేవుడా నే నెంత అదృష్టవంతుణ్ణి !" తీయని ఆలోచనలతో ఇటూ అటూ దొర్లుతూంటే అతనికి తెలియ కుండానే అతని కనురెప్పలు మూసుకున్నాయి.

* * *

ఆతరువాత ఏమయింది ? రావుగారి మనస్సు తరువాత ఆలోచించడానికి భయ పడింది హృదయమంతా కమ్ముకొంటూన్న చీకటిని బలవంతంగా తొలగించి రావు గారు సీతామహాలక్ష్మివైపు చూశారు.

"వీడు మా రెండోవాడు." అంటూం దామె పిల్లవాడి తలపై చేయివేసి ముస లాయన ముఖంలోకి చూస్తూ. అప్పటి వరకూ వారు మాట్లాడుకొన్న కొన్ని మాటలు రావుగారి మెదడు చేరలేదు.

"పెద్దాడేం చేస్తున్నాడు ?" ముస లాయన ప్రశ్నించేరు.

"హైదరాబాదులో ఇంజనీరుగా పని చేస్తున్నాడు ఆయనకూడా అక్కడే ఉన్నారు. ఉత్తరం మీద ఉత్తరం వ్రాస్తే చూసి వద్దామని వెడుతున్నాను "

"మీ అమ్మాయిని తీసుకెళ్ళటం లేదేం ?

"ఊరికేనే ! ఈ మధ్యనే జబ్బుపడి లేచింది. ఇప్పుడే ఊళ్ళన్నీ తిప్పడం ఎందు

చివరకు మిగిలింది!

కని మావాళ్ళింటి దగ్గరే ఉంచేసేను. మీా రెందాకా వెడుతున్నారు ?"

"ఏలూరమ్మా! మా అమ్మాయి ఇప్పటికి పది లంఖణాలుట! ఇన్నాళ్ళూ ఖాళీలేక వెళ్ళ లేదు ఇప్పుడు తప్పక ... ఏం రోగాలో తల్లీ! దాని బ్రతుకంతా వాటితోనే పరిపో తూంది."

వారి సంభాషణ ఆగిపోయింది రావుగా రామెను నఖశిఖపర్యంతం చూసే రొక్కసారి. గులాబిరంగు చీర, నల్లని రైక. వయసు మీారినా ఆయన కళ్ళకు ఆమె అసమాన సౌందర్యవతిగా కనబడుతూంది. ఆమె తల త్రిప్పి దూరంగా బయటకు చూస్తూంది.

ఎర్రని పెదిరెండలు ఆమె ఎర్రని బుగ్గ లపై పడి వింతగా ప్రకాశిస్తున్నాయి. విసు రుగా వస్తూన్న గాలికి చెదిరిన ముంగురులు ఎర్రని కుంకుమమీాద నాట్యం చేస్తున్నాయి. తెల్లని పొడవైన ఆమె మెడమీాద నుంచి క్రిందికి పారించేరు రావుగారు చూపులు. ఉన్నతమైన ఆమె హృదయానికి బిగు వుగా చుట్టుకున్న పైటలోంచి మాంగ ల్యము ఇరుకుగా తొంగిచూస్తూంది రావు గారిని వారిస్తున్నట్లుగా.

ఆమె రావుగారి చూపును గమనించిన ట్లుంది, పైట సర్దుకొని ఒకసారి పిల్ల వాడిని ఇంకా దగ్గరకు తీసుకొని తిరిగి తల త్రిప్పింది.

"అమ్మా ! ఇక్కడ ఎంతలోతుంటుందే!' అంటున్నాడు ఆ పిల్లవాడు క్రింద గోదావరి లోకి చూస్తూ.

"అమ్మో ! అలా చూడకూడదు. కళ్ళు తిరుగుతాయి" అందామె అతని ముఖం తన వైపు తిప్పుకొని,

ఆమె తిరిగి తనవైపు చూసేటప్పటికి రావుగారు తడబడి తల పేపరులో దూర్చేరు. మరో రెండు నిముషాలకు గమనించేరాయన చేతిలో పేపరు తల్లక్రిందులుగా మారినట్లు. అదెలా జరిగిందో ఆయనకే ఆశ్చర్యం కలి గించింది. ఎవరైనా చూస్తున్నారేమో అని ఇటు అటూ చూసి పేపరు సరిగా సర్దు కున్నా రాయన.

వింత వర్షమనుకున్నా రావుగారి మనస్సు ఆ రాత్రిమీాదికేపోతూంది అతి సుందరమైన మైన ఆయన జీవిత చిత్రంమీాద మసి పూసిన ఆ రాత్రి—ఆయన భవిష్యత్తును విషాదభరితంగా శిలాక్షరాలతో లిఖించిన ఆ కాళరాత్రి ఆయన కళ్ళముందుకు వచ్చి నిలబడుతూంది. అన్నివిధాలుగానూ జీవి తంలో వోడిపోయిన ఆయనకు ఆ స్మృతుల వల్ల, మారని ఆ గతానుభవాలవల్ల మనసు మరింత క్రుంగిపోవడం కాని మరే ప్రయో జనమూలేదు అయినా ఆ అనుభవాల ఛాయలు తప్ప మరేదీ మిగలని ఆయనకు ఆమెను చూడగానే గడచిన క్షణాలన్నీ ముందుకు వస్తున్నాయి.

* * *

రామమోహనరావు కళ్ళు విప్పి చూసేడు.

కటికచీకటి గోదారిమీాద నుంచి ఈదురు గాలి వీస్తూంది నల్లని మబ్బులు ఆకాశ మంతా అలముకొని చంద్రుణ్ని పూర్తిగా కప్పివేశాయి దూరంగా గోదావరిలో పడవ వాళ్ళ కేకలు వినబడుతున్నాయి.

తమ యింటికి కొద్ది గజాల దూర ములో ఉన్న లాంతరు స్తంభంలోని దీపం గాలికి గిలగిల లాడుతూంది ఉన్నట్లుండి లాంతరు స్తంభం క్రిందికి ఒక నల్లటి ఆకారం వచ్చి ఒక్క క్షణం నిలబడి మాయమైపోయింది.

రామమోహనరావు కళ్ళు నులుపుకొని చూశాడు నిజమా ! భ్రమా! ఆ ఆకారం మళ్ళీ కనబడలేదు ఎవరో అక్కడ గోదా వరిలోకి ఉన్న మెట్లమీాద నుంచి కిందికి దిగుతున్నారు అయినా అంత రాత్రి అక్కడ ఎవరికి ఏం అవసరం ఉంటుంది ఉన్న ట్లుండి అతని మనసులో ఒక్కసారిగా ఏదో మెరసింది ఎవరైనా ఆత్మహత్య చేసుకోడానికి వెళ్లటం లేదుకదా ! అతని గుండె ఝల్లుమంది !

వెంటనే మంచంమీాద నుంచి లేచి తొంద రగా లాంతరు స్తంభం దగ్గరకు వెళ్ళేడు. అది భ్రమ కాదు ! ఎవరో మెట్లు దిగు తున్నారు. ఎవరని అడుగుదా మనుకుని మళ్లీ ఎందుకో ఆగిపోయాడు రామమోహన రావు తన మాట విని ఇంకా తొందరగా దిగి

పోతే! చివరకు నిశ్చయించుకొని రామ మోహనరావు కూడా తొందర తొందరగా నిశ్శబ్దంగా మెట్లు దిగడం ప్రారంభించేడు. ఇంకా పది మెట్లుండగానే ఆ ఆకారం చివరి మెట్టుమీద నిలబడింది అతని అను మానం స్పష్టమయింది "ఆగండి !" అని ఒక్క కేక పెట్టి గబగబా మెట్లు దిగిపోయాడు. వూహించని శబ్దం వినడం వలన కావచ్చు ఆ ఆకారం ఒక్క క్షణం ఆగిపోయింది. తిరిగి తేరుకొని గోదా వరిలో దూకబోయే సమయానికి రామ మోహనరావు వచ్చి గట్టిగా చెయ్యి పట్టు కున్నాడు.

టపటపా గాజులు పగిలేయి. ఆ యువతి వెక్కివెక్కి ఏడుస్తూ గింజాకోసాగింది రామమోహనరావు పట్టు వదలలేదు. చీకట్లో ముఖం కనబడటంలేదు.

"నన్ను వదలండి ! నేను బతకలేను !" ఆమె ఎంత గింజుకున్నా వదలక రెండు మెట్లు పైకి తీసుకువచ్చేడు రామ మోహనరావు.

"గట్టిగా అరవకండి ! నలుగురూ వస్తారు. అభాసవుతుంది ఈపని మంచిది కాదు.! పైకి రండి. నాకు చేతనైనంత వరకూ సాయం చేస్తాను."

"నా కెవ్వరూ సాయం చెయ్యలేరు. నన్ను చచ్చిపోనివ్వండి !" ఆమె హృదయం విదారకంగా విలపించసాగింది.

అతి కష్టంమీద ఆమెను పైకి తీసుకొనివచ్చాడు. ఇంకా ఐదారు మెట్లున్నా యనగా కప్పుకోడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్న ఆమె ముఖం చూశాడు. ఆశ్చ ర్యంతో అతను స్తంభించిపోయాడు.

"అనసూయా ! నువ్వా ! ఏమిటిది ?" అతడు తన కళ్లను తానే నమ్మలేక పోయాడు ఆమె కన్నీరు వెల్లువలై పారింది. రెండు చేతుల్తోనూ ముఖం కప్పుకొని నిర్విరామంగా ఏడుస్తూంది.

నో నట్నాన ఆమెచేత సమాధానం చెప్పించడం సాధ్యంకాలే దతనికి అయినా క్షణ క్షణానికీ అతని మాటలతో ఆవేశం వల్లారి పోతుంటే ఆమెకు చెప్పక తప్పలేదు. కన్న వాళ్లకు కూడా చెప్పకుండా నా పదానికి వచ్చిన మనిషికి, యాదృచ్ఛికంగా నయినా ఆవిధంగా తారసపడిన మనిషికంటే ఆక్షణ ములో ఆప్తులెవరు ?

కాని ఆ స్థితిలో అనసూయను చూసిన దానికంటె ఆమె చెప్పినది విని ఇంకా ఆశ్చర్యపోయాడు రామమోహనరావు. కారణం అటువంటిదే అయిఉండొచ్చునని అతడు వూహించగలిగినా మధును ఆవిధంగా అతడు కలలో కూడా వూహించలేదు. అసలు అతనికీ ఆమెకూ పరిచయం ఎలా అయిందో కూడా అతనికి అర్థంకాలేదు.

"మధు నీకెలా తెలుసు ?"

"సెప్టెంబరు పరీక్షలకు వచ్చినప్పుడు మూడు నెలలు మాయింట్లో అద్దె కున్నాడు." అప్పటికి ఆమె దుఃఖం కొంచెం తగ్గింది.

మధు, రామమోహనరావుతోనే రాజ మండ్రిలో బి. ఎస్. సి. వరకూ చదివేడు. తరువాత ఎం. ఎస్. సి. చదవడానికి రామ మోహనరావు మద్రాసు వెళ్లాడు. మధు తప్పినందువల్ల ఆగిపోయింది. ఇద్దరిమధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచేయి. కాని మధు అనసూయా వాళ్లింట్లో పరీ క్షలకు ఉన్న మాటకానీ, అనసూయ మాటగానీ ఎప్పుడూ వ్రాయలేదు.

ఒక్కసారి మధును తలుచుకోగానే రామమోహనరావు మనస్సులో అసహ్యం మెదిలింది. అవమానంతో తల వంచుకున్న అనసూయవైపు చూసేడు.

"మధు నాకు స్నేహితుడన్న సంగతి నీక్కూడా తెలుసుకదా అనసూయా ! రేపే నేను వాళ్ల వూరు వెళ్లి యీ విషయం కనుక్కుంటాను నాకు తెలిసినంతవరకూ మధు కూడా చాలా మంచివాడు... అవును కాని ఈ విషయం మధుకు తెలియదా?

"తెలియదు "

"ఎంత అమాయకురాలవు ! ఈమాత్రం జరుగవచ్చని వూహించలేకపోయేవా ?"

"ఆయన పెళ్లి చేసుకుంటా నన్నారు."

"మరయితే వాడికి తెలియజేయడానికి ఏమయినా ప్రయత్నం చేశావా ?"


"నేనేం ప్రయత్నం చెయ్యగలను ? ఇంతపని జరుగుతుందని నే ననుకోలేదు."

దూరంగా ఎవరో మాట్లాడుతూ వస్తున్నట్లు ధ్వని వస్తోంది.

"ఈ విషయం బయటపడకుండా నీకు తగిన ప్రయత్నం చేస్తాను అన సూయా ! కాని మళ్లీ ఇటువంటి ప్రయ త్నము చెయ్యనని మాటియ్యి !" రామ మోహనరావు చేయి చాచేడు.

అతని నోదార్పుకు తిరిగి దుఃఖం పెల్లు బికి వస్తుంటే బలవంతాన "అలాగే !" అని అతని చేతిలో చేయి ఉంచింది అనసూయ.

"ఎవరో వస్తున్నట్లున్నారు. నువ్వు ముందు వెళ్లిపో !"



దాంతో ఆశతో అతని ముఖంలోకి చూసి కళ్ళు తుడుచుకొని చివట్నే కదలి పోయింది అనసూయ.

అతను ఎప్పుడూ ఊహించని ఈ సంఘటనకు ఆశ్చర్యపోతూ తిరిగి వెళ్ళి మంచం మీద పడుకొని ఆలోచిస్తూ ఉండి పోయాడు రామమోహనరావు.

ఆలోచనలమధ్య కళ్ళు మూసి తెరిచేప్పటికి తెల్లవారిపోయింది. త్వరగా కాల కృత్యాలు తీర్చుకొని కొంచెం ఆలస్యంగా వస్తానని తల్లికి చెప్పి మధు వాళ్ళ ఊరు బయలుదేరారు రామమోహనరావు.

జరిగింది వినగానే ఉత్సాహంగా మధు కొంచెం బెదురుతాడనీ, తాను తగిన విధంగా ధైర్యంచెప్పి వివాహం చేసుకో డానికి సిద్ధపడేలా చేయాలని అను కున్నాడు అతను. కాని తనకేమీ తెలియ దని మొదటికే తోసిపుచ్చుతాడని ఊహించలేకపోయాడు గతంలో ఉన్న మర్యాదను కూడా మరచి ఆ నేరాన్ని తన మీదికే రుద్దడానికి ప్రయత్నిస్తాడని ఊహించలేకపోయాడు.

అన్నీ విని కూడా "ఆమె గర్భవతి అయిందని నీ కెలా తెలిసింది ? అయినా ఆమె విషయంలో నీ కింత ఇంటరెస్ట్ ఎందుకు ? నేను వాళ్ళ ఇంట్లో ఉన్నా నని నామీదికి దీనిని నెట్టడానికి ప్రయ త్నిస్తున్నావ్ !" అని మధు అంటూంటే రామమోహనరావు ఆవేశం పట్టలేక పోయాడు. అతనంటే అసహ్యం కలిగింది. అయినా ఆఖరిసారిగా మనసును బిగబట్టుకొని "తనంతట తాను తానచేతూ, అనసూయ అటువంటి అబ ద్ధము చెప్పలేదు మధూ ! ఆమెను రక్షించే బాధ్యత నీది." అన్నాడు.

అప్పటికే భయాలు తడుముకొని తప్పించు కొందా మనుకుంటూన్న మధు చెవికి ఆ మాటలు వినబడలేదు.

"అసలు ఆమెవరు ? నువ్వెవరు ? నువ్వెందుకొచ్చావిక్కడికి ? ఇదంతాచూస్తే"

"మధూ !" రామమోహనరావు ఆవే శంతో బలంగా మధు చేయి పట్టుకున్నాడు. !

"నే నింకా మాటలు పొడిగించ లేదు కుండానే ఆవేశపడుతున్నావు మోహన్ నువ్వు ఇప్పటివరకూ అన్న మాటలకు వేసం వేయవలసిందో నిన్ను !" మధు తొణకకుండా అన్నాడు.

"నీ నేరానికి బలి అయిపోతున్న ఒక స్త్రీని నువ్వు ముందుకువచ్చి ఉద్ధరించలేక పోతున్నా కనీసం సానుభూతి చూపించలేక పోతున్నావ్ మధూ ! ఇంత నీచుడవని ఎన్నడూ అనుకోలేదు."

"మోహన్ ! మాటలు మీరకు !" మధు అరిచేడు.

"ఇంతతో నేను మీరుతున్న మాటలేం లేవు మధూ ! నీ పతనత్వం వర్ణించడానికి ఈమాటలు చాలవు." రామమోహనరావు చెంప ఛెళ్ళుమంది.

చెంపదెబ్బకు కళ్ళు చీకట్లు తిరిగేయి. రామ మోహనరావు ఒక్క క్షణం నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

"నేను నిన్ను తిరిగి చెంపదెబ్బ కొట్ట లేక పోవచ్చు మధూ ! కాని నువ్వు చేసిన పాపం నీకు అదని చేస్తుంది. అనసూయ రాల్చిన ప్రతి కన్నీటిబొట్టూ నీ జీవితంలో రక్తపుముక్కల్ని పిండుతుంది ! నీ చెంప దెబ్బ తిరిగి నా సవాలు." మధు ముఖం చూడకుండానే గిరుక్కున వెనక్కు తిరి గేడు రామమోహనరావు.

కసిపోయిందనుకున్న మనస్సు చేయి పడగెత్తి విరుచు నిలచింది. ఆవేశంలోచేసిన చిన్న చిన్న తప్పులు ఎంతటి ప్రమాదాలకు దారితీస్తాయి. మధుతో ఆమె పట్ల కనీ కామమే కాని ప్రేమంటైనా ఆమెపై అను రాగం లేదా ? నిశ్చలంగా తయారయ్యున్న అతని మాటల వెనుక ఆమెను గురించీ ఆమె పరిస్థితిని గురించీ కొంచెమైనా ఆందోళన లేదా ?

ఉన్నట్టుండి అతని మనస్సులో ఒక ఆలోచన తళుక్కుమంది. "నానే అన సూయను వివాహం చేసుకుంటే !" అతని గుండె కలుక్కుమంది. "తానా ! అనసూ యనా ? సీతామహాలక్ష్మి ఏమికావాలి ? ఆమె సాంగత్యంతో తాను కట్టుకున్న ఆశాసౌధాలన్నీ ఏమికావాలి ? అనేంతలోనే ఒక్క అమాయకురాలు చేసిన పొరపా టుకు తన జీవితసౌఖ్యాన్నంతా ధారపొయ్యాలేమో. సీత కోడలవుతుందన్న ఆలోచనతో మురిసిపోతున్న తల్లిదండ్రుల మన స్సు ఏమి కావాలి ? వాళ్ళ హృదయంలో ఎంతటి గాయం రగులుతుంది. సీతామహా లక్ష్మిని తన జీవితంలో ఎలా మరువ గలడు ? ఆ గులాబిరంగు పెదవుల హాస్యం చూడకుండా, మైమరపించే ఆమె కాటుక కళ్ళల్లో తన ప్రతిబింబాన్ని చూసుకో కుండా, పకపకలోనే నాట్యం చేస్తున్న ఉన్నంతలో ఆ మస్సుని పడుచుదనపు ఆలింగనం చేసుకోకుండా తన జీవితాన్ని ఎలా నడుప గలడు. ఆమె జీవితమంతా కావ్యైనా కలత పడకుండా, నిరుమ్మళ్ళ మాయకుండా దేవతలా ఆమె నారాధించాలని అనుకొని ఆలోచనలతో నిర్మించుకున్న తన ఊహా మందిరం ఏమి కావాలి ?" ఆ ఆలోచనల నన్నిటినీ బలంగా తోసివెయ్యడానికి ప్రయత్నించేడు రామమోహనరావు. కాని అతని అంతరాత్మ అతనిముందు నిల చింది. అతన్ని వేలెత్తి చూపిస్తోంది.

"ఒక అమాయకురాలి ప్రాణం కాపాడ గలిగే శక్తి నీలో ఉండి నీవు దూరంగా పారి పోవడానికి ప్రయత్నించటంలేదూ ? ఎప్పుడో సౌందర్య పిపాసి. స్వార్థపరుడవు అనబ డుతున్నావా? అనటం వస్తే తొలగిపోయేవాళ్ళలో నువ్వు మొదటివాడవు. కాని వాళ్ళల్లో జోక్యం కలుగజేసుకొని ఆదర్శప్రాయుడిలా ముందుకు వచ్చి నువ్వు చేస్తున్న పరవంచనకంటే మధు చేసుకున్న ఆత్మవంచన మేలు. కనీసం మధు ఆమెను జీవించ శక్తిలేకుండా చేశాడు. నువ్వు ఆమెకు లేని ఆశను కల్పించి ఆ మరణించే శక్తిని కూడా చంపేశావు. ఇప్పుడామె జీవచ్ఛవమై బ్రతకాలి !" అతని అంతరాత్మ అతని మనసుకు రంపపుకోత అయింది. అతని మనస్సు విలవిలలాడింది. "వద్దు భగవాన్ ! నా కేమీ వద్దు. నేనొక సామాన్య జీవిని. నాకే ఆదర్శంలేదు. నా బ్రతుకు నన్ను బ్రతకనీ ! నేనీ నేరాన్ని నెత్తిన వేసుకొని నా తల్లిదండ్రుల మన

చివరకు మిగిలింది!

స్వాతి' నిన్ను ఒప్పించలేదా? ఇది నాకు చేత కాదు."

"డిగ్రీపాస్ !" అని ఇంటర్మీడియట్ గుర్తు చెప్పి, బస్సులో ఎవరూ లేకపోవడం చూసి రామమోహనరావు బస్సు దిగేడు.

మలుపు తిరగ్గానే అరుగుమీద స్తంభం పట్టుకుని నిలబడి ఎదురుచూస్తున్న అనసూయ కనబడింది. అతనికి అడుగు ముందుకు సాగలేదు. అయినా వేయక తప్పలేదు.

అతను దగ్గరౌగానే ఆమె కళ్ళు వేయి ప్రశ్నలు వేశాయి. ఆ ముఖంలో ఆతృతా ఆందోళనా వర్ణనాతీతం.

రామమోహనరావు నోరు విప్పలేదు. కానీ నిరాశాపూరితమైన అతని ముఖమే ఆమెకు జవాబు చెప్పింది. అనసూయ తల స్తంభానికి ఆనించింది. దారం తెగిన హారంలోని ముత్యాల్లా కన్నీటి బిందువులు ఆమె చెక్కిళ్ళమీద నుంచి దొర్లిపోయాయి. తల స్తంభం దాటుకు తప్పుకొని ఆగని దుఃఖాన్ని ఆపుకోడానికి ప్రయత్నం చేస్తూంది.

రామమోహనరావు మనోనేత్రానికి ఆమె శరీరం చితిలో కాలుతున్నట్లు కనిపించింది. ప్రపంచంలోని స్వార్థానికి ఆమె బలయిపోతున్నట్లు అనిపించింది. అతనిలో ఏదో ఆవేశం పొంగి వచ్చింది. ఆ క్షణంలో అతనికి అనసూయ తప్ప మరెవ్వరూ కనిపించలేదు.

"అనసూయా !"

రామమోహనరావు కంఠం విని నీరసంగా ఆమె తల త్రిప్పింది.

"నిన్ను నేను పెళ్లి చేసుకుంటాను అనసూయా! నీకేమీ భయంలేదు. నే నిప్పుడే నాన్నగారితో మాట్లాడుతాను." అతను మెరుపులా వెళ్లిపోయాడు.

ఆమె చెవులకు విన్నదానికి ఆమెకు చైతన్యం తప్పింది. భావావేగానికి తట్టుకోలేక స్తంభానికి జేర్లబడి కూర్చుంది.

ఇంటికివెళ్లి తల్లి బలవంతంమీద రెండు మెతుకులు తిని లేచాడు రామమోహనరావు. రాఘవయ్యగారు కుర్చీలో కూర్చున్నారు.

తాను చెప్పదలుచుకున్నదంతా రెండు మూడు సార్లు అనుకొని ధైర్యాన్నంతా కూడదీసుకొని తండ్రి ముందు నిలబడ్డాడు రామమోహనరావు. రాఘవయ్యగారు అతను నిలబడిన విధానాన్ని చూసి ప్రశ్నార్థకంగా అతనివైపు చూశారు.

"నాకీ పెళ్లి ఇష్టంలేదు నాన్నా !" రామమోహనరావు తల వంచుకునే అన్నాడు. పోయిన రోజు కొడుకులో ఉత్సాహాన్ని గమనించిన రాఘవయ్యగారు ఆ మాటలు విని విభ్రాంతులయ్యారు. అయినా నిగ్రహంతో సర్దుకొని "ఎందుకని ?" అన్నారు తీక్షణంగా అతనివైపు చూస్తూ.

"నా కామెను పెళ్లి చేసుకొనే అర్హత లేదు."

"రామం!" పెద్దగా అరిచేరు రాఘవయ్యగారు. "అంటే !......" ఆందోళనతో కూడిన ఆయన కేక రామమోహనరావు హృదయాన్ని చీల్చివేసింది. అయినా దానికి సిద్ధపడే ఉన్నాడు.

"నా కామెను పెళ్లి చేసుకొనే అర్హత లేదు. నే నిదివరకే ఇంకో అమ్మాయికి మాట యిచ్చేను. మాట ఇవ్వడమే కాదు. ఇప్పుడు దిద్దుకోలేని పొరబాటు చేశాను." పాఠం చెప్పినట్లు అప్పగించే డతను.

రాఘవయ్యగారి శరీరం కోపంతో ఊగిపోయింది. జడ్జీగా రిటైరయిన ఆయనకు కొడుకు ముద్దాయిగా కనబడ్డాడు.

"ఎవరా అమ్మాయి ?" కఠినంగా వచ్చింది ప్రశ్న.

"ప్రకాశం మేష్టారి అమ్మాయి !"

వినలేనట్లుగా రాఘవయ్యగారు తల అడ్డముగా ఆడించేరు. కొడుకులో ఆయనకు విపరీతమయిన మార్పు కనిపించింది ఆ క్షణములో. ఏనాడూ తప్పటడుగు వేయడని, ఎంతో వివేకవంతుడని కొడుకును చూసుకొని ప్రతి క్షణమూ గర్వించిన ఆయన మనస్సు మళ్లీ అతకలేనంతగా పగిలిపోయింది. సీతామహాలక్ష్మి వంటి సౌందర్యవతికి ఇటువంటి వరుడు తగడనిపించింది. అతను చేసిన తప్పుకు అతనే శిక్ష విధించుకున్నాడు. దాన్ని కాదనడం ఆయనకు చేతకాదు.

"అయితే ఆ మాట పెళ్లిచూపులముం

ఎందుకు చెప్పలేదు ?"

"అందుకే బాధపడుతున్నాను."

అక్కడింక కూర్చోలేక రాఘవయ్యగారు కుర్చీలోంచి లేచి బయటకు వెళ్లిపోయారు. విసురుగా. మరో కొద్ది క్షణాల్లో రామమోహనరావు తల్లి వచ్చింది.

"ఎంతపని చేశావురా ! ఆ బంగారు బొమ్మ కోడలై వచ్చి కలకలలాడుతూ తిరుగుతూంటుందని ఎంత మురిసిపోయామురా !" ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క బాకై అతని హృదయాన్ని చీలుస్తూంటే కన్నతల్లి ముఖాన్ని కన్నెత్తి చూడలేక విలవిలలాడిపోయింది రామమోహనరావు మనస్సు.

"భగవంతుడా! నేనేం చేస్తున్నానో నాకు తెలీటంలేదు. నా తలిదండ్రుల మనశ్శాంతి చెడకుండా కాపాడు ప్రభూ !" అతని హృదయము అతి దీనంగా విలపించింది.

* * *

పందిరిమంచంమీద పడుక్కొని పందిరిపై పూలు చూస్తున్న రామమోహనరావు మంచం ప్రక్కకు వచ్చి నిలబడ్డ అనసూయను చూచి లేచి కూర్చున్నాడు.

"కూర్చో అనసూయా!" చేయి చాచి ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు. ఆమె అతని పాదాలపై వాలిపోయింది. కన్నీటితో అతని పాదాలకు అభిషేకం చేసింది.

"ఛ ! ఏమిటిది ? లే!" అత డామెను లేవదీసి మంచంమీద కూర్చోపెట్టాడు. అనసూయ కళ్లు తుడుచుకొని కళ్లు విప్పి అతన్ని మనసారా చూచి తల దించుకొంది.

"మీ స్థితికి నేను తగినదాన్ని కాదు. కాని దేవు డిలాంటి మీ ఉదారబుద్ధివలన

చివరకు మిగిలింది!

నేను మీపంచకు రాగలిగేను. సిగ్గుమాలినపని చేసి,నలుగురిలో తలెత్తుకు బ్రతకలేక దిక్కులేని చావు వచ్చే నాకు, పరువు నిలబెట్టి బ్రతికుండడానికి మీ చల్లని నీడలో ఆశ్రయం కలిగించేరు. కన్న తల్లిదండ్రులు కూడా నిని సహించలేని నేరాన్ని పల్లెత్తుమాటనకుండా ఇంత విశాల హృదయంతో ఇముడ్చుకోగలిగిన మీకంటె వేరు దైవం నాకీ ప్రపంచంలో లేడు. నాకీ ఆశ్రయం దొరికింది. ఇది చాలు. నేను మీ సౌఖ్యాని కెప్పుడూ అడ్డురాను. నే నున్నానని సంకోచించవద్దు. మీ మనసు కేది సంతోషం అనిపిస్తే అది చేయండి మీకేది సుఖాన్నిస్తే అదే నాకు ఆనందాన్నిస్తుంది."

రామమోహనరావు అనసూయ చేతులను తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె సజల నేత్రాలలో అతనికి పరిపూర్ణమైన మానవత్వం కనిపించింది.

"జరిగింది మరిచిపో అనసూయా ! నువ్వు నా భార్యవి, నా అర్ధాంగివి. నా భార్యగా నీకు అన్ని హక్కులూ ఉన్నాయి. నా మనసుతో తెలియక నువ్వు చేసిన పని అంత నేరం కాదు. తమ నేరాల్ని కప్పిపుచ్చుకొని పైకి వెక్కిరించేవారి కల్పితానందం కంటె మన వాస్తవితానందం ఎన్నోరెట్లు మేలు. నువ్విలా దిగులుగా ఉండకుండా మామూలుగా ఉంటే నా కెంతో సంతోషంగా ఉంటుంది." రామమోహనరావు అనసూయను తన బాహువుల్లో బంధించేడు. అతని విశాల దృక్పథాలకు అనసూయ జోహార్లర్పించింది. అతని సుందర రూపం ఆమెకీ ప్రపంచంలో అన్నిటికంటె విలువైన వస్తువుగా కనబడింది. అతని మనస్సు ఎప్పుడూ ఆనందవీచికలలో విహరింపజేయా లనుకుంది మనసు పట్టని ఆనందంతో అనసూయ అతని బాహు బంధనంలో కరిగిపోయింది

రాజమండ్రిలో అయితే అందరూ అనుమానిస్తారని అనసూయను పురిటికి మద్రాసుకు తీసుకొని వెళ్లాడు రామమోహనరావు. ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో మగపిల్లవాణ్ణి ప్రసవించింది అనసూయ. వార్త ఫోనులో తెలుసుకొని కాలేజీనుంచి తొందరగా వచ్చేడు రామమోహనరావు. అవమానంతో పిల్లవాడిని చూడలేక రెండో వైపుకు తిరిగి పడుకుంది అనసూయ. రామమోహనరావు ముఖం చూడలేక సిగ్గుతో రెండు చేతులతోనూ ముఖం కప్పుకొంది

"అనసూయా!" ఆమె ముఖానికి అడ్డుగా పెట్టుకున్న చేతులను తీసేడు రామమోహనరావు. ఎడతెరపిలేకుండా కన్నీటిధారలు కారుతున్నాయి చెక్కిళ్లమీద నుంచి.

"ఏమిటిది ? తప్పుకాదూ ! నిన్నొక పరిపూర్ణ వ్యక్తిగా నేను మనసారా ప్రేమిస్తున్నాను. జరిగినది మరచిపో అనసూయా! వీడు మన బిడ్డ." ఆమె కన్నీళ్లు తుడిచేడతను.

"మీరు నా కిస్తున్న విలువ నన్ను పిచ్చిదాన్ని చేస్తోంది. నా మనస్సు ఎంత ఆనందంతో సంతృప్తితో ఉందో నేను చెప్పలేను. కాని దీనికి ప్రతిఫలంగా నేను ... నా పాప ఫలాన్ని" రామమోహనరావు తన చేతో ఆమె నోరు మూసేడు.

"వద్దు అనసూయా ! ఆ మాటలు వద్దు. ఇదిగో కాఫీ త్రాగు!" గ్లాసు తీసుకొని ఫ్లాస్కులో కాఫీ అందులో పోసేడు.

"మీరు కూడా త్రాగండి !" అంది అనసూయ అతని కళ్లల్లోకి చూస్తూ. అతను కూడా కొంచెం ఇంకో గ్లాసులో పోసుకొని తాగేడు.

అనసూయ తిరిగి పడుక్కుంది అతని కళ్లల్లోకి అలాగే రెప్పవాల్చకుండా చూస్తోంది.

"ఏమిటా చూపు ?" ప్రశ్నించే డతను.

అవధులు దాటిన ఆనందంతో ఆమె సిగ్గు మొగ్గవిపోయింది.

(ఇంకా ఉంది)



వారఫలం

29-4-1966 శుక్రవారం మొదలు 5-5-1966 గురువారం వరకు.

మేషం : వృత్తి వ్యాపారాల్లో చాలా శ్రమమీద వృత్యాభివృద్ధిని సాధిస్తారు భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో ప్రయోజనం గలవ్యక్తులను కల్సుకొంటారు రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన కొన్నివ్యవహారాలను వాయిదా వేయవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో వాదప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. స్వల్ప అనారోగ్యం చేయువచ్చును పుణ్యకార్యాలు చేస్తారు

స్త్రీలకు—కుటుంబకార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : ఈవారం సామాన్యంగా ఉంటుంది వృత్తివ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ పెరుగుతాయి వ్యాపారంలో మీకు ముమ్ముందు ఉపయోగించగల సంభాషణలను జరుపగలరు. సమయానికి యేదోఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలను పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. ఉద్యోగంలో మీపరిస్థితి బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీకృషి రాణించగలదు.

స్త్రీలకు— ఆరోగ్యంబాగా ఉంటుంది శుభకార్యాలవిషయంలో మీప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

మిధునం : వ్యాపారంలో మీఅంచనాలు సరియైనవని రుజువు కావడం వలన అధికాదాయంతోపాటు పోటీవారిలో గౌరవంకూడా లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభించగలసూచనలు ఉన్నాయి. ఆర్థికవ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు సాంఘిక వ్యవహారాల్లో మీప్రాముఖ్యత పెరుగుతుంది ఆరోగ్యం బాగా ఉంటుంది రాజకీయ నాయకులకు మంచిసమయం.

స్త్రీలకు—కుటుంబకార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం : ఇతరుల నిమిత్తం మీరు యేప్రయత్నం చేసినా సులువుగా నెరవేరుతుంది గాని మీస్వంతవ్యవహారాల్లో శ్రమకలుగుతుంది వృత్తిలో ఇదివరకు మీయెడల ముఖావంగా ఉన్నవారు కూడా ఇప్పుడు మిమ్మల్ని గౌరవిస్తారు సాహసముతోకూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి రావలసినడబ్బు సమాయానికి అందుతుంది ఉద్యోగంలో కార్యభారం పెరిగి అధికారులు గుర్తించగలరు మిత్రులకు సహాయం చేయగలరు

స్త్రీలకు —ఆరోగ్యం బాగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం : వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు కొంచెంశ్రమమీద ఫలిస్తాయి మీరుస్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభించగలదు సాంఘిక కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయడం తగదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య : ఈవారం శుభాశుభమిశ్రమంగా ఉంటుంది. కొన్నిపనులు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమకలుగుతుంది. వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది ఉద్యోగంలో ముఖ్యమైన పనులు వారం మధ్యలో చేయడం మంచిది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం అధికం కాగలదు. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అలంకారవస్తువులు కొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల : వృత్తి వ్యాపారాల్లో పోటీదారి పోటీ పెరగడంవలన తరచుగా మీకార్యక్రమాలను మార్చుకోవలసివస్తుంది. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహ ప్రసంగం తీసికొని వస్తారు వారంమధ్యలో మీవిలువైన వస్తువులు పోయే ప్రమాదం ఉంది ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి కొంతమంది మిత్రుల సహకారం లభించ గలదు.

స్త్రీలకు—కుటుంబవ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. సంఘసేవికలకు మంచిసమయం.

వృశ్చికం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీరు చాకచక్యంతో వ్యవహరించడం వలన అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలరు వృత్తిలో మీకు నష్టం కలిగించడానికి ఇతరులు చేసే ప్రయత్నాలే మీకు అనుకూలంగా మారతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థికవ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వారాంతంలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యంబాగా ఉంటుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు : గతవారంకంటే ఈవారం బాగా ఉంటుంది వ్యాపారంలో ఇదివరకు యేవోకారణాల వలన ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తిచేయగలరు. వృత్తిలో పోటీవారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయడానికి అవకాశం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకు అనుకూల మార్పులు వస్తాయి సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మకరం : వారంప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. వృత్తిలో కొత్తవారితో పోటీ యేర్పడడం వలన మీరు పొందవలసినంత లాభాన్ని పొందలేకపోవచ్చును. నూతనవ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి ఆర్థిక వ్యవహారాల్లో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం : ఫలితంమాట యెలాగఉన్నా, ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు వారం మధ్యలో సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది ఆదాయంతో నిమిత్తం లేకుండా, అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బుచేతికి వస్తుంది. కోర్టువ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు—కుటుంబవ్యవహారాల్లో స్వల్పభేదాభిప్రాయాలు వస్తాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.



మీనం : ఏ వ్యవహారంలోను ఆరంభంలో కన్పించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది వ్యాపారంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది మొగమాటాలకు లొంగిపోయి డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం తగదు కుటుంబ సంతోషం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. పోటీవారితో వాదప్రతివాదాలకు దిగడం తగదు. శుభమూలంగా వ్యయం జరుగుతుంది

—మహేష్

సీరియల్

కరుణ


కొండముది శ్రీరామచంద్రమూర్తి

జరిగిన కథ

జమదగ్ని భార్య శారదాంబ తన కుమారుడు ప్రసన్నతోబాటు విశ్వనాథంగారమ్మాయి కరుణను కూడా పెంచి పెద్దచేస్తుంది. పెద్దకుమారుడైన మన్మథను జమదగ్ని తమ్ముడు చలపతి పెంచుకుంటాడు. కరుణ — ప్రసన్నలకు వివాహమవుతుంది. కరుణ, మన్మథ, వీరభద్రం బి. ఏ. లో చేరటానికి వాల్తేరు వెళ్తారు. ప్రసన్న ఉద్యోగ ప్రయత్నం సఫలమవుతుంది. పెడదారిపట్టిన వీరభద్రాన్ని మార్చటానికి మన్మథ చేసిన ప్రయత్నం విఫలమవుతుంది. పరిస్థితుల ప్రభావానికి లోనై ఆవేశంలో మన్మథతో నటించడానికి ఒప్పుకున్న కరుణకు ప్రసన్న వాల్తేరు వస్తున్నట్లు రాసిన ఉత్తరం కలవరపాటును కలిగిస్తుంది. మన్మథతో తను నటించలేనని చెప్తుంది కరుణ. మన్మథ దగ్గరికి వచ్చిన ప్రసన్న అతని ప్రవర్తన చూసి విస్తుపోతాడు. చలపతి తన భార్యను, కుమార్తెను కల్సుకుంటాడు. వాళ్ల చరిత్ర తెల్పిన మన్మథ అసహ్యించుకుని వెళ్లిపోతాడు.

27

ప్రసన్నకు జీవితం సర్వమూ మోసంతో కూడుకొన్నదిగా కనిపిస్తున్నది. భ్రాంతిమయమనిపిస్తున్నది. తను త్రికరణశుద్ధిగా ప్రేమించిన భార్య తనను దగా చేసింది. తన సోదరుడే నాని మనసులు నరచి, తన జీవితాన్ని పిటు గలిపాడు. ఇంక తను దేనికోసం, ఏమి చూసి బ్రతకాలి? మూడు పగళ్లు, మూడు రాత్రుళ్లుగా అతను విశాఖలో పిచ్చివాని లాగి రోడ్ల వెంట తిరిగాడు. మొత్తానికి పులిగా తను ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతినబూనా నతికి వచ్చాడు కాని అది సాధ్యపడేట్లు లేదు. తనలో రగులుకొంటున్న అగ్నిపర్వతం ప్రతీకార జ్వాలలతో మండుతూ బాధ అన్న లావాను ప్రవహింప జేస్తున్నప్పుడు, ఎట్లా దాన్ని ఒరులకంట పడనీయకుండా కాపాడడం? అతను ఆకలిదప్పులు మరిచాడు. అయిన వాళ్ల ప్రేమలు మరిచాడు. తిరిగి తిరిగి ఒక రోజు సాయంత్రం మునిమాపువేళ మన్మథ గది దగ్గరకువచ్చి, అది తాళం వేయబడి ఉండడంచూసి హతాశుడై, తలుపులు దగ్గరగా, ఓపికలేక కూలబడిపోయాడు.

మన్మథకు మనుష్య లర్థమవుతున్న కొద్దీ, వాళ్లు తమలోని కోర్కెలకు కీలుబొమ్మలుగా స్వార్థానికి ప్రతిబింబాలుగా కనిపించసాగారు ఎవరూ ఉన్నతుడూ, ఉత్తముడూ లేడు. ఎవరి మచ్చ వారికి ఉన్నది ఎవరి మచ్చను వారు దాచిపెట్టమని, ఎదుటి వారివేపు ప్రేళ్లుపెట్టి చూపించడమే ఈ బ్రతుకులయొక్క లక్ష్యం. ఏదో ఆలోచించుకొంటున్న మన్మథ, మెట్లెక్కివచ్చి, తలుపు తీయబోతున్నప్పుడుగాని క్రింద చేరగిలబడి, గడ్డం పెరిగి మనిషి వడలి బడి, బట్టలు మాసి గత మూడురోజులకే ముప్ఫైఏళ్లు ముసలివాడైనట్లు కనిపిస్తున్న ప్రసన్నను మొదట గుర్తుపట్టలేక ఆ మసక వెలుతురులో, "ఎవరయ్యా అది? నేనేమీ దానం చెయ్యగల స్థితిలో లేను. వెళ్లు. వెళ్లు." అని, ప్రసన్న కదలక పోవడంచూసి, వంగి, అతన్ని పరకాయించి చూసి, " ఓ! నువ్వా!!" అంటూ ఆశ్చర్యమూ, విచారమూ ముప్పిరిగొనగా, త్వర త్వరగా తలుపులు తీసి, ప్రసన్నను భుజా లపై ఆన్చుకొని గదిలోపలకు తీసుకొని వెళ్లి లైటు వేశాడు. అతని మొహాన కాసిని చన్నీళ్లు చల్లాడు. ప్రక్కగదిలోకి పరుగెత్తుకువెళ్లి, తెలిసిన స్నేహితుడొకడు ఫ్లాస్కులో పోసుకుని అట్టే పెట్టుకున్న కాఫీని ప్లాస్టిక్ గ్లాసులో తీసుకునివచ్చి అతని పెదిమల కందించాడు. ప్రసన్నను మెల్లగా ఆ తర్వాత, క్యాంప్‌కాట్‌మీద పడుకోబెట్టి ఫాన్‌గాలి తగిలేట్టు పెట్టాడు. అయిదు పది నిముషాలయిం తర్వాత ప్రసన్న లేచి కూచున్నాడు. మన్మథవేపే కొంత సేపు చూసి, చూసి "మూడు రోజుల్నుంచి నీకోసం వెతుకుతున్నాను. ఎక్కడికి వెళ్లావ్?" అని అడిగాడు.

"బాబాయ్‌ని తీసుకుని, విశాఖపట్నమంతా చూపించి వచ్చాను."

"కరుణనుకూడా తీసుకు వెళ్లక పోయావ్?—ఎంతో సరదాగా ఉండేది?!"

మన్మథ చురుక్కున ప్రసన్నవేపు చూశాడు. తేలిగ్గా నవ్వేస్తూ, "అనని మన్నే చేయవచ్చుగా?" అన్నాడు అని విషయం మారుస్తూ, "ఇదేమిటి అట్లా— ఉన్నావ్?— అన్నం నీళ్లూ లేనట్లు, స్నానము, నిద్రా లేనట్లూ?" అని అడిగాడు. ప్రసన్న ఎర్రనికళ్లు వింతగా జ్వలించాయి. రేగిన జుత్తులోకి ప్రేళ్లుపోనిచ్చి దువ్వుకొన్నాడు. అతనులేచి గబ గబా మన్మథ దగ్గరకువచ్చి, అతన్ని బల వంతంగా టేబిలు దగ్గరకు లాక్కుని పోయాడు. టేబిలుమీది అద్దం, సర్వమూ తనకు తెలుసునన్నట్లు వాళ్లను తనలో ఎత్తి చూపుతున్నది. ప్రసన్న, మన్మథను

బలవంతంగా దగ్గరకు లాక్కుని, అతని మొహాన్నీ, తన మొహమూ అద్దంలో పడేట్లుగాపెట్టి, "ఒరేయ్! అద్దంలో చూడరా, ఎవరెక్కువ అందంగా కన్పిస్తున్నారో, అందుకనేరా అది నీ వలలో పడింది?" అన్నాడు.

మన్మథ అర్థం కానట్లు మొహం పెట్టి "నా వలలో పడిందెవరు?" అన్నాడు.

ప్రసన్న వికృతంగా నవ్వాడు. "నీకేం భయంలేదు. దాన్ని నేను వదిలేస్తున్నాను. నువ్వే ఏలుకోవచ్చు."

మన్మథ, ప్రసన్నచొక్కా కాలరు పట్టుకుని అతన్ని బలవంతంగా తనవైపుకు త్రిప్పుకొని, "ఎవర్ని, ఎవర్ని నువ్వు వదిలేస్తున్నావ్? చెప్పు!" అన్నాడు, అతన్ని అటూ, ఇటూ కదలనీయకుండా అతని కళ్ళల్లోకి సూటిగాచూస్తూ.

ప్రసన్న కళ్ళు గట్టిగా మూసుకున్నాడు. చిన్న పిల్లవాడిలాగా ఏడవడం మొదలెట్టాడు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి కుర్చీలో కూచుండిపోయాడు. చిట్టచివరకు తెప్పరిల్లి, మధ్య మధ్య ఆగుతూ అన్నాడు.

"నేను నీకేం అపకారం చేశానన్నా. ఇంత ద్రోహం తలపెట్టావ్? ఒక్క కడుపున పుట్టాం. ఒక ఇంట్లో పెరిగాం. నువ్వే ప్రేమించావనుకో ఆ వస్తువుని! అదృష్టవశంచేత ఆ వస్తువు నాది అయింది. అంతమాత్రంచేత నాకుకాకుండా ఆ వస్తువుని ఇంత నిర్దాక్షిణ్యంగా, లాక్కోవాలా? ఇది నీకు న్యాయంకాదు. ధర్మంకాదు."

ప్రసన్నకు ఏమీ తెలియని అయోమయావస్థ అయిపోయింది. 'వాడేదో బాధపడుతున్నాడు. ఏ విషయాన్నో మనసులో వూహించుకుని, ఏ అపోహతోనో!' అనిపించింది. దగ్గరకు వెళ్ళి ప్రేమగా ప్రసన్నను కౌగిటికి తీసుకుని, "తమ్ముడూ నీ వస్తువును లాక్కున్నానా? తెలిసి, ఆపని చేయలేదు. నీ వస్తువును నువ్వే తీసేసుకో! సంతోషంగా ఇచ్చేస్తాను, నా కెందుకురా ఆ ఆస్తి?— నాకు దేనిమీదా మమకారంలేదు. అన్ని కోరికలూ చచ్చిపోయిన స్థితి నాలో!"

ప్రసన్న తల అడ్డంగా తిప్పాడు. "అది కుదరదన్నయ్యా! ఒక్కసారి ఆ పువ్వును శిరస్సుమీద పెట్టుకోవడం! శిరస్సునుండి పతనమైంతర్వాత, ఎంత వాసనగలపువ్వైనా దానికి మళ్ళీ శిర సెక్కి ప్రేమ పూజ లందుకొనే యోగ్యత లేదు."

మన్మథ జవాబు చెప్పలేదు. తమ్ముని మనస్సును అంతగా వేధిస్తున్న సమస్య ఏమిటో అని అతనిలో పరిపరివిధాల ఆలోచన. అతని ఏకాగ్రతను భంగిస్తూ ప్రసన్న అన్నాడు. "రేపే నేను విడాకులకు పడేస్తున్నా నన్నాయ్యా!"


మబ్బు విడిపోయింది. మంచుదట్టంగా పడుతున్నది. విడాకులా?" అతని కళ్ళు




పెద్దవైనాయి. తెరిచిన నోరు తెరిచి నట్లే ఉండిపోయింది.

"అవును! నాది కాని వస్తువును నాదిగా భరించలేను. ఆ పువ్వును నే నిక శిరస్సుపై పెట్టుకోలేను. కరుణకు రేపే విడాకు లిచ్చేస్తాను. మీరిద్దరూ నిరభ్యంతరంగా వివాహం చేసుకోవచ్చు."

మన్మథ మాన్పడిపోయాడు. కొద్ది కొద్దిగా తెలివివచ్చి, తెలిసి వచ్చింతర్వాత, ప్రసన్న అనుమానం గ్రహించింతర్వాత, ఒక్క ఉదుటునవచ్చి, ప్రసన్నజుట్టు పట్టుకొని అతని ఆ దవడా ఈ దవడా వాయించేశాడు. ప్రసన్న నోరు మెదపలేదు. దవడ అన్నకు అప్పగించి, స్థాణువులా కూచుండిపోయాడు. మన్మథ అతన్ని కొట్టి, కొట్టి, చేతులు నొప్పి పెట్టి, విసుగువచ్చి, ఉస్సురంటూ మంచంలో కూలబడిపోయి, "ఇదిట్రా నీ అనుమానం? నోరి వెధవా! నువ్వేదో తెలివిగలవాడనుకొన్నాను! యుక్తాయుక్త పరిజ్ఞానం వున్న వాడను కొన్నాను. నీరక్తం పంచుకు పుట్టిన అన్నను. నన్నిట్లా అనుమానించావురా? అవును! కరుణను ప్రేమించాను. నీతో కరుణకు వివాహం అయ్యేవరకూ, ఆమెనే వివాహం చేసుకుందామనుకొన్నాను. వివాహం చేసుకోలేకపోయింతర్వాత, అక్కడ వుండలేక చదువు మిషతో ఇక్కడకు పారిపోయి వచ్చేశాను. అంతమాత్రాన? నాలోని బలహీనత నన్ను దహించాలికాని మరొకర్నికాదు. కరుణకు ఇవేమీ తెలీదు! నువ్వు చేసుకున్న పుణ్యం మూలాన నీ భార్య అయింది. నువ్వంటే ప్రాణమిస్తుంది. 'నువ్వు విశాఖపట్నం వస్తావు. వచ్చినప్పుడు, నీతో మాట్లాడక నీ దారిన నిన్ను వదిలి, తను నాటకాల్లో వేషంవేస్తుంటే నువ్వు బాధపడతావు' అని నాటకాల్లో వేషంమాని, నీకోసం జపం చేస్తూ కూచున్నది. కరుణను అనుమా





కరుణ

విన్నావ్రా!—పైగా నాతోనా? ఛీ. ఛీ!......' మన్మథ కంఠం రుద్ధమైంది. గదిలో గాలి కూడా కదలడానికి జంకుతోంది. ప్రసన్న వుండి, వుండి, జేబులో నుండి ఫోటోలుతీసి దూరంగా ఎత్తి పట్టుకొని, ఒక్కొక్కటే అతనికి చూపిస్తూ, "వీటికేం సమాధానం చెబుతావ్?" అన్నాడు ఎగతాళిగా.

మన్మథ ఆ ఫోటోలకేసి పరకాయించి చూశాడు. గుర్తు తెచ్చుకోవడంకోసం ప్రయత్నం చేశాడు గుర్తు వచ్చిం తర్వాత, "ఒరేయ్! ఇవిటా నీకు ఆధారాలు? అయినా ఎవరిచ్చారు నీకీ ఫోటోలు? లక్షమందితో లక్షపార్కుల రోడ్డుమీద, పార్కులలో, బీచి దగ్గర మాట్లాడతాను వాళ్ళందరితోనూ ఫోటోలు తీసేసి, సంబంధం అంట గట్టేసెయ్యడమేనా? వాళ్ళకు బుద్ధి లేకపోయింది. ఆ వెధవ ఫోటోల్ని నమ్మడానికి నీ కెట్లా బుద్ధి లేకపోయింది?" అన్నాడు కోపంగా.

"అవునుమరి ! లక్షమందితో రోడ్డుమీద చేతులు పట్టుకుని, వాళ్ళ కళ్ళలోకి చూస్తూ, పరిష్వంగం అభిలషిస్తున్నట్లుగా చూస్తూ నిలబడతావ్? ఎవరూ నిన్ను అనుమానించకూడదు. ముద్దుపెట్టుకుంటున్నట్లు పెదిమల్ని ముందుకు జాపుతావ్? ఎవరూ నిన్నేమీ అనకూడదు రతిసుఖంకోసం అన్నట్లు మనిషి మీద మీదకు వంగుతావ్? నీతో ఎవరూ ఆ ప్రస్తావన చెయ్యకూడదు!! నేను మానవుణ్ణి! నా బలహీనతలు నాకూ వున్నాయి నా స్వార్థం నాకూవుంది. ఎంగిలికూడు భుజించగల ఔదార్యం నాకు లేదు. అందుకనే కరుణను నిన్ను చేసుకోమంటున్నాను. కరుణ ఆడది. ఆడది అట్లాగే ప్రవర్తిస్తుంది నువ్వు కరుణను భ్రష్టుచేశావు! ఆ భ్రష్టును నువ్వే నెత్తినెక్కించుకు వూరేగు!

ప్రసన్న తాగినవాడు తూగినట్టు లేచి నిలబడ్డాడు. బయటకు వెళ్ళిపోబోయాడు. మన్మథ అతని చేతులు పట్టుకు ఆపాడు.

"తమ్ముడూ! నువ్వు పొరపాటు పడావ్? తొందరపడకు. ఇది జీవితాలతో కూడుకొన్న విషయం. మనిషివి అంత తేలిగ్గా చూడకు! పిచ్చివాడివి కాకు"

"నీతులు చెప్పడం తేలికే!" ప్రసన్న అతని చేతులు విదలించుకున్నాడు. "కరుణకు నువ్వో, నేనో! నేను కాదని తేల్చుకున్నాను. నువ్వే ఏలుకో! అది ఇద్దరి భర్తల భార్య కాదు" మన్మథ స్వరం వెనక నుంచి బలహీనంగా వినవచ్చింది "పోనీ— నువ్వు చెప్పినట్లే వింటాను. కరుణకు నువ్వో, నేనో! నేనే నీ దారిలోనుండి అడ్డు తొలగుతాను. నీకు సంతృప్తి కల్గుతుందా? నీ అనుమానం తీరుతుందా?"

ప్రసన్న ఆగి వెనకకు చూశాడు ఆ చూపులో క్రౌర్యం దాగివుంది. ఆకలి వుంది. అతని స్వరంలో కసి. "దారిలో నుండి అడ్డు తొలగుతావా? ఎట్లాగు?— హిమాలయాలకు పారిపోతావా? సముద్రంలో పడి చనిపోతావా హిమాలయాలకు పోతే ఏనాటికైనా తిరిగి రావచ్చు సముద్రమే మంచిది. నీ పాపానికి అదే తగిన రక్షణ స్థలం."

గాలిలో తేలిపోతూ వినవస్తున్నది మన్మథ బలహీనమైన, దుఃఖమైన కంఠం.

"అట్లాగే, నీ కోర్కె ప్రకారం, అట్లాగే చచ్చిపోతాను అప్పటికైనా నీ కసి తీరుతుందా? కరుణను అనుమానించకుండా ఉంటావా? ఆమెను అన్యాయం చేయకుండా ఉంటావా?" అతని మాటలకు ప్రత్యుత్తరంలేదు. దూరంగా, వెళ్ళిపోతున్న ప్రసన్న కాళ్ళచప్పుడు మెస్సులో భోజనం గంట కొట్టారు. విద్యార్థులందరూ విలవిల్లాడుతూ గదుల్లోనుంచి బయటకువచ్చి భోజనశాలవైపు నడక సాగించారు తెలిసిన స్నేహితుడువచ్చి, "మెస్సుకు వెళ్దాం రా బ్రదర్!" అంటూ మన్మథను ఆహ్వానించాడు.

"ఆకలిగాలేదు. నువ్వెళ్ళిరా"

"ఏమన్నా ప్రేమలో పడ్డావేమిటి ?" ఆ స్నేహితుడు నవ్వేసి వెళ్ళిపోయాడు.

ప్రేమ ! తన జీవితానికి ప్రేమ కూడానా! తన తల్లికీ తన మీద ప్రేమ

లేదు. తన తండ్రే తనవాడు కాదని ఆస్తికోసం వెంపుడిచ్చాడు. తను ప్రేమించిన స్త్రీయే తనవాడు కాదు పొమ్మన్నది. తన తమ్ముడే, మళ్లీ తనకూ స్త్రీకి ప్రేమ సంబంధం అంటగడుతున్నాడు!! తనని పెంచుకున్న తండ్రికే తనతో అవసరం తీరిపోయింది! సర్వమూ శూన్యమైన గృహంలా వున్నది తన జీవితం! శ్మశాన సదృశ్యమైంది. తన జీవితం! ఆకులు రాల్చి, కొమ్మలుడిగిన చెట్టువంటిది తన జీవితం! తనిహ ఎవరికోసం జీవించాలి? బ్రతికి ఉండగా తను ఎవరికీ ఉపయోగపడలేదు.

* * *

"నీకోసం పువ్వులు తెచ్చాను కరుణా!" ప్రసన్న పాకెట్లో వచ్చేతూ నిల్చున్నాడు. గదిలోపల 'ఓవ్' చదువుతూ కుర్చీలో కూచునివున్న కరుణ తలయెత్తి గుమ్మంవేపు చూసింది. డస్సి ఉన్నట్లు ప్రసన్న కనబడుతున్నాడు. చదువుతున్న పుస్తకాన్ని టేబిలుమీద పడేస్తూ "ఎక్కడికి వెళ్లారు?—ఇన్నాళ్లూ!! ఈ బట్టలేమిటి—ఈ ఆకారమేమిటి? ఇంకా రోడ్డుమీద తారువేసేవాళ్ళ నయం. మీకన్నా బాగా ఉంటారు" కరుణ అతని చేతిలో పూలందుకొని, తలలో ముడుచుకొంది. అతన్ని గదిలోకి తీసుకొచ్చి కుర్చీలో కూచోబెడుతూ, 'మంచినీళ్లేమన్నా కావాలా?' అని అడిగింది.

"మంచినీళ్లు కాదు" అంటూ ఆగి ప్రసన్న కొంటెగా ఆమె పెదవులు కావాలన్నట్లు సంజ్ఞచేశాడు. "ఛీ! పొండి!" అంటూ లోపలకు వెళ్లిపోయింది కరుణ. కరుణ అటు వెళ్లగానే, సబిత లోపల్నుంచి వచ్చింది. —"ఏమండోయ్! బావగారు! బొత్తిగా నల్లపూసైపోయారు?" అంటూ.

"నల్లపూసనే అయితే మీ అక్కయ్య తన మెడలోనే కట్టుకునేది!"

"అట్లా కట్టుకోడం చేతకాకపోబట్టే మీ రిట్లా తిరుగుతున్నారు!"

నవ్వుతున్న సబితవైపే చూస్తున్నాడు ప్రసన్న. ఇదివరలో కరుణ కూడా ఇట్లాగే నవ్వేది! అందరు ఆడవాళ్లూ ఇట్లాగే నవ్వుతారు!! నవ్వుతూనే మోసగిస్తారు!!

కరుణ మంచినీళ్ల గ్లాసుతో తిరిగి వచ్చింది. మంచి నీళ్లిస్తూ అన్నది "వంటంతా అయిపోయింది. మీరు కూడా కాళ్లు కడుక్కోండి. బాబాయ్‌గారు కూడా టేబిల్ ముందున్నారు"

"బాబాయ్ ఎవరు? దలపతిబాబాయ్ వచ్చాడా?"

సబిత పకపక నవ్వింది "ఎంత మతిమరుపో మా బావగారికి! మా నాన్నగారండీ ప్రొఫెసరుగారు!! వాళు నాన్న అంటే మా అక్కయ్యకు బాబాయ్ కాదు?"

"అవునవును." పొరపాటును నవ్వుకుంటూ ప్రసన్న భోజనానికని లేచాడు. స్నానం చేసి తర్వాత, కరుణ అందిచ్చిన లుంగీ కట్టుకుంటూ, "వో బ్యూటిఫుల్ ప్రోగ్రాం ఎరేంజ్ చేశాను కరుణా ఈరాత్రికి!" అన్నాడు.

"ఏమిటది?" కరుణ కళ్లు మిలమిలలాడాయి.

"ఇవ్వాళ పౌర్ణమి. సముద్రం మంచి పోటుమీద ఉంటుంది. ఆ తరంగాలతో మన మనస్సులోని తరంగాలు కూడా పోటీ పడలేవు. వాటిని చూస్తూ, నిన్ను ప్రక్కన పెట్టుకొని......"

"ఇంకా చలి పూర్తిగా తగ్గలేదండీ!"

"ఇటువంటి అవకాశాలు మళ్లీరమ్మంటే రావు కరుణా! అయినా నువ్వు ప్రక్కనవుంటే చలేమిటన? —ఎప్పుడూ చెప్పదనమే!"

"సరే. మీ ఇష్టం"

టేబిలు దగ్గర ప్రొఫెసరు నీలకంఠం గారు ప్రసన్నను ఎంతో పొగిడారు "నీలాంటి ఆదర్శవంతమైన యువకుడుండడం ఎంతో అపురూపమయ్యా! ఏమాత్రం అనూయ పడకుండా కరుణను చదివిస్తున్నావు నువ్వు! ఐ విష్ యూ ది బెస్ట్ ఆఫ్ లక్. వచ్చే సంవత్సరం నువ్వు కూడా వచ్చి ప్రీ యునిలో చేరాలి ఏం?"


"తప్పకుండానండీ! అప్పుడు మాకరుణే నన్ను చదివిస్తుంది!"

కరుణ కళ్లు అజ్ఞాభారంతో క్రిందికి వాలిపోయాయి. భోజనం చేసింతర్వాత డ్రెస్, చేసుకుని కరుణ, ప్రసన్నలు ఇద్దరూ 'షైర్'కని బయటికి బయల్దేరారు. బయట సిందూరబోసినట్లున్న వెన్నెల. వెన్నెల, వెన్నెల కలసి, గేటు తీసుకుని బయటకు నడుస్తున్న ఆ దంపతుల్ని చూసి "లక్కీ కపుల్!" అనుకొంది సబిత, మనస్సులో.

రోడ్డుమీద నడుస్తూ, నడుస్తూ ఆగి అన్నాడు ప్రసన్న. "అప్పయ్యకూడా మనతో వస్తే బావుణ్ను!"

'ఊ!' కరుణకు అంతకన్నా తన అభిప్రాయం చెప్పడం ఇష్టంలేదు. భర్త సన్నిధిలో ఉండగా బావగారైనా పర పురుషుడే! ఆ పర పురుషుని ప్రసక్తి ఎందుకు?

ప్రసన్న, మన్మథుడు పొగడడం మొద



[illegible] తెలిసి ఉండి, తెలిసి ఉండనీ, అతని తెలిసి చేటలు, అన్నీ పోగొట్టుకున్నాడు. [illegible] కోపం పట్టలేక అన్నది. "ఇంకా [illegible] ఉండదా?"

"ఏం? మా అన్నయ్యంటే నీకు ఇష్టం లేదా?"

కరుణ ఆలోచనగా అన్నది. "ఎందుకులేదు? అందుకేగా, వాసుగారికిపిల్లని కూడా మాట్లాడి ఒప్పించింది? కాని నాకు తెలియకుండా — ఆ అమ్మాయేం!..."

అప్పటికి వాళ్ళు సముద్రం దగ్గరకు వచ్చేశారు. [illegible] సముద్రం [illegible] ఉంది కొందరికి. మరికొందరికి ప్రశాంతంగా ఉంటుంది. వినలే సముద్రాన్ని ప్రశాంతం వారికి. తరంగాలు ఒడ్డుకు వచ్చి తిరిగి వెనక్కి తిరుగుతున్నాయి. నీళ్ళమీద వెన్నెల వెండిలా ప్రకాశిస్తోంది.

ఆసక్తితో చూస్తున్న తర్వాత, కరుణ ఆమె గట్టిగా తనవేపుకు లాక్కుని ముఖం తన ముఖం దగ్గరగా పెట్టి, "వాడికి ఇంకో అమ్మాయిని ఎందుకు? నువ్వున్నావ్ కదా?" అన్నాడు. ప్రసన్న! అతని గాఢంగా కౌగిలించుకుని, రక్తం చిమ్మేట్టు ఆమె పెదవి కొరికాడు.

"అమ్మో!" కరుణ బాధతో దీనంగా అరిచింది. అతనన్న మాట అర్థం చేసుకుని, "అదేమిటి?" అన్నది భయం భయంగా. అతన్ని విడిపించుకోవాలంటే

కరుణ

ఆమెకు భయం వేస్తున్నది.

ప్రసన్న ఆమె అభ్యంతరం, ఆవేశం చూసి కాళ్ళమీద పడేట్లుగా నుంచున్నాడు. "వాడు తెలిసిపోయిందని భయంగా ఉందా? భయం వద్దు. నువ్వు వాడికి ఉంపుడు గత్తెవు కావచ్చు కానీ పెళ్ళాం కాదు! [illegible] దానికి అంత భయపడటం అనవసరంలే!"

కరుణ కళ్ళప్పగించి అతనివేపు చూస్తూ ఉండిపోయింది. మెల్ల మెల్లగా అతను చెప్పింది అర్థమై, ఒక్కసారిగా అతని కాళ్ళు పట్టుకుని, "ప్రసన్నా! మీరు పొరపాటు పడ్డారు! మీకు ఇలా అనుకోవడానికి అసలు మనసెలా వచ్చింది?" నేను.. ..నేను....అన్నట్టు మీరనుకున్నారా? అంటూ కంటికి కడివెడుగా కన్నీరు కార్చసాగింది.

ప్రసన్న లేచి నిలబడ్డాడు ఇసుకమీద కూర్చుని పడివున్న ఆమెవైపు చూస్తూ, "ఏం? పతివ్రత దివినుండి దిగివచ్చిన దేవతవా? — నువ్వు ఆడదానివేగా?" అన్నాడు పళ్ళు కొరుకుతూ.

విడుమ్మాటే మాట్లాడలేకపోయింది కరుణ "అవును! ఆడదాన్నే! అందుకనే ఈ అవమానానికి లోనయ్యాను!" మెల్ల మెల్లగా ధైర్యం తెచ్చుకుంది. దుఃఖాన్ని దిగమ్రింగి అడిగింది. "ఏం ఆధారాలు చూసుకుని మీరు నా మీద ఇంత అభాండం వేస్తున్నారు?"

ప్రసన్న జేబులోని ఫోటోలు తీసి ఆమె ముఖంమీద విసిరికొట్టాడు. ఫోటోలో మనుషులిద్దరూ కౌగిలించుకున్నట్టు ఆ భంగిమలో ఉన్నాయి. కరుణ వణుకుతున్న చేతితో వాటిని తీసుకుని చూసింది. చూసిన తర్వాత ఆమెలో చలనం లేదు.

"ఏం మాట్లాడవేం? — ఇదిగో, ఇవి ఎవ రివి?" ప్రసన్న గర్జిస్తున్నాడు.

"ఎవరికీ [illegible] ఈ ఫోటో తీసింది? మా [illegible] ఇష్టం [illegible]?" కరుణతో మళ్ళీ [illegible] ప్రశ్నించింది.

"[illegible] ఇది [illegible] అని?" ప్రసన్న [illegible].

"అబద్ధం. పచ్చి అబద్ధం, నేను అప్పుడు, వాసుగారితో మాట్లాడాను. మాట్లాడి వెంటనే [illegible] వెళ్ళిపోయానా? అయినా, అలవాటులేని దారి కంటే నేను [illegible] వచ్చింది [illegible] దారితో పరిచయం చాటవలసి వస్తుందని, వాటి వాటికోసం మా విచారం. ఇన్ని మీకు చెప్ప డెవరు? తోటల్లో ఉండగా, కారులో ఉండగా వేషం వేస్తుండగా, ఫోటోలు తీసి. అవి మాకు చూపించి, వాటిని మీరు నమ్మి... ఇందుకేనా నన్నిక్కడకు తీసుకువచ్చింది?"

"ఛీ ఛీ కులటా! అప్పటికైనా నిజం చెప్పావని ప్రతిమాలుకుంటున్నాను." ప్రసన్న నుంచొన్నవాడు కూచున్నాడు. ఆమె గొంతు రెండు చేతులతోనూ గట్టిగా పట్టుకొన్నాడు. నొక్కుతూ, "చెప్పు నిజం చెప్పు. నువ్వు భ్రష్టురాలివైనావా కాదా? నిజం చెబితే నిన్ను వదిలేస్తాను. నువ్వు సుఖంగా వాడితో కాపురం చేయొచ్చు" అంటూ అడిగాడు. అతని చేతుల్లో పక్షిలా గిలగిలా కొట్టుకుంటోంది కరుణ. "అబద్ధం. అబద్ధం మీదంతా భ్రమ. భ్రమ ..." ఆమె కంఠ స్వరం క్రమక్రమేపీ బలహీనమైపోతున్నది.

ప్రసన్న ఆమెను వదిలేసి లేచి నిలబడ్డాడు. ముఖం మరోవేపుకు త్రిప్పుకొంటూ అన్నాడు. "వెళ్ళిపో! నా ఎదుటి నుండి వెళ్ళిపో! నిన్ను చంపలేను. నిన్ను చూస్తూ బ్రతకలేను."

కరుణ లేచి నిలబడింది. "ఎక్కడికి

రచయితలకి మనవి

1—4—1966 తర్వాత వ్రాత ప్రతులని తిప్పి పంపే విషయమై కొత్త పద్ధతిని అవలంబించవలసి వస్తున్నది. 1—4—1966 వరకూ మా కార్యాలయం చేరే వ్రాత ప్రతులతోబాటు తగు మాత్రం తపాలా బిళ్ళలు జత పరచినట్లయితే తిప్పి పంపే ప్రయత్నాలు ఎప్పటిలాగే జరుగుతాయి.

1—4—1966 తర్వాత మా కార్యాలయానికి చేరే వ్రాత ప్రతులతో బాటు రచయిత (త్రు) లు తమ పేరు: చిరునామాతోబాటు తగు మాత్రం తపాలా బిళ్ళలు అతికించిన కవరులు పంపాలి. ఆ తేదీ తర్వాత ఇటువంటి (సెల్ఫ్ ఎడ్రెస్డ్ ఎన్వలప్స్ విత్ స్టాంప్స్) కవరులతోబాటు వచ్చిన వ్రాత ప్రతులే తిప్పి పంపటం జరుగుతుంది.

ఉత్త తపాలా బిళ్ళలు జతపరచి పంపరాదు!

రచయితలు ఈ నిబంధనని గమనించి ఎప్పటివలె మాతో సహకరించ గలరని ఆశిస్తున్నాము.

సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వార పత్రిక.

వెళ్ళను? వచ్చి అతన్ని కౌగిలించుకుంది. మీరు తప్ప నాకు ఆధారమేమిటి? మీరు లేక నేనెల్లా బ్రతకగలను?"

ప్రసన్న, ఆమెను విసిరి ఇసుకలోకి దూరంగా తోసేశాడు. "అది కల్ల. నువ్వు బ్రతకడం నాకు ఇష్టంలేదు. ఒకవేళ బ్రతికినా, ఇహ నీకు నాతో కాపురంచేసే యోగ్యతలేదు. కరుణ అతనివేపు విహ్వలంగా చూపింది. ఇసుక తడి తడిగా ఆమెకు తగుల్తోంది. అల కాళ్ళవరకూవచ్చి, కుచ్చెళ్ళు తడిపి, వెనక్కు పారిపోతోంది. "మీతో కాపురం చేయకుండా నేను బ్రతికి ఉంటా ననుకోవడం మీ భ్రమ. నాకు కావలసినది విలువలు. బ్రతికి ఉండాలన్న ఇచ్ఛకాదు. జీవచ్ఛవంలా బ్రతకడం కాదు గుక్కెడు ప్రాణం నిల్పుకోడంకాదు. ఈ మహాసముద్రం తనలో ఎన్ని ప్రాణులను ఇముడ్చుకొని వాళ్ళకు శాంతిని ప్రసాదించిందో! మీరు తృణీకరించినా, ఈ సముద్రం నన్ను తిరస్కరించదు"

"ఆమాత్రం అభిజాత్యం నీకు ఇంకా మిగిలి ఉన్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను."

ప్రసన్న ఆమెవేపు కడసారిగా చూసి, కదలి వెనుకడుగ్గా వెళ్ళిపోయాడు. వెళ్ళిపోతున్న అతన్ని ఆఖరుసారిగా చూపింది ఆమె. ఎలుగెత్తి, 'ఏమండీ!' అంటూ పిల్చింది. నమస్కారం అక్కడినుండేచేసింది. "చేయని పాపానికి శిక్ష ననుభవిస్తున్నాను!!" అని, దిక్కులు కరిగేట్లు రోదించింది. సముద్ర ఘోషలో ఆమె రోదనం ఆమెకుతప్ప మరొకరికి వినిపించలేదు. దూరంగా వెళ్ళి, మమత తెంచుకోవడంచేత కాక ఒక్కసారి వెనక్కుతిరిగి చూశాడు ప్రసన్న. చీరకుచ్చెళ్ళు, పమిటచెంగు నీళ్ళపై తేలిపోతుండగా, పసిబిడ్డలా అలలపై ఆడుకొంటున్నట్లున్న విగతజీవి కరుణ కన్పించింది అతని నర నరాలోంచి ఒక దుఃఖపు పొరవచ్చి అతన్ని ముంచెత్తింది. నిగ్రహించుకోలేక, "కరుణా! కరుణా!" అంటూ అక్కడే కూలబడి ఏడ్వడం ప్రారంభించాడు.

(సశేషం)

పాత క్రొత్తల మేలుకలయిక

పేరి భాస్కరరావు

ఈ మధ్య పత్రికలో మిత్రులొకరు 'వింత తెలుగు' అనే శీర్షిక క్రింద తెలుగుభాష ఏవిధంగా 'కలుషితమై' పోతూందో తెలియజేశారు. వారా విషయంపై తీసుకొన్న శ్రమ అభినందనీయమే. వారివ్యాసంలోని కొన్ని ముఖ్యమైన విషయాలు ఇప్పుడు చర్చించవలసి ఉంది

సజీవభాషను, సజీవంగా ఉంచాలంటే ఎవరూ, ఏవిధంగాకూడా ఆభాషను శాసించరాదు. భాష అన్నది వ్యక్తిగత విషయంకాదు సామాజికం పలువురు సామాజికులు ఏభాషను ఏవిధంగా మలచుకొంటే ఆభాష అవిధంగానే పరిణమిస్తుంది సామాజికులు త్రిప్పుకొనే విధంగా తిరగని భాష త్వరలోనే నశిస్తుంది

ప్రస్తుతం 'వింతతెలుగు' గూర్చి ఆలోచిద్దాం రచయిత తమ వ్యాసంలో మూడు ఉదాహరణ లిచ్చి 'ఇది తెలుగేనా!' అని ఆశ్చర్య పడ్డారు. అదితెలుగే. ఎప్పుడూ మనం తెలుగు 'ఇది' అని భావించలేం ఏమంటే 'నిజమైన' తెలుగుభాషని పించని ప్రతిచోటా 'ఇది తెలుగేనా'! అని ఆశ్చర్య పడుతూంటే, తెలుగు చదివే మనకి 'ఆశ్చర్యమే' మిగులుతుంది దానికి కారణం నిజమైన (అచ్చ) తెలుగు మనం ఎక్కడా ఉపయోగించడం లేదు. ఒకవేళ ఉపయోగించినా ఆభాషను బోధపరచుకొనే 'నిజమైన' తెలుగువారు లేరు

వారిసందర్భంలో ఉదహరించిన ఒక వాక్యం తీసుకొందాం.

"ఏభార్య అయితే ఆనంద డోలికల్లో ఊపుతుందని ఆశపడ్డానో ఆభార్యేనన్ను విడిచిపెట్టి తిరుగింటి పుల్లయ్యతో లేచిపోయాక నాకీ జీవితం ఎందుకూ"?

ఈవాక్యంలో ఉన్న తప్పేమిటి? వాక్యనిర్మాణం తప్పన్నారు రచయిత. ఇటువంటి వాక్యనిర్మాణం 'తెలుగు సాంప్రదాయం మాత్రం కాద'న్నారు. 'ఇటువంటి సాంప్రదాయం సంస్కృతంలోనూ తజ్జన్యములైన ఉత్తరాది భాషల్లోనూ ఉంది' అని వారన్నారు. సంస్కృతంలో ఉన్న వాక్యనిర్మాణ పద్ధతిని తెలుగులో వాడుతున్నప్పుడు అచ్చెరువొంద నక్కరలేదు సగానికి పైగా సంస్కృత పదములనే వాడుతున్న తెలుగుభాష, సంస్కృతములోని వాక్య నిర్మాణ పద్ధతులను అనుసరింప వీలుంది

సంస్కృతభాషను అనుకరించినా పరవాలేదు. కాని ఆ అనుకరణ జన్యములైన వాక్యములు వినసొంపుగా లేదన్నది ఆయన అభిప్రాయము అయి ఉండవచ్చు ఇక్కడ ఒకమాట చెప్పవలసి ఉంది ప్రతిభాషకు రెండు రూపాలుంటాయి, గ్రాంధికమనీ, వ్యావహారికమనీ ఒకకావ్యంలో పూర్తిగా వ్యావహారిక భాషనే ఉపయోగించాలి అని పట్టుబట్టి కావ్యం రచించినా ఎక్కడో ఒకచోటవ్యావహారికభాషా వ్యతిరిక్తమయిన శైలి దొరకకమానదు ఆ వాక్యరచన ఆ ప్రదేశంలో అలా అందంగా ఉంటుంది. ఆ 'రీతి'యే అచ్చటిరసాన్ని ప్రకాశింప చేస్తుంది. అందుచేత నవలల్లోకాని, కావ్యాలలోగాని కనిపించే విశిష్టపదరచన వ్యావహారిక భాషలో కనిపించదు కనిపించినా ఎబ్బెట్టుగా తోస్తుంది.

విమర్శకుల ఉద్దేశం మరియొకటి అయిఉండవచ్చు—ఆయాభావాల్ని వ్యక్తం చేయుటానికి ప్రత్యేకంగా సంస్కృతభాషా విశిష్టమైన 'రీతు'లనే ఎందుకు ఉపయోగించాలి ? తెలుగుభాషలో మాత్రము అటువంటి భావాన్ని స్ఫురింప చేయుటానికి సరైన రీతులు లేవా? ఉండవచ్చు కాని, అచ్చటకవికి, భావోద్రేకంలో అటువంటిపదరచన స్ఫురించింది అందుకే అవిధంగా వ్యక్తం చేసాడుకవి. దానిలో తప్పేమీ లేదు.

ఇప్పుడు కవి మరియొక విధంగా పదరచనచేస్తే కవిహృదయగత భావం మనకా కావ్యంలో కనిపించకపోవనూ వచ్చు. సహృదయ హృదయాహ్లాదకారి కాకపోవనూ వచ్చు. ఏటొచ్చీ ఆపదరచనే వ్యావహారికంగా వాడుతే ఎబ్బెట్టుగా తోచవచ్చు ఏమంటే పైనచెప్పినట్లు వ్యావహారిక భాషకీ గ్రాంధికానికీ కొన్ని తేడాలున్నాయి.

ఇకపోతే, వారిఢిల్లీ బంధువుల పిల్లలు అలాంటి వాక్యప్రయోగాలు చెయ్యటం, వారికి వ్యావహారిక భాషాజ్ఞాన శూన్యత్వంవలననే జరుగుతూంది. మేము పైనచెప్పిన, (వాడుకలో వ్యావహారికభాషకీ, గ్రాంధికానికీ ఉండే) తేడాకి ఇదే ఉదాహరణ.

* * *

విమర్శకులు విమర్శించిన మరియొక వింత రూపం, మన నవలల్లో కథలలో 'ఆడపాత్ర ఎంత ముసలిదైనా, ఎంతమంచిదైనా గౌరవించడం అనవసరం' అందుకతనిచ్చిన ఉదాహరణ. "అవధానిగారు తావళం తిప్పుకుంటూ జపం చేసుకొంటున్నారు పార్వతమ్మ వంటపనిలో తలమునకలవుతూంది".

ఇందులో అవధానిని'గారు' అని ఎందుకన్నారు? అలాంటప్పుడు పార్వతమ్మను కూడ'గారు' అని ఎందుకు పిలవలేదు? అనేది వారిప్రశ్న.

మనస్తత్వ శాస్త్రజ్ఞులు చెప్పినట్లు కవి తన కవిత్వంలో తనవ్యక్తిత్వాన్నే చిత్రించవచ్చు. ప్రస్తుతం ఉదాహరణలో కవి, అవధానిగారిలో పితృత్వాన్ని, పార్వతమ్మయందు మాతృత్వాన్ని ఊహించిఉండవచ్చు అందుచే తండ్రిని సంబోధించినట్లు అవధానిని 'గార'ని, పార్వతమ్మను 'అమ్మ' అని పేర్కొని ఉండవచ్చు. అసలు స్త్రీకి 'అమ్మ' అనే పదమే గౌరవవాచకము. అటువంటప్పుడు విమర్శకులు, స్త్రీలకు గౌరవము ఇవ్వటము లేదని ఎందుకు బాధపడ్డారో తెలీకుంది.

* * *

"కొన్ని ఇంగ్లీషు మాటలు యధాతథంగా వచ్చిపడ్డాయి" అని వారు తెలిపారు. "అతిపరిచయం వలన అవి ఎబ్బెట్టుగా కనిపించడం మానేశాయి"అని మరల వారే ఒప్పుకొన్నారు. 'అతిపరిచయం' అంటే హెచ్చు మందికి చాలసార్లు వినిపించడం. అంత మంది అనిమాట్న ఆపదాల్ని ఉపయోగించి,వారి హృదయ గతభావాల్ని తెలియజేస్తున్నారంటే ఆభాషలో ఆమాటలు అంతర్గతములై పోయియున్న మాట. "ఇంగ్లీషుతోపరిచయం లేనివాళ్ళు ఈవాక్య నిర్మాణము ఇలా చెయ్యర"ని వారన్నారు. అంటే ఇటువంటి ప్రయోగాలు ఇంగ్లీషుతో పరిచయమున్న వాళ్లే చేస్తారన్న మాట మరి, ఇంగ్లీషుతో పరిచయం లేనివారుకూడ ఆమాటల్ని అర్థం చేసుకొంటున్నారు అంటే ఆవాక్యాలకి అర్థంతెలీ పోలేదు. ఆవాక్యాల్ని బట్టి, ఆపాత్రయొక్క లేక కవియొక్క భావాన్ని సహృదయులు అర్థం చేసుకొంటున్నపుడు, ఆవాక్యాలు అర్థవంతములని తేలుతున్నది. ఇంగ్లీషు భాషలోనిపదములను ఎలా తెలుగు గ్రహించగలదు అని అనుమానం రానక్కరలేదు సంస్కృత పదాల్ని గ్రహించినట్లే ఇంగ్లీషు పదాల్ని గ్రహించ గలదు.

ఏభాషైనా, ఎప్పుడైతే పైభాషలన్నిటినుంచి హెచ్చు పదాల్ని గ్రహిస్తుందో, అప్పుడే ఆభాష వృద్ధిలోకి వస్తుంది. ఉదా: ఇంగ్లీషు భాష.

* * *

సంస్కృత భాషలో విభక్తులు ఎనిమిది. తెలుగులో కూడ విభక్తులు ఎనిమిది అనే భ్రమతో మనం ప్రయోగాలు చేస్తున్నాం అని వారన్నారు. వారి ఉద్దేశంలో తెలుగు విభక్తులు రెండే, ప్రధమ. ఉదా: రాముడు, ద్వితీయా, ఉదా: రాముని, ఈ ద్వితీయా విభక్తిలోనే మిగతా 'విభక్తి ప్రత్యయా ల'న్నిటిని (అంటే తృతీయా, చతుర్థీ, పంచమీ షష్టి, సప్తమీ మరియు సంబోధన) చేర్చేస్తే లాఘవ ముంటుందని అతని ఊహ. అప్పుడు ప్రధమావిభక్తి ప్రత్యయములు మినహా మిగతా విభక్తి ప్రత్యయాలు ద్వితీయావిభక్తిలో చేర్చబడతాయి. చేర్చుకొనే వానికి అంతా కలగాపులగంగా కనిపిస్తుంది. అలాకాకుండా రూపసాదృశ్యాన్నిబట్టి విభక్తి ప్రత్యయాలను గుంపులుగా ఏర్పాటు చేస్తే వ్యాకరణం చేర్చుకొనేవానికి సులభంగా ఉంటుంది. ఈపద్ధతినవలంబిస్తే సంస్కృత విభక్తి ప్రత్యయముల విభజనరీతిగనే తెలుగులో కూడ జరుగుతుంది

ఇలా విడదీయుటం వలన ఒకదానికొకటి సంబంధం లేని మూడు ప్రత్యయములు ఒక గుంపు లోనికి వస్తాయి. మిగతా విభక్తులలోని ప్రత్యయముల ఒకదాని కొకటి సంబంధము కలిగినవే. ఇప్పుడు కొన్ని ప్రత్యయాలు తీసుకొని ఆలోచిద్దాం ని,ను,ల, కూర్చి, గురించి, వలన, కంటె పట్టి, వీటిలో మొదటి అయిదింటికి ఒక దానితో మరియొకదానికి సంబంధమున్నది. కాని మొదటి అయిదింటితోనూ రెండవభాగములోని మూడింటికి ఎటువంటి సామ్యంలేదు అటువంటప్పుడు రెండుభాగములను వేరుగా ఉంచితే మంచిదా? కలిపి ఉంచితే మంచిదా? మొదటి ఉద్దేశమే బాగు

ళ్ళను తీసేస్తోంది ఏమంటే ఒకదానితోమరి యొకదానికి పూర్తిగా సంబంధంలేని వాటన్ని టినీ వేరువేరు భాగములుగా చేసి వాటిలో వాటికి సంబంధమున్న ఒక్కొక్క భాగంలో ఉంచటమే ఉచితం గనుక

అందుచే ఇప్పుడున్న విభక్తులను మార్చుట,

పాత క్రొత్తల మేలు...

ఒక విభక్తిలో మరియొక దానిని కలిపివేయుట సాహసం మాత్రమే

అంచేత మేము చెప్పేది "తెలుగుభాష కొంద రికి వింతగా కనిపిస్తే కనిపించవచ్చు వారి ఉద్దేశప్రకారం అభాషలో కొన్ని మార్పులువస్తా యి. సజీవభాషకు మార్పు సహజం. చైతన్య భాషకు ఆనకట్ట కట్టడం అభాషప్రగతిదృష్ట్యా ప్రమాదకరం. విమర్శకుల ఉద్దేశం కేవలం భాష యొక్క పరిణామాన్ని సూచించడమే అయితే ఆవిమర్శ యొక్క అవసరం చాల తక్కువ" ●



భైరవపురం పల్లె గాని, పట్టణంగాని మధ్యరకం గ్రామం. ఆ గ్రామంలోని ప్రజలకు దైవభక్తి, పాపచింతనా కల్గిద్దామనే సదుద్దేశంతో, తద్వారా వారిని తరింప జెయ్యాలనే మహదాశయంతో రాఘవ శాస్త్రిగారు ఒకనాటి సాయంకాలం, ఆవూరికి వచ్చే ఏలూరు బస్సులోంచి దిగారు. సత్రంలో మకాంచేసి, మర్నాడు ప్రొద్దున్న ఆ వూళ్లోని పెద్దల్ని కలుసుకుని తన పురాణం ఏర్పాటు చేయించమని కోరడానికి బయల్దేరారు.

ఆ వూళ్లో బాగా ధనికుడైన కృష్ణమనాయుడుగారు వూళ్లో లేకపోవడం, మరో పెద్దమనిషి సుబ్బారావుగారికీమధ్య ఒంట్లో బాగులేకపోవడం, పంచాయితీ ప్రెసిడెంటు రామయ్యగారికీ రాబోయే ఎన్నికల హడావుడితో తీరుబాటు లేకపోవడం వల్ల, తన పురాణం చెప్పించే నాథుడే కన్పించలేదు రాఘవశాస్త్రిగారికి. ఆయన గొప్ప పౌరాణికుడు. రామాయణం చెప్పడంలో దిట్ట. సంస్కృత పాండిత్యమే కాక సంగీతంలో మంచి ప్రవేశం కలవాడు. వయస్సు నలభైకి దగ్గరలో ఉంటుంది. చక్కని వంకీలు తిరిగిన క్రాపింగు, మధ్య పాపిట తీసి దువ్వబడి, ఆయన ముఖానికి ముఖ్యాకర్షణలా, నల్లగా నిగనిగ లాడుతూంటుంది. నుదురు విశాలమైనా, కనుబొమలు కొంచెం లోపలికి పోయినట్లుండి, పళ్లెత్తు కావడం వల్ల, నవ్వితే ఆయన మొహం గాజుకప్పు మధ్యకి పగిలినట్లుంటుంది. కళ్లు పెద్దవే గాని, గోల్డు రిమ్ కళ్లజోడు వాటిని మరింత పెద్దవిగా కన్పించి కొంచెం వికృతంగా ఉన్నట్లుంటాయి. మనిషి రంగు ఎరుపే, పొట్టిగా, చిన్న బొజ్జతో, ఖద్దరు పంచె, చొక్కా పైమీద ఇస్త్రీ వోణితో మొత్తానికి చూసిన వారి కొక సంగీత విద్వాంసుడిలా స్ఫురిస్తాడు. అతన్ని చూసి ఎవరూ పౌరాణికుడనుకోరు. దువ్వని గుండుమీద పిలక పెట్టుకుని పైన చొక్కా లేకుండా, సనాతన సాంప్రదాయంలో పురాణాలూ, హరికథలూ చెప్పడం చాలామంది మానేస్తున్నారు కాబట్టి అదోక విశేషం కాదని, అసలా మాటకొస్తే తను చెప్పేది రామాయణ ఉపన్యాసమని ఆయన అంటూంటారు. వినేవాళ్లెవరూ దానికి అర్థాంతరం పెట్టలేదు.

రెండు రోజులు తిరగ్గా తిరగ్గా చివరికి ఆ వూళ్లో సత్యంగారనే ఒక ఆసామి, తన ఇంటి సావిట్లో పురాణం చెప్పించడానికి అంగీకరించారు. అంతేకాకుండా, భైరవపురంలోని ఒక ఆయుర్వేద డాక్టరుగారు ఆయనకు అన్నివిధాలా సహకరించ దల్చాడు, తను రామభక్తు డవడంవల్ల. ఆయన పేరు శివరావుగారు. సాధుగా, కొంచెం వంగిన నడుంతో నడుస్తూంటారు. పొడుగాటి ముక్కు, కోల మొహంతో గంభీరంగా కన్పిస్తాడు. వయస్సు అరవై దాటింది. లోకంలోనూ అందులోనూ భైరవపురంలోనూ పాపం విపరీతంగా పెరిగిపోయిందనీ, ఇలాంటి సత్కాలక్షేపం ప్రజలకు చాలా అవసరం అని శివరావుగారూ, సత్యంగారూ అంటుంటారు. తనకి కొంచెం ఇబ్బంది కలిగినా, పురాణానికి ఎంతోమంది జనం రారని, అయినా నాలుగు రోజులే కదా అని, అందువల్ల తను సావిడి ఇవ్వాలనే అభిప్రాయం సత్యంగారి కుంది.

పురాణం ప్రారంభమైంది. రెండు రోజులు జరిగేసరికి పురాణం బాగా చెప్తున్నారనే సంగతి వూళ్లో వ్యాపించింది. రోజురోజుకూ శ్రోతల సంఖ్య పెరగసాగింది. మొదట్లో శ్రోతలు తనకు కలిగించిన నిరాశ ఫలితంగా, పురాణం తొందరగా ముగించేద్దామనుకున్న శాస్త్రిగారు, రెండు రోజుల్లో ప్రజల్లో వ్యాపించిన ఉత్సాహం చూసి, మెయిలు బండి స్పీడు నుంచి పురాణాన్ని ఒంటెద్దుబండి నడకకు దింపేశారు. తత్ఫలితంగా వారం రోజు లయ్యేసరికి, పురాణం బాలకాండ కూడా పూర్తికాలేదు. అహల్యా శాపవిమోచన ఘట్టమే ఒక రోజంతా చెప్పారు. రోజురోజుకీ ఎక్కువవుతున్న జనాన్ని చూసి సత్యంగారు ఒక విధంగా సంతోషించినా, మరోకవిధంగా విచారించి, వారం రోజులకన్నా ఎక్కువకాలం తను సావిడి ఇవ్వలేమని చెప్పేశారు. రాఘవ శాస్త్రిగారు ఆఖరి రోజున పురాణం ఇలా ముగిసిపోవలసిందేనా,

సుగంధ తరువు

రంగధామ

అని దిగులు పడేసరికి, సభలోని కొందరు వెంటనే పడుంకట్టి, ఆ వూళ్లోని రామా లయంలో మర్నాటికి అన్ని ఏర్పాట్లూ చేస్తామని హామీ యిచ్చారు. సత్యంగారు శాస్త్రిగారికి పంచెల చాపిచ్చారు ఆరోజున. శివరావుగారు, శాస్త్రిగారి అనుమతిపై పది నిముషాలు మాట్లాడుతానని, అర గంటసేపు ఉపన్యాసం యిచ్చారు. అందులో శ్రీరవపురం పుట్టుపూర్వోత్తరాలన్నీ చెప్పుకు వచ్చి, వూళ్లో పెరిగిపోతున్న అవినీతి తగ్గాలంటే ప్రజలంతా, పురాణానికి విధిగా హాజరవ్వాలనీ, ఇంకా ఎవేవో తమకు తోచిన మంచివాక్యాలు చెప్పారు. మరో ఇద్దరు కూడా శాస్త్రిగారిని పొగుడూ, కొంచెం సేపు ఉపన్యాసం ఇచ్చారు. అందులో ఒకా యన గంగరాజుగారని ప్రముఖ వర్తకుడు. మొత్తానికి ఆ రోజుతో సత్యంగారి బరువు తీరిపోయింది.

మర్నాడు, రామాలయంలో కొత్తగా వేయించిన విశాలమైన పందిరిలో, మైకు ఏర్పాటుతో, పురాణం ప్రారంభమైంది. శాస్త్రిగారికి మంచి వాగ్ధాటి వుంది. కంచులా ఖంగుమని మ్రోగే గొంతుక వుంది. ఆకర్షణీయంగా చెప్పగల శక్తి వుంది. అప్పుడప్పుడు కొన్ని పిట్టకథలూ, చమత్కార ప్రయోగాలూ చెప్పూ, సభారంజకంగా పురాణం సాగిస్తారు. రోజు సాయంకాలం ఆరు గంటలకు ప్రారంభమయ్యే పురాణ కాలక్షేపం ఊళ్లో అన్నివర్గాలవారినిఆకర్షిస్తూ, రాత్రి తొమ్మిది, పది గంటల దాకా సాగుతూండేది. వచ్చిన ప్రజానీకం అంతవరకూ ఓంతో ఓపికగా వినేవారు.

ఇటువంటి కాలక్షేపాలు కొత్త వయసు మళ్లిన వారినే ఆకర్షిస్తాయనే అభిప్రాయం కొందరికుంది. కాని ఈ రామాయణ కాలక్షేపానికి వయసుతో వున్న ఆడవారే కాక, పెళ్లికాని అమ్మాయిలు కూడా ఎంతో రావడం మొదలెట్టారు. వాళ్లలో భక్తి అలా పెరిగిపోతూంటే తాము వెనుకంజ వెయ్యకూడదని, యువకులు కూడా చాలామంది యథాశక్తి కాలక్షేపానికి హాజరు కాసాగారు. పురాణంలో శ్రవణమే ముఖ్యం

సుగంధతరువు

కాబట్టి చెవుల్ని పురాణానికి అప్పజెప్పేసి, కళ్లను మాత్రం తమకు కావలసిన వాటి కోసం వెదుక్కోనిచ్చేవారు యువతీ యువకులు. కాస్త అందమైన ఒక అమ్మాయిని చూసి ఒక యువకుడు తన ప్రక్కనున్న స్నేహితుడితో, "ఆశాపరేఖ్‌లా వుందిరా." అని మెల్లిగా అంటే, రెండోవాడు, "రోజూ వస్తుందిగా, ఎవరి తాలూకో కనుక్కుందాం వుండు." అని ధైర్యం ఇచ్చేవాడు. పురాణం వింటే పుణ్యం వస్తుందనే నమ్మకం కల తలిదండ్రులు, వయసులో వున్న తమ పుత్రికలు, మరొకందుకు బయటకు వెళ్లడానికి సమ్మతింపకపోయినా, పురాణానికి వెళ్లడానికి అనుమతించేవారు. ఈవిధంగా, చాలా కాలం క్రింద విడిపోయిన ప్రేమికులు మళ్లీ ఒకర్నొకరు చూసుకునే అవకాశం కల్గింది. "మీ ఫ్రెండు గిరిజ, పురాణానికి వస్తోందిరా" అని, రాజాతో శేషగిరి చెప్పేశాడు. మరునాడే రాజా పురాణానికి హాజరై తన భక్తి శ్రద్ధల్ని ప్రకటించుకున్నాడు. అతనికి బాధ కలిగించిన విషయమల్లా గిరిజ ఒకర్తే కాక, ఒక ముసలావిడ కూడా ఆమె వెంట రావడం. ఈ ముసలి పీనుగ ఇంటి దగ్గర పడుండక, పురాణాని కెందుకో అని తిట్టుకున్నాడు.

గిరిజా, రాజాల ప్రణయగాథ రెండేళ్ల క్రింద ప్రారంభమై, మూణ్ణెల్ల క్రితం హఠాత్తుగా ఆగిపోయింది. గిరిజ, వ్యాపారస్థుడైన సుదర్శనంగారి అమ్మాయి. స్కూలుఫైనలు పాసవడంతో చదువాపేసినా ఇంట్లో ఉరికే కూచోలేక టైపు నేర్చుకోవడానికి ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్తూండేది. అదే సమయంలో, దారిలో ఒక పుస్తకాల కొట్టు దగ్గర రాజా అనే యువకుడొకడు, అందమైన టెరిలిన్ దుస్తులతో మెరుస్తూండేవాడు. అతని కళ్లు రోజూ గిరిజ కోసం ఎదురు చూస్తూండేవి. ఆమె రెండు జడలూ, రింగులూ, పరికిణీ మీద వోణీ, విశాలమైన కళ్లూ అతనికి పిచ్చి గాలి, తానేమిట్లో అయిపోయి, ఆమె కన్పించకపోతే బ్రతకలేననే స్థితికి వచ్చేశాడు. గిరిజకు కూడా అందమైన ఆ ఇరవైయ్యేళ్ల యువకుడు తన కలల్ని ఆక్రమించుకుని, మనసులో ఎప్పో ఆశల్ని రేకెత్తిస్తూంటే, రోజూ ఆసమయం కోసం ఎదురు చూసేది.

దినదిన ప్రవర్ధమానమవుతున్న వారి ప్రణయానికి, గిరిజ అన్నగారొకడు విలన్‌లా దాపురించి, గిరిజను టైపు నేర్చుకోవడానికి వెళ్లొద్దని ఆర్డరు వేశాడు. అప్పటి నుంచీ రాజా మనిషిలా లేడు. ఎప్పుడూ విచారంగా దిగులుగా వుంటూ, మళ్లీ గిరిజ ఎప్పుడు కన్పిస్తుందా అని ఎదురు చూశేవాడు. అలాటి అవస్థాలంలో సమయంతో దొరికిన అప్పులా పురాణం ఒకటి వచ్చి వారిద్దర్నీ కాపాడింది.

రాఘవశాస్త్రి గారి పురాణం విన్నవాళ్లకు ముఖ్యంగా తెలిసే అంశ మేమిటంటే, ఇప్పటి కంటే రామాయణ కాలంలోనే విద్యా, విజ్ఞానం, రాజకీయ పరిస్థితులూ, అన్నీ బాగా వుండేవనీ, ఇప్పుడు మనం నాగరికత చిహ్నములు అనుకునేవి, ఆ రోజుల్లో కోతులకు కూడా తెలిసి వుండేవనీ, అందువల్ల మనం పురోభివృద్ధి చెందుతున్నామనేది కేవలం అపోహ మాత్రమేనని. ఇప్పుడు 'షేక్ హాండ్' అనేది ఒక ఫాషను అనుకుంటున్నారు. కాని అనాడు రాముడూ, సుగ్రీవుడూ కలుసుకున్నప్పుడే షేక్‌హాండు ఇచ్చుకున్నారట. ఈ కాలంలో స్నేహితులెవరైనా దూర ప్రయాణం చేస్తున్నా, రైల్లో వెళ్లిపోతున్నా, వారిని దూరం నుంచి చూసి జేబు రుమాల్నో, చేతులో ఊపడం, ఫాషనుగాను భావించబడుతోంది. కాని అనాడు హనుమంతుడు లంక నుంచి తిరిగి వస్తూంటే, కోతులు తమ తోకల్ని ఉపాయుట కాబట్టి చేతులూపడం అనేది 'సిక్టీస్‌సిక్స్' (అరవైయారు) మోడల్ కాదనీ, రామాయణ కాలం నాటిదేనని చమత్కరించాడు. అనాడు ఇప్పట్లా మనిషి చదువును బట్టి, హోదాని బట్టి జీతాలిచ్చే పద్ధతి లేదట. మనిషి యొక్క కుటుంబాన్ని బట్టి ఇచ్చేవారట. అదే నిజమైన 'సోషలిజం' వ్యవస్థ అని

శాస్త్రిగారి అభిప్రాయం. ఈనాటి లిప్‌స్టిక్‌లూ, పౌడర్లూ ఆనాడు కూడా వుండేవని, సీతాదేవికి ఋషిపత్ని ఒకామె ఇటువంటి సౌందర్య సాధనలూ, చర్మ పోషకములగు వస్తువులూ ఎన్నో ఇచ్చిందని చెప్పేరు. ఈనాడు విద్యుద్దీపాల్ని చూసి మురిసిపోతున్న మనం, రావణాసురుడు లంకలో వీధి దీపాల్నీ, ఇళ్ళ దీపాల్నీ కూడా, మణులతో ఏర్పాటు చేశాడనీ, వాటి కాంతి చాలా గొప్పదని తెలుసుకోవాలనీ అన్నారు.

శాస్త్రిగారి పురాణం వింటున్నకొద్దీ ప్రజలలో భక్తిశ్రద్ధలు హెచ్చసాగాయి. పురాణం చాలా శ్రద్ధగా వింటున్నారు జనం. కాని మంచి రసవత్తరంగా సాగే పురాణానికి, రెండుమూడు విఘాతాలు రోజూ వస్తూండేవి. అందులో ఒకటి శివరావుగారు రోజూ వచ్చి చదివే విరాళాల పట్టిక. రెండవది గంగరాజుగారి ఉపన్యాసం. మంచి ఉత్సాహపూరితంగా పురాణంచెప్పే సమయంలో, టక్కున ఆపించి, శివరావుగారు 'నేటి విరాళాల వివరాలు' అని రూపాయి మొదలు వందిచ్చినా, వారిపేర్లు చదువుతుండేవారు. అదయ్యాక గంగరాజుగారు, అయిదు నిముషాలు మాత్రమే మాట్లాడుతాననీ, శాస్త్రిగారిని అందరూ విరివిగా సత్కారం చెయ్యాలని చెప్తాననీ, స్టేజి ఎక్కేవారు. పల్చని, పొడవైన విగ్రహం, ఆయనది బట్టతల, తెల్లటి పంచె చొక్కా వేస్తారు. స్టేజి ఎక్కాడో, ఒక పట్టాన దిగడు. భక్తి, జ్ఞానం, వైరాగ్యం, అన్నిటి గురించీ, మాట్లాడి, అరగంట సేపు బోరు కొట్టి, 'మైకు' కోసం వాచిపోయిన వాడిలా ఎప్పటికీ దాన్ని వదలక, చివరికి, 'కాబట్టి భక్తాగ్రేసరులు అంతా శాస్త్రిగారికి విరాళాలివ్వాలి' అని చెప్పి స్టేజి దిగిపోయేవాడు. వీళ్ళిద్దర్నీ పానకంలో పుడక అనీ, రామాయణంలో పిడకలవేట, అని ప్రజలంతా అనుకునేవారు.

రోజూ పురాణానికి తల్లితో బాటు విధిగా గిరిజ వెళ్ళడం, ఆమె అన్నగారైన భీమారావు గమనించాడు. సత్కాలక్షేపంలో కాలం గడపడం మంచిదేగాని, పురాణం వినడానికి, గిరిజ అంత చక్కగా ఎందుకు ముస్తాబవుతోందో అతనికి అర్థంకాలేదు. ఒకనాడు తను కూడా పురాణం విందామని వెళ్ళాడు. ఆనాడు అసలు సంగతి బయటపడింది. ఆడవాళ్ళతో కూచున్న గిరిజ మాటిమాటికీ, మగవాళ్ళతో కూచున్న రాజా వైపు చూస్తూండడం, రాజా తమాషాగా నవ్వుతూండడం, ఆమె సిగ్గుతో తలవంచుకుని క్రీగంట అతనిని చూడడం, భీమారావు గమనించాడు. అతనికి వళ్ళు మండిపోయింది. హృదయం కుతకుత ఉడికిపోయింది. మర్నాటి నుండీ గిరిజను పురాణానికి వెళ్ళొద్దనగలడా? అది కుదరదే. 'ఎలాగ ఈ అక్రమాన్ని అరికట్టడం?' అని తెగ ఆలోచించాడు. మర్నాడంతా యోచించాడు. ఇంకెక్కడికైనా వెళ్ళొద్దని అనగలడుగాని, దైవ సంబంధమైన పురాణానికి వెళ్ళొద్దంటే, తన తండ్రైన సుదర్శనంగారు ఊరుకోరే! ఎలా? రోజు రోజుకీ గిరిజా, రాజాల అనుబంధం పెరిగిపోతూంటే తను చూస్తూ ఎలా ఊరుకోగలడు? ఏమైనా సరే గిరిజను అదుపులో పెట్టాలి అని ఆలోచించగా ఆలోచించగా ఒక మంచి ఉపాయం తట్టింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్ళి పురాణం గురించి తెగ పొగిడేసాడు. "నాన్నా మీరు తప్పకుండా వినితీరాలి. ఏం పురాణం! అద్భుతం! అద్భుతం!" అని తండ్రి ముందు పురాణాన్ని ఆకాశానికి ఎత్తేశాడు. "అలాగా అంతబాగా చెప్తున్నాడా! అయితే నేనూ వస్తాలే." అన్నారాయన. భీమారావు, [illegible] పురాణమనీ, గంతులేశాడు.

సుదర్శనంగారికి పురాణం వింటున్నంతసేపూ చాలా ఆనందం, తన్మయత్వం కలిగి రాజాను గాని గిరిజను గాని గమనించే శ్రద్ధ కలుగలేదు. భీమారావు ఇది చూసి కంగారు పడ్డాడు. ఆ రాత్రి మెల్లిగా తండ్రి దగ్గరకు చేరి, "తుంటరి వెధవలు కూడా పురాణానికి వస్తున్నారు నాన్నా! వాళ్ళనో కంట కని పెట్టాలి." అన్నాడు.

"ఎక్కడరా? నా కెవరూ కన్పించలేదు."


"మీ ఎడంచేతి వైపు, రెండు వరుసలకు ముందుగా ఒక రౌడీ కూచుంటున్నాడు. వాణ్ణి జాగ్రత్తగా చూడాలి. వాడు ఆడాళ్ళ వైపు తెగ చూస్తున్నాడు." అని [illegible].

"సరేలే. అలాటి వెకిలివేషాలేస్తే వెధవని పాతేస్తాను" అని తండ్రి హామీ ఇవ్వగా భీమారావు నిశ్చింతగా నిద్రపోయాడు.

మరునాడు రాజాకి గిరిజ కళ్ళల్లో ఏదో కొత్త సందేశం కన్పించింది. అంతేకాక తన వెనుక వరుసలో ఒకాయన తనవైపు తీక్షణంగా చూడడం కూడా కన్పించింది. 'దీని భావమేమి తిరుమలేశ' అని అతను మధనపడ్తూంటే, గిరిజ ఆ సమస్యను పరిష్కరించింది. ఆ అమ్మాయి కొంచెం సేపయ్యాక తండ్రి దగ్గరికి వెళ్ళి, "నాన్నా తాళాలిస్తారా, ఇంటికి వెళ్ళాలి." అంది. ఆయన తాళాలిచ్చాడు. రాజా వెంటనే ఆ వ్యక్తి గిరిజ తండ్రని గ్రహించాడు.

పురాణానికి వచ్చే జనసంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది గాని శాస్త్రిగారికి అందువల్ల వచ్చే ప్రతిఫలం ఎక్కువగా కన్పించలా. అసలాయన చాలా ఆర్థిక ఇబ్బందితో వున్నారు. ముఖ్యంగా వెంటనే తన పిల్ల పెళ్ళి చెయ్యాలి. అందువలన ఆ విషయం కొంతమంది పెద్దలతో కదుపగా వాళ్ళు, తగిన ప్రయత్నం చేస్తామని హామీ యిచ్చారు. మర్నాటి నుండి, పురాణం జరుగుతుంటే మధ్యమధ్య గంగరాజుగారూ, శివరావుగారూ ప్రజల్ని విరాళాలు బాగా ఇమ్మని ప్రార్థించసాగారు. ముఖ్యంగా హారతి పళ్ళెంలో డబ్బు బాగా వెయ్యాలని ప్రబోధించేవారు. రోజూ పళ్ళెంలో పాతికా, ముప్ఫై రాసాగింది.

సుందరకాండ చెప్తూంటే శాస్త్రిగారు ప్రజలలో భక్తి ప్రపత్తులు ఇనుమడించేటట్టు, విశేషార్థాలను బోధపరిచి విపులంగా



రామాయణ సారాన్ని తెలియజేశారు. హను మంతుణ్ణి జీవుడితో పోల్చేరు. లంకకు వెళ్ళి సీతను సందర్శించడంతో అతను విదుర్కొన్న కష్టాలన్నీ జీవుడు సంసారంలో విదుర్కొనే కష్టాలతో పోల్చారు. సీతను చూచి తిరిగి రాముడి వద్దకు వచ్చినప్పుడు. రాముడు హనుమంతుణ్ణి కౌగలించుకున్నాడు, అదే జీవ బ్రహ్మైక్యం అన్నారు శాస్త్రి గారు. ప్రజలంతా ఈ వివరణకు ముగ్ధు లయ్యారు సుందరకాండ చెప్పినంతసేపూ ఆయన గొప్ప తన్మయత్వంలో వున్నారు రోజూ ఆంజనేయ స్తుతి ప్రజలచే చేయించే వారు. సుందరకాండ పారాయణ చెయ్యటం వలన కలిగే ఫలితాల గురించి రెండురోజులు చెప్పారు. మొత్తం సుందరకాండ చెప్పడం పదిరోజులు పట్టింది. ప్రజలలో అది వింటూంటే ఉత్సాహం ద్విగుణీకృతమైంది

కాని శాస్త్రిగారి దిగులు కూడా ఎక్కు వైంది. గొప్ప సన్మానం జరుగుతుందనీ, పందల కొద్దీ చదివింపులు వస్తాయనీ ఆశిం చిన ఆయన 'ఇక పురాణం కొద్దిరోజులలో అయిపోతోంది కదా ఇప్పటివరకూ ఆ సూచన లేమీ లేవే' అని బాధపడ్డారు. తగిన కృషి ఆయన చేస్తూనే వున్నారు. పగలల్లా పెద్దపెద్ద వారిళ్లకు వెళ్ళి, తన పురాణానికి రమ్మని చెప్తూనే వున్నారు. ఎక్కడో ఏదో లోటు జరుగుతోందనీ, రావలసిన వారు కొంతమంది రావటం లేదనీ ఆయన గ్రహించారు.

అందుకు కారణం కూడా ఆయనకు బోధపడింది. దీనికి పూనుకుంటున్న శివరావు గారన్నా, మొదట పురాణం తన యింట్లో చెప్పించిన సత్యంగారన్నా, పంచాయతీ ప్రెసి డెంటయిన రామయ్యగారికి కిట్టదు. అసలు రామయ్యగారూ, కృష్ణమనాయుడుగారూ పూనుకుని వుంటే శాస్త్రిగారికి చాలా ఘన మైన సత్కారం జరిగి వుండేదని చాలామంది అన్నారు. కాని ఇప్పుడది సాధ్యంకాదు. మళ్ళీ కావాలంటె మరో నెలరోజులు పోయాక శాస్త్రిగారిని పిలిపించి తన ఆధ్వర్యంలో పురాణం చెప్పించి సత్కారం చేయిస్తామన్నారు కాని ప్రస్తుతంలో తనేమి సహాయం చెయ్య లేమని అన్నారు, అయినావాడు పురాణానికి

శాస్త్రిగారి బలవంతం మీద వస్తూనే వున్నారు.

గ్రామంలో వుండే రాజకీయాలకూ, ముఠాతత్వాలకూ ఇటువంటి సత్కార్యం బలైపోతోందే అని మధ్యవర్తులూ, ఎక్కువ స్తోమతులేని పెద్దలంతా విచారించారు. అయినా శివరావుగారూ, సత్యంగారూ, గంగ రాజుగారూ గట్టి ప్రయత్నం చేసి విరాళాలు పోగుజెయ్యటం ప్రారంభించారు. రోజూ పురాణ సమయంలో శాస్త్రిగారు విరాళాల గురించి విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా స్త్రీలకు ఆయన ప్రత్యేక విజ్ఞప్తి చేసే వారు. ఆనాడు రామదాసు, రాముణ్ణి ప్రార్థించి ప్రార్థించి, విసిగి, ఫలితం కన్పిం చక చివరికి, 'నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ' అని వేడుకున్నట్లు, శాస్త్రులుగారి పురాణానికి వచ్చే స్త్రీల నందరినీ వుద్దేశించి, వారందరూ తల్చుకుంటే తన కూతురి వివాహం వైభవోపేతంగా జరిగిపోతుందనీ, కాబట్టి ఉదారంగా విరాళాలు ఇప్పించమని కోరుతూండేవారు.

పురాణానికి హాజరవుతున్న స్త్రీలందరకూ శాస్త్రిగారంటే చాలా సదభిప్రాయం ఏర్ప డింది. వాల్మీకి, రామాయణంలోని ప్రతి పాత్రా ఎలా చిత్రించాడో, ఆయన సహేతు కంగా చెప్తూ, సీతామ్మవారి పాతివ్రత్యం, శ్రీరామచంద్రుల వారి ఏకపత్నీ వ్రతం గురించి చెప్తూ, లోకంలో ప్రతివారూ, ఆ మహోన్నత ఆదర్శాలను పాటించాలని విజ్ఞప్తి చేస్తూంటే స్త్రీలందరూ శాస్త్రిగారు కూడా అటువంటి మహోత్కృష్ట ఆదర్శా లతో జీవితం గడుపుతున్నారని విశ్వసించారు.

మొత్తానికి శివరావుగారి అవిరళ కృషి వలనా, గంగరాజుగారి అకుంఠిత భక్తి శ్రద్ధల వలనా, స్త్రీల కారుణ్య ప్రభావం వలనా, మరొక రెండురోజులలో పురాణం ముగిసిపోతుందనగా, సుమారు రెండువేలకు పైగా సొమ్ము సమకూరింది ఆ సొమ్మంతా శివరావుగారు జాగ్రత్త పరిచి, ఆఖరి రోజున శాస్త్రిగారికి సన్మానం చేయించి, ఇద్దామని సంకల్పించారు.

ఊరంతా ఈ విషయం తెలిసి చాలామంది సంతోషించారు. సుదర్శనంగారు ప్రతిరోజూ పురాణానికి హాజరవుతూనే వున్నారు ఒక నాడు ఆయన కొడుకుని పిల్చి, "ఒరే నువ్వు గిరిజకు మంచి సంబంధం చూశావురా. పిల్లవాడు చాలా బుద్ధిమంతుడు ఈరోజుల్లో అటువంటి కుర్రాళ్లుండరనుకో. ఏమి భక్తి! ఏమి శ్రద్ధా! రోజూ పురాణానికి హాజరవు తున్నాడు. పైగా నా ప్రక్కనే కూచుని నేనంటే ఎంతో గౌరవం చూపిస్తున్నాడు" అన్నారు సంతోషంగా. భీమారావుకి సందే హం వచ్చింది.

"ఎవరు నాన్నా అంత మంచి కుర్రాడు?" అని ప్రశ్నించాడు.

"ఎవరో రాజాట. వాళ్ళ నాన్న కొక పుస్తకాల షాపుంది. సంబంధం నిశ్చయం చేశాను. త్వరలో ముహూర్తం పెట్టిద్దాం." అన్నారు.

"ఆ!" అన్నాడు భీమారావు ఆశ్చర్యంతో. తలుపు చాటు నుండి ఈ సంభాషణ విం టున్న గిరిజ, "అన్నయ్యా నువ్వు పురాణానికి రావాలిరా. తుంటరి కుర్రాళ్ళు కొందరు నావైపు చూస్తున్నారు" అంది మెల్లిగా, గారంగా, వెటకారంగా. భీమారావు పళ్ళు పటపట కొరుకుతూ, "నా ఖర్మ!" అంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. సుదర్శనం గారూ, గిరిజా నవ్వుకున్నారు.

ఆనాడే సన్మానం శివరావుగారు ప్రొద్దున్నే తన యింటిలో కూచుని, గంధం తీస్తున్న భార్యతో మాట్లాడుతున్నారు పూజ కోసం గంధం తీస్తూ, ఆమె భర్తను, "ఈ గంధపు చెక్కకు చూడండి ఎంత సువాసనలిస్తుందో" అంది. శివరావుగారు, "అంతా పూర్వజన్మ పుణ్యం. మనుష్యులలో కూడా మాటు. దైవభక్తీ, సచ్ఛీలమూ, అనే మంచిగుణాలు ఎలా అబ్బుతాయో. మన శాస్త్రులుగార్ని చూడరాదూ, ఏమి పాండిత్యం! ఏమి భక్తి! ఏమి గుణం!" అని పొగిడారు. స్నానమూ పూజా తొందరగా కానిచ్చి సన్మానానికి తగిన ఏర్పాట్లు చెయ్యడానికి హడావుడిగా దుస్తులు ధరించి, ఇంట్లోంచి బయల్దేరుతూంటే సోమారావ్ ఎదురయ్యాడు.

ఆయన కొక ఉత్తరం ఇచ్చి సోమారావ్

వెళ్ళిపోయాడు. అది ఆయన గుమ్మంలో మల్బునే చదువుకున్నారు. అందులో ఇలా వుంది:

అయ్యా,

నేను మీ వూరిలో కొన్నాళ్ళుగా పురాణం చెప్తున్న శాస్త్రిగారి భార్యను. మీ వూళ్లో ఆయన పురాణం బాగా జరిగిందనీ, సుమారు రెండువేల రూపాయలు వసూలయ్యాయనీ తెలిసింది. ఈ సందర్భంలో మా కుటుంబ పరిస్థితిని మీకు తెలియజేసి, మిమ్మల్నొక ప్రార్థన చేసే సంకల్పంతో ఈ వుత్తరం రాస్తున్నాను. నన్ను మీ తోబుట్టువుగా భావించి, తగిన సహాయం చెయ్య ప్రార్థన.

మాకు ముగ్గురు కుమార్తెలు. అందులో పెద్దదాని వయస్సు పదహారు సంవత్సరాలు. దాని పేరు కౌసల్య. దాని వివాహం గురించే శాస్త్రిగారు మీ అందరి సహకారం అర్థించి వుంటారు. మీరు ఉదార బుద్ధితో రెండువేల రూపాయలు విరాళం ఇస్తున్నారు. కాని ఒక్క మనవి. ఈ సొమ్ము ఆయన చేతిలో పడిందంటే మాత్రం. అది ఆ పనికి వినియోగం కాదు. ఎందువల్లనంటే శాస్త్రిగారికి, అగ్నిసాక్షిగా వివాహమాడిన నన్ను గాని, మా బిడ్డలనుగాని పోషించాలని గాని మా మంచిచెడ్డలు చూడాలనిగాని కోరిక లేదు.

వారికి చాలాకాలం నుండి వేరొక స్త్రీతో సంబంధం వుంది. అందువలన వారికి చేతికందిన సొమ్మంతా ఆమె వరమై పోతుంది. నేను వారి ఆనందానికి గాని అభిప్రాయాలకుగాని అడ్డు వచ్చేదానను గాను నా యొక్క, నా బిడ్డల యొక్క జీవితం, యజమానియొక్క అలక్ష్యం వలన ఎన్ని అగచాట్లకు గురవుతున్నా, నలుగురిలో బయటపడవలసిన దానను కాను. కాని అయ్యా, ఆడపిల్ల వివాహం కోసమని పోగు చేసిన సొమ్మును, అందుకే వినియోగపడేటట్లు చెయ్యమని మిమ్మల్ని అర్థిస్తున్నాను.

ఇట్లు,
కుభద్ర.

అని వుంది. అది చదువుకొని, అందులో వివరింపబడిన ఒక స్త్రీ యొక్క కన్నీటి గాథను అర్థం చేసుకుని, 'ఓరి, అప్రాచ్యుడా!' అనుకున్నారు శివరావుగారు. ఈ విషయంలో లోపలికివచ్చి, భార్యతో చెప్తూంటే, అయిదేళ్ల మనవడు గంధపు చెక్కని తీసికెళ్ళి పొయ్యిలో పెట్టడం, అది కాల్తూంటే సంతోషపడడం గమనించారు. భార్య, 'అయ్యో, అదేం పనిరా!' అని తియ్యడానికి వెళ్తూంటే, శివరావుగారు 'మంచి సువాసన వెదజల్లుతేనేం, దాని జాతి స్వభావం కాలడం కదా. అది కేవలం ఒక కఱ్ఱ ముక్క! భగవంతుడు సువాసన ప్రసాదించాడు. అంతే గాని దాని జాతిగుణం మార్చలేదు.' అనుకున్నారు. ఎన్ని పురాణాలు చెప్పినా, ఎంత గొప్ప నీతి వాక్యాలు బోధించినా అవన్నీ గంధపు చెక్కకు అబ్బిన సువాసనలు లాటివే, మానవుడిలోని సహజమైన బలహీనతలను పోగొట్టలేకపోయాయి కదా శాస్త్రిగారి విషయంలో' అనుకున్నారు శివరావుగారు.

ఆనాటి సాయంకాలం శాస్త్రిగారికి మంచి సన్మానం జరిగింది. ఊరిలోని పలువురు పెద్దలు ఆయన పురాణాన్ని ప్రశంసించారు. చాలామంది జనం వచ్చారా సభకి. చివరకు విరాళాలుగా సేకరింపబడిన సొమ్మును ఆయనకు అందజేసే సమయం వచ్చింది. అప్పుడు శివరావుగారు లేచి, "శ్రీ శాస్త్రిగారికి ప్రజల వద్ద నుండి వసూలైన విరాళాల మొత్తం రెండువేల రెండువందలు. ప్రస్తుతం శాస్త్రిగారి కుమార్తె వివాహం కోసమని ఈ సొమ్ము ఉద్దేశింపబడింది, కాబట్టి, అందులో రెండువేల రూపాయల్ని శాస్త్రిగారి కుమార్తె పేర బ్యాంకులో 'డిపాజిటు' చేసేసాను. మిగిలిన రెండువందలూ శాస్త్రిగారి ఖర్చుల నిమిత్తం ఇస్తున్నాము" అని రెండువందల రూపాయలు శాస్త్రిగారి కిచ్చారు.

శాస్త్రిగారి మొహంలోని భావం ఆనందమో, విచారమో ఎవరూ కనుక్కోలేక పోయారు. సభ చాలా జయప్రదంగా ముగిసింది. ●

నటనలో గురి శ్రీమతి

వాణిశ్రీ

ధర్మాజీ

పెద్దలు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తే, పైనున్న దేవతలు 'తథాస్తు' అంటారు. అలాగే జరిగింది వాణిశ్రీ విషయంలో. ఈమె రత్నకుమారిగా పరికిణీ, వోణీ వేసుకొని నాటకాల రిహార్సల్ చేస్తుండగా కీ. శే. డాక్టర్ రాజారావుగారు ఈ అమ్మాయి తీరు, తెన్నూ చూసి ఎప్పటికైనా ఈమె ప్రముఖ సినిమా తార అవుతుంది అన్నారు. దేవతలు 'తథాస్తు' అన్నారు.

వాణిశ్రీ విషయంలో రాజారావుగారి మాట అక్షరాల నిజమైంది మొన్నటి



"బరువైన పాత్రలంటే చాలా ఇష్టం..."

వరకూ కాకపోవచ్చు, నేడు నిజం అవుతోంది. ఈమె జన్మించి రత్నకుమారి అయినా, వాణిశ్రీగా జన్మించింది అనడం న్యాయం. రత్నకుమారిగా ఇరవై యేళ్ల క్రితం నెల్లూరులో పుట్టింది. వాణిశ్రీగా మద్రాసులో పునర్జన్మించింది. చదువు అబ్బినంత వరకు నెల్లూరు, ఆపైన అంది వచ్చినంతవరకూ మద్రాసులో. పాట వచ్చినంతవరకూ గ్రామఫోను రికార్డుల మీద పాడించి, వచ్చిన నాట్యాన్ని స్కూళ్లలో పరిమితం చేసింది. ఇటీవల 'ప్రతిజ్ఞాపాలన'లో చక్కని నాట్యం చేసి ఆంధ్రుల ముచ్చట, మురిపెం తీర్చింది.

మొదట ఆడింది నాటకాలే అయినా, రాణ కెక్కింది సినీరంగంలో. అన్నింటిలోకీ 'చిల్లరకొట్టు చిట్టెమ్మ' నాటకంలో పెంకితనం, హుందాతనం, సావిత్రీత్వం చూపిందేమో, కెమరా ముందుకు రాగలిగింది.

నాటకాలలో వాణిశ్రీని ప్రవేశపెట్టిన ఘనత మోహోయాక్టర్ శ్రీ చంద్రశేఖర్ గారిది. క్రమంగా భీష్మ, సింహాచలక్షేత్ర



"ఇంకా నేర్చుకోవలసింది చాలా ఉంది..."

మహిమ, పరువు ప్రతిష్ఠ, బంగారుతిమ్మరాజు, తోటలోపిల్ల కోటలో రాణి, ఆకాశరామన్న, నవగ్రహపూజామహిమ మొదలైన 14 చిత్రాలలో, అపైన కొన్ని కన్నడ చిత్రాలలోనూ నటించింది. ఒక కన్నడ చిత్రంలో కథానాయికగా నటించింది.

ఈమె వాణిశ్రీ అయిన తరువాత నటించిన తొలి చిత్రం 'బంగారుతిమ్మరాజు.'

ఇన్ని చిత్రాల్లో నటించినా, నటించిన అన్నిపాత్రలకూ న్యాయం చేశాననుకున్న మక్కువ పడ్డ పాత్రలంటూ ఉండకపోవు.

సావిత్రి గణేష్ మీద ఎక్కువ!



అహంభావంలేదు...

కన్నడ చిత్రం 'వీరసంకల్పం'లో తన పాత్రకు మనస్ఫూర్తిగా న్యాయం చేకూర్చేనన్న అభిప్రాయం ఆమెకు ఉన్నది బరువైన పాత్రలంటే చాల యిష్టం అని ఆమె తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఎక్కువగా హిందీ, తమిళ చిత్రాలు చూస్తుంది. ఎప్పుడైనా ఇంగ్లీషు చిత్రాలకు వెళ్తుంది చాలమంది తెలుగు నటీమణుల వలెనే ఎప్పుడో గాని తెలుగు చిత్రాల మీదకు మనసు పోదు.

నటనలో గురు శ్రీమతి సావిత్రిగణేష్ మీద ఎక్కువ. ఆమె అడుగుల్ని అనుసరించకపోతే, ఆమె నటనకు మక్కువ పడి, తెలియకుండా తాను అలాగే నటించడం పాటి అయింది. హిందీ రంగంలో మీనా కుమారి నటన అంటే ఎక్కువ అభిమానం. గౌర విస్తుంది. వాణిశ్రీ తెల్లదనాన్ని ప్రేమిస్తుంది తెల్లగా ఉండే మనుష్యుల్ని చూసినా ఈమెకు ఆశ్చర్యంగానే ఉంటుంది ఇంత తెల్లగా ఎలా ఉంటారా అని

వాణిశ్రీ సినిమారంగంలో ప్రవేశించే ముందే పరోక్షంగా పెద్దల ఆశీస్సులు పొందడం విశేషం. స్టేజి మీద చూసినా, తెరమీద చూసినా అందం కొట్టొచ్చినట్లు కనిపించే వాణిశ్రీ హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణగారి సమక్షంలో 'జై భవాని' నాటకంలో తన పాత్రకు రక్తి కట్టించుకుంది అనాటి ప్రదర్శనలో ఆమె నటనను గౌరవనీయ మంత్రులు పెద్దలు ఎందరో ఆశీర్వదించారు.

ఎవరుగానీ రాణించాలంటే టైమ్ సెన్సు, వాతావరణం కావాలి వాటిని వాణిశ్రీ తన చాతుర్యంతో, నైపుణ్యంతో చప్పున అంది పుచ్చుకుంది. చేపలున్న చోట గాలం వేసింది. చిన్నప్పుడు నెల్లూరులో బడికి పొమ్మంటే పాపాయి గ్రామఫోను రికార్డులు, రేడియోల నుండి వచ్చే పాటలు వినడం, సినిమాలు చూడటం, ఆమెకు నచ్చిన సినిమా అయితే వీలైనన్ని ఎక్కువసార్లు చూడటం, నృత్య ప్రదర్శనలు, నాటకాలకు వెళ్లడం, ఆమెకు నచ్చిన పాత్రను యింటికి వచ్చి యిమిటేషన్ చేస్తూ తిరిగి నటించడం, సంభాషణలు పలకడం చేసేది.

అన్నిటికన్న అసలు రహస్యం ఒకటున్నది చిన్నప్పుడు 'మాయాబజార్' చిత్రం చూసిందట. అందులో సావిత్రి ఉంది. 'అబ్బ బ్రహ్మాండంగా నటించింది!' అనుకుందట అంతే! ఆచిత్రం ప్రదర్శించిన రోజుల్లో ఎన్ని చిత్రాలు విడుదల అయినా, ఎక్కువగా 'మాయాబజార్'చిత్రం చూసింది. 'మాయాబజార్' చిత్రంలో సావిత్రి సంభాషణలు, నటన యిమిటేషన్ ప్రారంభించింది ఇప్పటికీ ఊరు పోకుండా, పారుపోకుండా చెప్పి నటించగలదు 'ఇమిటేషన్ ఈజ్ ఆర్ట్' అన్నాడు 'అరిస్టాటిల్' వాణిశ్రీకి స్విమ్మింగ్, పిక్‌నిక్‌లకు వెళ్లడం అంటే సరదా మితభాషి ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుంది. సెట్సులో హుషారుగా ఉంటుంది నటనతో పాటు నాట్యం కూడా వచ్చును కాబట్టి రాణిస్తుంది ఈమధ్య విడుదలయిన 'పక్కలో బల్లెం', 'శ్రీ సింహాచలక్షేత్ర మహిమ' చిత్రాల్లో కూడా కనిపిస్తుంది ప్రజల్ని యీమెను గుర్తించింది విరల్ ప్రొడక్షన్సు వారి 'నవగ్రహ పూజామహిమ' చిత్రంతో

వాణిశ్రీకి అహంభావం, గర్వం మొదలైనవి లేవు. కృతజ్ఞతాభావంతో ఎప్పుడూ మాట్లాడుతూ ఉంటుంది సాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనాలంటే చాల యిష్టం ఎటువంటి పాత్ర అయినా, ఏ నటుని ప్రక్కవేషం అయినానటించగలననే ఆత్మవిశ్వాసం ఉంది.

తెలుగు నిర్మాతలతో పాటు కన్నడ నిర్మాతలు కూడా ప్రోత్సహించి, వారి చిత్రాలలో కథానాయకి పాత్ర లిస్తున్నందుకు వారికి అభినందనలు తెలుపుతుంది ఎప్పటికైనా అభిమానులు నన్నొక పెద్ద తారను చేస్తారనే నమ్మకముంది' అని వాణిశ్రీ నవ్వుతూ అంది వినయం, విధేయత కనబరుస్తుంది. నేను నటిని కావడానికి యింకా చాల నేర్చుకోవలసింది ఉంది' అంటుంది వాణిశ్రీ. పెద్ద తారలతో కలిసి దేశరక్షణ నిధి సేకరణకు ఎప్పుడూ సిద్ధమే. తన మూలంగా నిర్మాతలకు ఎలాంటి యిబ్బంది కలుగకుండా, చిన్నప్పటి నుంచి క్రమశిక్షణలో పెరిగినందున సకాలానికి షూటింగ్‌లకు హాజరవుతుంది.

చిన్న వయసులో కళపై అభిమానం, కళను అనుసరించడం, సంగీతం మీద అభిరుచి, నాటకాలు, సినిమాలు చూడటంతో ఆపేక్ష కలగడం ఆమె భవిష్యత్‌కు చక్కటి మార్గం. నాటకాలు, సినిమాల్లో ప్రవేశించడానికి మార్గదర్శి కావడం, సినిమాల్లో అవకాశం కలగడం, ఆ అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోవడం ఆమె ఉజ్జ్వల భవిష్యత్‌కు నిదర్శనం అనిపిస్తుంది. ●

ఎదురు పేజీలో రెండవఫొటోతప్ప అన్ని శ్రీ గంగాధర్ తీసిన




"మితభాషిణి"

కొత్త దర్శకుడు టి. రామారావు

"మీరు దర్శకత్వం వహించిన 'నవరాత్రి' చిత్రం చూశాం....ఇంతవరకు తెలుగు సినిమారంగానికి వచ్చిన వారిలోను, యీ నాడున్నవారిలోను వయసులో మీరు చాలా చిన్న వారిలా కనిపిస్తున్నారు. దర్శకుని కిరీటంనిండా గులాబీలకన్నా ముళ్లే ఎక్కువ వుంటాయని తెలుసా?"

—అంటూ యీ విలేఖరి అడిగిన ప్రశ్నకు కొత్త దర్శకుడు, యువ దర్శకుడు, తెలుగు 'నవరాత్రి' సృష్టికర్త అయిన శ్రీ తాతినేని రామారావు వినయంగా తెలుసునని సమాధానంచెప్పారు. తన కందిన కిరీటం తరచి తరచి చూశానని, గులాబీలన్నా, వాటి చాటున ముళ్లెన్నో ముందే



గులాబీలకన్నా ముళ్లే ఎక్కువ!

లెక్కవేసికొన్నానని శ్రీ తాతినేని చెప్పారు.

* * *

ప్రస్తుతం తెలుగుదేశంలో దర్శకు లందరిలో శ్రీ తాతినేని రామారావు చిన్న వాడు—ఇంకా వివరంగా చెప్పాలంటే, చాలా చిన్నవాడు!

సరిగ్గా ఆరుసంవత్సరాల క్రితం 1958లో కృష్ణాజిల్లాలో కపిలేశ్వరపురంలో బయలు దేరి ఆ మర్నాటికే మదరాసుచేరినా, నిజ మైన గమ్యస్థానం అందుకోటానికి శ్రీరామా రావు యీ ఆరు సంవత్సరాలు 'అనుభవం' అనే రైలులో ప్రయాణం చేయవలసి వచ్చింది.' రైలు 'నవరాత్రి' స్టేషనులోఆగి 'యిప్పటి కిదే గమ్యస్థానం' అని చెప్పి వెళ్లిపోయింది.

అవకాశాలు అందరికీరావు. అదృష్టం వున్నవారికి మాత్రమే అవి వస్తాయి. అలా వచ్చిన వారికివుండే తెలివి తేటలనుబట్టి అవి నిలుస్తాయి. అలాంటి యీ కాల్పనిక ప్రపంచంలో శ్రీ రామారావుకు 28వ సంవత్సరంలోనే ఒక గొప్ప అవకాశం రావటం అందరికీ సంతోషదాయకమే. తామమాత్రం దానిని 'గర్వకారణం' అనుకోకుండా, 'హెచ్చరిక'గా తీసికోవాలి, అప్పుడే 'ఆయన ఇంకా చాలా చాలా దూరం ముందుకు వెళ్లగలుగుతారు.

1938లో కపిలేశ్వరం గ్రామంలో జన్మించిన శ్రీ తాతినేని రామారావు ఏలూరు కాలేజిలో 'ఇంటర్మీడియట్' వరకు చదివారు. చదువుల రైలు ఆగింది వెంటనే తన 'రైలు' మార్చి 'సినిమాలైన్'కు చేరింది.

శ్రీ తాతినేని సినిమారంగప్రవేశం చాలా సాధారణంగా జరిగిపోయింది.... ఆరోజుల్లో ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్‌వారికి శ్రీ తాతినేని ప్రకాశరావు 'ఇల్లరికం' తీస్తున్నారు. ప్రకాశరావు, రామారావు అన్నదమ్ముల బిడ్డలు.... అలా వచ్చింది మొదటి అవకాశం.

'ఇల్లరికం'తో మొదలయిన శ్రీ తాతినేని రామారావుగారి 'సినిమా జీవితం' భార్యాభర్తలు, కులగోత్రాలు, పునర్జన్మ, మంచి మనిషి, మనుషులు—మమతలు చిత్రాలతో మంచి అనుభవాన్ని తెచ్చిపెట్టిం దాయనకు. ఈ చిత్రాలలో ఆయన శ్రీ ప్రత్యగాత్మగారికి 'అసోసియేట్ డైరెక్టర్'గా పని చేశారు. 'ఇల్లరికం'లో ప్రకాశరావు గారికి అసిస్టెంటుగానూ పనిచేశారు.

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్‌వారు—ఆ సంస్థ అధినేత శ్రీ అనుమోలు సుబ్బారావుగారు—ఒక శుభ ముహూర్తాన శ్రీ రామారావును పిలిచి యీసారి చిత్రపు బాధ్యతను అప్పగించారు.

'నవరాత్రి' అంతకుక్రితం తమిళంలో నిర్మించబడినదే అయినా, తెలుగులో పునర్నిర్మించటం — అందులోనూ కొత్తవారికి— మాటలతో పనిగాదు. తనకు పెద్దలప్పగించిన బాధ్యతను జయప్రదంగా నిర్వర్తించారు శ్రీ రామారావు.

"మీరీ నాడు స్వంత బాధ్యతమీద మంచి చిత్రాన్ని రూపొందించగలిగిన స్థాయికి వచ్చారంటే దానికి తోడ్పడిన పెద్దలెవరు?...."—విలేఖరి ప్రశ్న.

"ఇంకెవరు.....మా ప్రత్యగాత్మగారే..... నన్ను అసలు యీ రంగానికి పరిచయం చేసింది మా అన్నయ్య ప్రకాశరావుగారే అయినా, యిందులో నాచేత అ, ఆ లు దిద్దించింది ప్రత్యగాత్మగారే..... సమర్థులయినవారి శిక్షణ లభించటం నా అదృష్టం"—అంటారు శ్రీ రామారావు సమాధానంగా......

ప్రశ్న:—కొత్తవారుగా చెప్పండి. ఈనాటి సినిమాల్లో కనిపించే ప్రమాణాలు తృప్తికరంగా ఉన్నాయా?

జవాబు:—ఒకమాటలో చెప్పాలంటే ఇప్పటి చిత్రాలు నయం..... అయినా, యీ సూత్రం అందరికీ వర్తించదు. ఆ సంస్థనుబట్టి, దర్శకుణ్నిబట్టి మారుతూ ఉంటుంది.

ప్రశ్న:—ఇంతకంటే మరి సినిమాలను మెరుగు పరచటానికి కృషి చేస్తారా?

జవాబు:—నాకుండే పరిధుల్లో తప్పకుండా చేస్తాను.

కొత్తవారిలో ఉత్సాహం ఎక్కువ. ఆ ఉత్సాహం శ్రీ తాతినేని రామారావుకు వుంది. కాని, 'సినిమారంగం'లో కీర్తి ప్రతిష్ఠలు, ధనం—అనే రెండు మత్తు పదార్థాలవలన వ్యక్తులు మోసపోవటానికి అవకాశం ఉంది. అలాంటి వాటికి లక్ష్యపెట్టక, [illegible] కాపాడుకుంటూ, గులాబీలనుచూసి మురిసిపోయేముందు, ముళ్లనుచూసి జాగ్రత్త పడుతూ, తనదైన వ్యక్తిత్వాన్ని కాపాడుకొంటూ, ముందుకు వెళ్లగలిగినంతకాలం శ్రీ తాతినేని రామారావుకు మంచి భవిష్యత్తు వుంటుంది. ఆ మంచి భవిష్యత్తునే, అందరితోపాటు, మేమూ ఆశిస్తాం!

—వాసిరాజు ప్రకాశం ●

నవరాత్రి: నాయకునికి తొమ్మిది పాత్రలు...!

దేవుడులాంటి తండ్రి ఏరి, కోరి ముచ్చట పడి తెచ్చిన సంబంధం అల్లారు ముద్దుగా పెరిగిన ఆ తనయకే నచ్చలేదు. అందుకే మనసిచ్చి పుచ్చుకున్న అందమైన నాయకుడు వేణును విడిచి క్షణం బ్రతకలేనని తెలిసికొన్న రాధ, తండ్రినే విడిచి వెళ్ళిపోయింది.

అలా ఎక్కడికి వెళ్ళింది ....?

ప్రేమించిన కలువరాజా వేణు వద్దకి వెళ్ళాలని, పరిణయం చేసికోవాలని యావజ్జీవితమూ తమ హృదయాలతో ఆనందాన్ని, సంతోషాన్ని పంటలుగా పండించుకోవాలని మురిసిపోయింది రాధ. ఈ మురిపెంతోనే ఆకాశమంతటి ఆశలతో, అందమైన భవనాన్ని నిర్మించుకొన్న రాధ, వేణు చదువుకొనే కాలేజీ హాస్టల్ కెళ్ళి విచారించగా.... ఆ సుందరాంగుడు అప్పటికే తన ఊరెళ్ళా

తమ్ముడికి అన్యాయం జరిగిందన్న బాధతో కక్షతో ఆపాదమస్తకం ఆవేశపరుడయిన రవుడి గోపన్న, మంచితనానికి, ప్రేమ, వాత్సల్యానికి, కరుణకు, అమాయకత్వానికి ప్రతినిధి వంటి రైతుబిడ్డ కాంతన్న, కళను ఒకచేత, చదువును మరోచేత పట్టుకొని, తనకు తెలిసినదాన్ని నలుగురికీ పాటలుగా చెప్పుతూ, జీవయాత్ర చేసే భాగవతార్, దాన ధర్మాలే జీవిత పరమావధిగా ఎంచి, ఎట్టకేలకు ఓడిపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురి అయి, అసహాయస్థితిలోవున్న సిరిపురం సుందరరామయ్య, వృత్తిధర్మాన కాఠిన్యం, మానవ ధర్మాన కరుణలను తనవిగా చేసికొన్న సూపరింటెండెంట్ వీరభద్రరావు... వీరంతా రాధకు ఎనిమిది రాత్రుల్లోను కనిపించి, తమ తమ మంచితనాలతో మురిపిస్తారు......ఎట్టకేలకు నవరాత్రిన మహో

పాత్రల సాయంతో అధిగమించటం ఇదే తొలిసారి తొమ్మిది పాత్రల్లోను... ఎట్టకేలకు తాను పదేపదే వేసిన 'వేణు' పాత్రలో కూడా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రత్యేకతను కనపరిచారు అలాగే శ్రీమతి సావిత్రి కూడా ప్రతి సన్నివేశంలోనూ చక్కని నటన కనబరచింది.!

డాక్టర్‌గా జగ్గయ్య, తండ్రిగా గుమ్మడి, భూతవైద్యుడుగా రేలంగి, కంట్రాక్టర్‌గా రమణారెడ్డి, ఇతర పాత్రల్లో పద్మశ్రీ నాగయ్య, ప్రభాకరరెడ్డి, చలం, జమున, కాంచన, జయలలిత, గిరిజ, గీతాంజలి, ఛాయాదేవి, హేమలత, సూర్యకాంతం కేటి పద్మినిగారలు. అతిథులుగా 'నవరాత్రి' విందుకు విందుదనం తెచ్చారు.

ఈ చిత్రంలో అందరినీ ఆకర్షించే విశేషాకర్షణలు చాలా ఉన్నాయి. తొమ్మిది



డని, ఇంట్లో పెద్దవాళ్ళు ఆ అబ్బాయి కొడలువంచి, తను తిప్పికొట్టిన సంబంధం చేస్తున్నారని తెలిసింది..... ఫలితంగా ఆ ఆశల భవనం కూలిపోయింది. నిరాశ రాధ హృదయంలో గూడు కట్టుకొని పోయింది. ఇక జీవితానికి గమ్యం ఏమిటి? 'ఆత్మహత్యే శరణ్యం' అన్న మంత్రాన్ని నెమరు వేసికొంటూ బయలుదేరిన రాధకు వివిధ రకాల వ్యక్తులు తారసపడతారు. ఒకప్పుడు భార్యను పోగొట్టుకొని తనయనే సర్వస్వంగా భావించుకొంటున్న ఆనందరావు ఆమెను తోబుట్టువులా భావిస్తాడు. మరోనాటి రాత్రి— పరిస్థితుల ప్రాబల్యంవలన వ్యసనాలకు గురిఅయి— ఆ వ్యసనాలవలన త్రాగుడుకు కూడా అలవడి, వెదుక్కొంటూ 'పానికొంప'కు చేరిన దేవదాసు, పిచ్చివాళ్ళ చిన్న ప్రపంచం—'అన్న ప్రే'కి అధిపతైన డాక్టర్ కరుణాకర్,

రథ నాయకుడు, వలపునిచ్చి పుచ్చుకున్న ప్రియుడు వేణు కనిపించి ఆమెను 'నర కతం'తో ముంచివేస్తాడు.

అందమూ, వైవిధ్యమూ, నవరసాల ప్రాతిపదికలుగా గలిగిన ఈ కథకు ఇద్దరు విఖ్యాతుల నటన, నేర్పరితనం జీవంపోస్తే మరో పదుగురు సిద్ధహస్తులైన నటీ నటుల ప్రతిభ మెరుగులు దిద్దింది.

నటుడు నాగేశ్వరరావు ...ఒక్కొక్క చిత్రాన్ని ఒక్కొక్క మైలురాయిగా చేసికొంటూ, 130 మైళ్ళ దూరం తారాపథంలో పయనించినా. ..తొమ్మిది మైలురాళ్లను తొమ్మిది



నవరాత్రిలో సావిత్రి

పాత్రలు, తొమ్మిది ఆకర్షణలయితే, చిత్ర అనుప్రతిదృశ్యం అంతకుమించిన ఆకర్షణ.

చిత్రంయొక్క స్థాయితో ఉంటూనే టి. చలపతిరావుగారి సంగీతం, సెల్వరాజ్‌గారి కళాత్మకమైన ఛాయాగ్రహణం, ముళ్ళపూడి వెంకటరమణ మాటలు, దాశరథి, కొసరాజు, శ్రీశ్రీల పాటలు. ...యథాశక్తి చిత్ర విజయానికి తోడ్పడతాయి.

కొత్త దర్శకుడు శ్రీ తాతినేని రామారావుగారిది ఇది తొలి ప్రయత్నమే అయినా విజయవంతం అయింది. ఈ ప్రయత్నం వెనుక అనుభవజ్ఞుడైన నిర్మాత శ్రీ సుబ్బారావు ఉన్నారనటంలో సందేహంలేదు.

చివరిమాట నాగేశ్వరరావు నటనలో కొత్తదనం లేదనే వారికి 'నవరాత్రి' ఒక జవాబుమాత్రమేగాక, వ్యక్తుల నటన వారికి లభించే పాత్రలమీదఆధారపడి ఉంటుందని ఋజువు చేసింది చిత్రం. —[ప్రకాశం]

పరిశ్రమనుంచే 3 లక్షలు వసూలు!

సినిమాపరిశ్రమలో వుండేవారికోసం ఏర్పడిన సంక్షేమనిధి కోసం మూడులక్షల రూపాయలను సినిమారంగంనుంచే వసూలుచేయటానికి నిశ్చయిం చటం జరిగింది

సినీకళాకారుల సంక్షేమ నిధికి సంబంధించిన 'కార్యవర్గం' గత వారంలో ఇక్కడ సమావే శమై పై నిర్ణయాన్ని చేసింది. సమావేశానికి శ్రీ నాగయ్య అధ్యక్షత వహించారు

ఈ సమావేశంలో మరికొన్ని ముఖ్యమైన నిర్ణ యాలను చేసినట్లు యిందుకు సంబంధించిన 'ప్రతినిధి' ఒకరు 'ఆంధ్రసచిత్రవార పత్రిక'కు తెలిపారు. దేశంలో అత్యవసరపరిస్థితి ఏర్పడినందువ ల్ల 'సంక్షేమ నిధి సంఘం' కొంత ఆలస్యంగా సమావేశమైనట్లు ఆయన తెలిపారు.


'సినీ ఆర్టిస్ట్స్ అండ్ టెక్నీషియన్స్ బెనెవొలెంట్ ఫండ్' అనే పేరును సమావేశం 'మోషన్ పిక్చర్ వెల్ఫేర్ ఫండ్' గా మారుస్తూ ఒకతీర్మానం చేసింది

నిధుల సేకరణ విషయమై ఒక తీర్మానం చేస్తూ, నిధులకు గాను ప్రప్రథమంగా సినిమా పరిశ్రమనుంచి మూడు లక్షలకు తక్కువకాకుండా సేకరించటానికి నిర్ణయించారు. ఇక నాటకాలు, వినోదప్రదర్శనల ద్వారా రాష్ట్రం అన్నికేంద్రాల్లో కలిసి, రెండు లక్షల రూపాయలను సేకరిద్దామను కొన్నారు మొత్తం 5 లక్షలతో నిధి ఏర్పడుతుంది

నిధికార్యక్రమాల నిర్వహణకు సౌకర్యంగా వుండేందుకు వేర్వేరు శాఖల నిర్వహణకుగాను ఉప సంఘాలను రూపొందించటం జరిగింది నిర్వహణా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ చిత్తూరు నాగయ్య, కార్యదర్శిగా శ్రీ కె. జగ్గయ్య, కోశాధికారిగా శ్రీమతి సావిత్రి గణేశ్‌లను సమావేశం ఎన్నుకొన్నది ●

రంగులు

ఈ మధ్యనే 'షెమ్మీన్' అనే మల యాళం సినిమా ఒకటి చూశాను. ఇది జాలరివాళ్ల జీవితానికి సంబంధించిన సినిమా. షూటింగ్‌అంతా ఇంచుమించు, బయటే జరిగినట్లు కనిపిస్తుంది స్టూడి యోలో తీసినట్లు కనిపించిన 'సీన్'లు కూడా అతి సహజంగా కనిపిస్తాయి. కథ చాలా ప్రసిద్ధి చెందినది. డైరెక్టరు, నటులు పేరు మోసినవారే. కాని ఈ చిత్రానికి ప్రత్యేకత దాని 'రంగులు'. అంటే దాని నిర్మాణానికి వాడిన ఈస్ట్‌మన్ కలర్ చాలా చక్కగా ఉందన్నమాట.



'చిలుక గోరింక'లో వాసంతి

సముద్రం, సముద్రతీరం, కేరళ ప్రాంతాల వృక్ష సంపద సౌందర్యం—ఇవన్నీ కంటికి చాలా ఇంపుగా ఉంటాయి అంతేకాక, డైరె క్టర్ ధైర్యంగా మనుష్యుల రంగులపట్ల చూపిన వైఖరి ప్రశంసనీయం సాధా రణంగా భారతీయ చిత్రాలలో కనీసం కథానాయికా నాయకుల మొహాలని సున్నం పూసినట్టు తెల్లగా చూపిస్తారు కొద్దో గొప్పో తెల్లనిరంగుకల వర్ణం ఉన్నవాళ్ల విషయంలో ఇది సహజంగా కనిపించ వచ్చుకాని మెడపైన మాత్రం తెల్లతెల్లగా ఉండి చేతులూ, కాళ్లూ అంతకన్నా బాగా నల్లగా ఉండటం చాలా ఆశ్చర్యం కలి గిస్తుంది! ఈ సంగతిని అలాఉంచి, నూటికి తొంభయిపాళ్లు నల్లగానే ఉంటే ఈ దేశంలో సినిమా పాత్రలని తెల్లగానున్నట్లు చూపించాలని ప్రయత్నించటం, అందులోనూ పొరపాట్లు చెయ్యటం మనస్సులోనే మనకి ఉన్న హేయభావాన్ని బయట పెడ్తాయి.

'షెమ్మీన్' సినిమాలో నాయికని అసలు కొంచెం నల్లగా కనిపించేటు రంగు పూసినట్లుతోస్తుంది. ఆమె భర్త పాత్ర వేసిన అతని మొహాన్ని తగ్గు నలుపుగా కనిపించేట్లు చేశారు తక్కిన వారందరూ మామూలుగా మనకి నిత్య జీవితంలో, ఆ ప్రాంతంలో కనిపించే మనుష్యులరంగుల్లో కనిపిస్తారు. ఈ వైవిధ్యం సహజమయినది. ఉత్తర భారత ప్రాంతాలవారినీ, వారి సంస్కృతినీ ద్వేషిస్తున్నామని నల్లరంగునే తమ చిహ్నంగా స్వీకరించిన వర్గాల అభి మానులు వేసే, తీసే అరవ చిత్రాల లోనూ ముఖ్యపాత్ర లందరినీ తెల్లగా—మొహందాకా సుమా!—చూపించటం వారి నమ్మకాలపట్ల మన నమ్మకం కొంచెం తగ్గేట్లు చేస్తుంది నేను తెలుగులో ఒకటి రెండు రంగు సినిమాలే చూశాను. రెండిటిలోనూ ఈ ధోరణి కనిపిస్తుంది. ఒకసారి తెలుగుదేశంలో వివిధ ప్రాంతాలకి వెళ్లి మచ్చుకి కనిపించే ప్రతి నూరు మందిలో ఎందరు ఏ రంగులో ఉంటారో గమనిస్తే ఈ వేషాల అసహజవర్ణాలు మనకి బాధ, సిగ్గు కలిగించకమానవు. సిగ్గు ఎందుకంటే, తెల్లరంగుకోసం మోసం చేసినా ఇంత అసంపూర్ణంగా చెయ్యాలా అని!

—టి. సీతోత్పలరావు ●



'భక్త పోతన''లో పద్మిని



'నవరాత్రి'లో సావిత్రి, నాగేశ్వరరావు

సినిమా వార్తలు

వీరప్ప నిర్మిస్తున్న ఆమె ఎవరు?

ప్రముఖ దక్షిణాది నిర్మాత శ్రీ పి ఎస్ వీరప్ప, జగ్గయ్య జయలలితలతో నిర్మిస్తున్న 'ఆమె ఎవరు' చిత్రం శరవేగంతో తయారవుతోంది.

హిందీలో విజయవంతం అయిన "వో కౌన్ థీ" చిత్రం దీనికి మూలం జయలలిత జగ్గయ్యలు నాయికా నాయకులుగా నటించే యీ చిత్రంలో ఇతర పాత్రధారులు నాగభూషణం, రాజబాబు, వాణిశ్రీ ప్రభృతులు.

నిర్మాత పి. ఎస్. వీరప్ప, దర్శకుడు, పి. ఎస్. నారాయణ.

ప్రేమలో ప్రమాదం

మదరాసులోని పిటడల్ స్టూడియో అధినేత శ్రీ జోసఫ్ తలీఫ్ ప్రస్తుతం తెలుగులో సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ప్రేమలో ప్రమాదం' అని నామకరణం చేశారు ఈ చిత్రంలో రామకృష్ణ, కృష్ణకుమారి నాయక నాయికలు ఇంకా సూర్యకాంతం, చలం, రాజనాల, రాజబాబు, చదలవాడ కుటుంబరావు, జయంతి, వాణిశ్రీ, పండరీబాయి మొదలగువారు నటిస్తున్నారు.

రచన—ముద్దుకృష్ణ. నిర్మాత దర్శకుడు—జోసఫ్ తలీఫ్.

విజయ శంఖం సిద్ధం

సుజాత చిత్రవారు తొలిసారిగా జానపద చిత్రం నిర్మించారు 'విజయశంఖం' అని నామకరణం కూడా చేశారు. ఈ చిత్రంలో బాలయ్య, రేలంగి, రాజనాల, మిక్కిలినేని, రాజశ్రీ, హేమలత, కె. వి. చలం మొదలగువారు నటించారు.

ఈచిత్రానికి రచన, నిర్మాత—శ్రీ కనక నేడల.

కాంభోజరాజు కథ

అనంతలక్ష్మి ప్రొడక్షన్స్‌వారు తొలిసారిగా 'కాంభోజరాజు కథ'ను తీస్తున్నారు. శ్రీ సదాశివబ్రహ్మం కథ, సంభాషణలు వ్రాస్తున్నారు శ్రీయుతులు కొసరాజు, సి నారాయణరెడ్డిగారల పాటలకు శ్రీ టి వి రాజు సంగీతం సమకూరుస్తున్నారు ఈ చిత్రంలో శోభనబాబు, గుమ్మడి, అంజలీదేవి ప్రధానపాత్రధారులు శ్రీ తిలక్ యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు నిర్మాతలు—శ్రీ కె భానుప్రసాద్, డి భాస్కర రావు.

—ధర్మాజీ



'కన్నెమనసులు'లో కృష్ణ, సంధ్యారాణి

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7Thambu chetty Street, Madras-1. Phones :Editorial, 21747; Other depts : 29766. Chief Editor: S. Sambhu Prasad.